


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## గడువులోగా వెలిగొండ పనులు పూర్తికావాలి

- పనుల జాప్యంపై మంత్రి నిమ్మల అసంతృప్తి


11



# 2029 నాటికి ప్రతి పేదవాడికీ సొంతిల్లు

- వచ్చే ఉగాదిన 5.9 లక్షల గృహప్రవేశాలు చేయిస్తాం
- ఇల్లులేని పేదల గుర్తింపు ప్రక్రియ డిసెంబర్ 1నాటికి పూర్తి
- ఇళ్ల నిర్మాణం నిమిత్తం ముస్లింలకు అదనంగా రూ.50 వేలు
- గత పాలకులు ఇళ్లను రద్దు చేశారు... బిల్లులు పెండింగ్ పెట్టారు
- కులాన్ని, మతాన్ని, ప్రాంతాన్ని కాదు... మంచిని చూడండి
- దేవగుడిపల్లె ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు పిలుపు
- పండుగ వాతావరణంలో.. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలు
- సామూహిక గృహప్రవేశాలను వర్చువల్‌గా ప్రారంభించిన చంద్రబాబు

*2029నాటికి ప్రతి పేదవాడికీ సొంతిల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వచ్చే ఉగాది రోజున మరో 5.9 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని ప్రకటించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో బుధవారం జరిగిన సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను దేవగుడిపల్లె సభా ప్రాంగణం నుంచే వర్చువల్‌గా ప్రారంభించారు*



2లో



భాగస్వామ్య సదస్సుకు

## విశాఖ సన్నద్ధం

- 14, 15 తేదీల్లో ఏపీ ప్రభుత్వం - సీఐఐ ఆధ్వర్యంలో నిర్వహణ
- దేశ, విదేశాల నుంచి రానున్న వివిధ సంస్థల ప్రతినిధులు
- పెట్టుబడిదారులతో భేటీ కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- సదస్సు వేదికగా సమావేశాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- నాలుగు రోజుల పాటు విశాఖలోనే సీఎం చంద్రబాబు
- ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా సదస్సుకు భారీ ఏర్పాట్లు
- రాష్ట్రంలో పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా సదస్సు
- ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల మీదుగా రేపు ప్రారంభం

4





సీఎం చంద్రబాబుతో

## భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ భేటీ

- రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను వివరించిన సీఎం
- షిప్ బిల్డింగ్, ఎలక్ట్రానిక్స్, పర్యాటక రంగాలపై అమిత్ కళ్యాణి ఆసక్తి

4

# ఏపీలో సూపర్ ఫాస్ట్ ‘నమో’ సర్కార్



- నాయుడు, మోదీ సమర్థ నాయకత్వంలో అభివృద్ధి పరుగులు
- మా ముఖ్యమంత్రికి కొత్తనగరాలు నిర్మించిన చరిత్ర ఉంది
- ఆ అనుభవంతోనే అద్భుతమైన అమరావతి నిర్మాణం చేపట్టారు
- భారీ పెట్టుబడుల ఆకర్షణలో చరిత్ర సృష్టిస్తున్నాం
- యుఎస్ - ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్

5

పార్టనర్ షిప్ సమ్మిట్‌కు ముందే..

## విశాఖలో ఐటీ కంపెనీల జాతర!

- నేడు 4 ఐటీ కంపెనీలకు మంత్రి లోకేష్ చేతులమీదుగా భూమిపూజ
- రహేజా గ్రూప్ ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టుకూ శ్రీకారం
- వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్

4

30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా..

## విద్యాసంస్కరణలు చేపట్టాలి



- డిగ్రీలతోపాటు నైపుణ్యాలపై యువత దృష్టి సారించాలి
- స్కిల్ అంతరాలను భర్తీచేసేందుకే ఏపీలో నైపుణ్య గణన
- ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ లక్ష్యం
- కూటమి ప్రభుత్వం వచ్చాక 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- విశాఖ పెట్టుబడుల సదస్సులో మరో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- సీఐఐ - విట్ ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్‌లో మంత్రి లోకేష్

6

## ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యం



- గత 16 నెలల్లో ఏపీకి 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ఏకైక అజెండా
- ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకు వెళ్తున్నాం
- సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌పై ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్

7



## ఏపీలో టిల్మాన్ గ్లోబల్ రూ.15వేల కోట్ల పెట్టుబడులు


- యుఎస్-ఇండియా పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఒప్పందం
- మంత్రి లోకేష్ సమక్షంలో ఒప్పంద పత్రాల మార్పిడి

5



# 2029నాటికి ప్రతి పేదవాడికీ సొంతిల్లు

- వచ్చే ఉగాదిన 5.9 లక్షల గృహప్రవేశాలు చేయిస్తాం
- ఇల్లులేని పేదల గుర్తింపు ప్రక్రియ డిసెంబర్ 1నాటికి పూర్తి
- ఇళ్ల నిర్మాణం నిమిత్తం ముస్లింలకు అదనంగా రూ.50 వేలు
- గత పాలకులు ఇళ్లను రద్దు చేశారు... బిల్లులు పెండింగ్ పెట్టారు
- కులాన్ని, మతాన్ని, ప్రాంతాన్ని కాదు... మంచిని చూడండి
- దేవగుడిపల్లె ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు పిలుపు
- పండుగ వాతావరణంలో.. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలు
- సామూహిక గృహప్రవేశాలను వర్చువల్‌గా ప్రారంభించిన చంద్రబాబు



రాయచోటి (చైతన్య రథం): 2029నాటికి ప్రతి పేదవాడికీ సొంతిల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఉగాది రోజున మరో 5.9 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని ప్రకటించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో బుధవారం జరిగిన సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను దేవగుడిపల్లె సభా ప్రాంగణం నుంచే వర్చువల్‌గా ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి స్వయంగా ఇంటి తాళాలు అందజేశారు. సొంత స్థలాలున్న పలువురికి ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతి పత్రాలు అందజేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ...

"మంగళవారం కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభించాం. ఆ మరుసటి రోజే పేదలకు ఇళ్లు ఇవ్వడం ఆనందంగా ఉంది. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ఇల్లంటే కేవలం నాలుగు గోడలు కాదు... ఒక కుటుంబానికి గౌరవం, సంతోషం, భద్రత, భరోసా. 1984లో ఎన్టీఆర్ దేశంలోనే మొదటిసారిగా పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించడంతో అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినా అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేశాం. పీఎంఏవై బీఎల్సీ కింద 2,28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ కింద 6,866 ఇళ్లు.. మొత్తం 3,00,192 ఇళ్లు నిర్మించాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను కూల్చేసింది

"2014-2019 మధ్య రూ.16 వేల కోట్ల వ్యయంతో 8 లక్షల ఇళ్లు పూర్తి చేశాం. గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను చిదిమేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేయడమే కాకుండా... 2.73 లక్షలమంది లబ్ధిదారులకు చెల్లించాల్సిన రూ.900 కోట్లు బకాయిలు పెట్టింది. ఆ బకాయిలను చెల్లించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. గత పాలకులు గృహనిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారు. నివాస యోగ్యంకానిచోట్ల పేదలకు స్థలాలిచ్చారు. ఇళ్లు నిర్మించకుండా వదిలేశారు. ఇళ్ల స్థలాల స్కీం పేరుతో స్కాం చేశారు. చదును చేసే పేరుతో అవినీతికి పాల్పడ్డారు. చివరకు ఇసుకలోనూ కోట్లు దోచుకున్నారు. ఐదేళ్లలో కేంద్రం డబ్బులిచ్చినా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా అభివృద్ధిని అడ్డుకున్నారు. ఇది పేదల ప్రభుత్వం. పేదలకు న్యాయం చేయడం కోసం అనునిత్యం పని చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం ఇచ్చే డబ్బేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇస్తోంది. పట్టణ ప్రాంతాల్లో రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ.2 లక్షలు ఆర్థిక సాయం చేస్తోంది. దీనికి అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50,000, ఎస్టీలకు రూ.75,000, పీవీటీజీలకు రూ.1,00,000 చొప్పున ఇస్తున్నాం. ఇకపై ముస్లింలకు కూడా రూ.50 వేలు అదనంగా అందజేస్తాం. దాదాపు 6 లక్షలమంది ఇళ్లు కట్టుకునే స్థోమత లేక నిలిపేశారు. వీటిని పూర్తి చేసేందుకు మేం సహకరిస్తాం. ఈ నిర్ణయంతో 3.73 లక్షలమంది బీసీలకు, 1.57 ఎస్సీలకు, 46 వేలమంది ఎస్టీలకు, 22 వేలమంది గిరిజనులకు మేలు జరుగుతుంది. ఈ అదనపు సాయంవల్ల ప్రభుత్వానికి రూ.3,220 కోట్ల ఖర్చవుతుంది. ఇంటి నిర్మాణాలు చేపట్టడంతోపాటు... తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు, గ్యాస్ కనెక్షన్, సోలార్ విద్యుత్, ఇంటర్నెట్‌వంటి సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసానిచ్చారు.

## అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం

"సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యం. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలి. డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేస్తాం. రూ.50 వేలకోట్ల బ్యాంకు రుణాలు తీసుకున్న పొదుపు మహిళలు సకాలంలో చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంటిపైనే కరెంటు తయారు చేసుకునేలా సోలార్ ఏర్పాట్లు చేస్తాం. ఒకప్పుడు పొలంలో పంటలు పండేవి. ఇప్పుడు కరెంటు ఉత్పత్తి చేసే పరిస్థితి వచ్చింది. గత ప్రభుత్వం తాగునీటి పథకాలను కూడా నిర్వీర్యం చేసింది. జల్ జీవన్ మిషన్ ద్వారా కేంద్రం ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు ఇవ్వాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం పులివెందులకు కూడా నీరివ్వలేదు. త్వరలో పులివెందులకూ తాగునీరు అందిస్తాం. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు సూపర్ సిక్స్ అమలు చేశాం. మహిళలకు దీపం పథకం కింద ఉచితగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. అర్హులకు పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. రైతులకు మూడు విడతలుగా ఆర్థిక సాయం అందించేలా అన్నదాత సుఖీభవ పథకాన్నీ అమలు చేస్తున్నాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మందిని ఉపాధ్యాయులుగా భర్తీ చేశాం. వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగం, పెట్టుబడులు అనే మాట వినపడలేదు. నాడు పారిశ్రామికవేత్తలు పారిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల కాలంలో రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలను కుదుర్చుకున్నాం. విశాఖ సీఐఐ సదస్సులో మరో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుంటాం. 20 లక్షల మందికి ఉద్యోగాల కల్పన హామీకి కట్టుబడి ఉన్నాం. ఐదేళ్లలో కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేకపోయారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.500 కోట్లు విడుదల చేసి రోడ్లన్నీ మరమ్మతులు చేస్తున్నాం. ప్రజలు కూడా తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలి. కులం, మతం, ప్రాంతం అని చూడకుండా... మంచి చేసేవారిని ఆశీర్వదించాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## నదుల అనుసంధానంతో కరవుకు చెక్

"నదుల అనుసంధానం నా జీవిత ఆశయం. గంగా-కావేరి అనుసంధానం జరిగితే దేశంలో కరవునే మాట వినపడదు. సాగునీటి ప్రాజెక్టులను నేను ఎన్నడూ నిర్లక్ష్యం చేయలేదు. కరువురహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో తాగు, సాగునీటి కొరత లేకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నాం. వెనిగల్లు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండింది. మరో రూ.22 కోట్లు ఇస్తే మరిన్ని చెరువులకు నీరందే అవకాశం ఉండటంతో వెంటనే మంజూరు చేస్తున్నాం. వచ్చే ఏడాదికి శ్రీనివాసపురం రిజర్వాయర్ పూర్తి చేస్తాం. ఇక్కడనుంచి చిత్తూరుకు హంద్రీనీవా నీరు మళ్లిస్తాం. అలాగే మొదటి ఫేజ్‌లో నల్లమల సాగర్ ద్వారా వెలుగొండకు నీళ్లు తెస్తాం. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం. 2029నాటికి స్వర్ణాంధ్ర సాకారం దిశగా అడుగులు వేస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. కార్యక్రమంలో మంత్రులు కొలుసు పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, గృహ నిర్మాణ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





చైతన్యరథం







అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం దేవగుడిపల్లెలో పేదల సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. తొలుత లబ్ధిదారు హేమలత కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేసి.. పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గృహ ప్రవేశం సందర్భంగా హేమలత, ఆమె భర్త ఈశ్వర్‌కు ముఖ్యమంత్రి నూతన వస్త్రాలు బహూకరించారు. మరో లబ్ధిదారు షేక్ ముంతాజ్ బేగం నివాసానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు. గృహప్రవేశ అనంతరం నమాజ్‌లో పాల్గొన్నారు. ముంతాజ్ బేగం కుటుంబీకులకూ సీఎం చంద్రబాబు నూతన వస్త్రాలు అందించారు. ఆ కుటుంబానికి అందుతున్న సంక్షేమ పథకాలను గురించి అడిగి తెలుసుకున్నారు. జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లిన ముంతాజ్ భర్త మహమ్మద్ షరీఫ్ వీడియో కాల్ ద్వారా ముఖ్యమంత్రితో మాట్లాడి తన సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం గ్రామానికి చెందిన మహిళలు చంద్రబాబును కలిసేందుకు రావడంతో.. గ్రామస్థులతో కొంతసేపు ఆప్యాయంగా ముచ్చటించారు.















## మంత్రి లోకేష్‌కు ఢిల్లీలో
# ఘన స్వాగతం

యుఎస్ – ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు బుధవారం ఢిల్లీ వెళ్లిన విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌కు ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు సానా సతీష్, బైరెడ్డి శబరి, కేశినేని శివనాథ్ (చిన్ని) స్వాగతం పలికారు.





# సీఎం చంద్రబాబుతో భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ భేటీ

- రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను వివరించిన ముఖ్యమంత్రి
- షిప్ బిల్డింగ్, ఎలక్ట్రానిక్స్, పర్యాటక రంగాలపై అమిత్ కళ్యాణి ఆసక్తి



విశాఖ (చైతన్య రథం): సుదీర్ఘ తీరప్రాంతమున్న ఆంధ్రప్రదేశ్‌లో నౌకా నిర్మాణంతోపాటు పర్యాటక ప్రాజెక్టులు చేపట్టేందుకు విస్తృతమైన అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెట్టుబడుల సదస్సు కోసం విశాఖ చేరుకున్న సీఎంతో ప్రముఖ పారిశ్రామిక దిగ్గజ కంపెనీ భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కళ్యాణి భేటీ అయ్యారు. రాష్ట్రంలో షిప్ బిల్డింగ్‌తో పాటు అడ్వాన్స్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిపై ఆసక్తిగా ఉన్నామని అమిత్ కళ్యాణి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వెల్లడించారు. ఏపీలో నౌకా నిర్మాణంతోపాటు ఎలక్ట్రానిక్స్ రంగంలో అడ్వాన్స్ ఉత్పత్తుల తయారీకి సంబంధించి పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమని అమిత్ కళ్యాణి సీఎంకు వివరించారు. తిరుపతి సమీపంలో అడ్వాన్స్ ఎలక్ట్రానిక్ సెన్సార్ల ఉత్పత్తిని చేపట్టాలని భావిస్తున్నట్టు తెలిపారు. అలాగే పర్యాటక రంగంలోనూ కొన్ని ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్టు అమిత్ కళ్యాణి సీఎంకు స్పష్టం చేశారు. గండికోటవద్ద రివర్ క్రూయిజ్ ప్రాజెక్టును చేపట్టేందుకు ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రికి స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి వాణిజ్య నౌకలతోపాటు డిఫెన్సు నౌకల నిర్మాణానికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని... ప్రస్తుతం ఈ రంగంలో భారత్‌లో తయారీ అతి తక్కువగా ఉందని.. దీనిని దేశంలోని కంపెనీలు వినియోగించుకోవాల్సి ఉందన్నారు. భారత్ ఫోర్జ్ సంస్థ చేపట్టే ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు హామీనిచ్చారు. పర్యాటక ప్రాజెక్టులు చేపట్టేందుకు వీలుగా గండికోట, పాపికొండలు, అరకు వ్యాలీలాంటి ప్రాంతాలు అనుకూలమన్నారు. అలాగే వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటుకూ విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో హోటళ్ల నిర్మాణాన్నీ ప్రోత్సహిస్తున్నామని.. వచ్చే రెండేళ్లలో పెద్దఎత్తున హోటల్ రూమ్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. అరకు కాఫీలాంటి ఉత్పత్తులను కూడా గ్లోబల్ బ్రాండ్లుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్‌కు తెలిపారు. హైదరాబాద్–అమరావతి– చెన్నై– బెంగుళూరు నగరాలను కలుపుతూ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కూడా రానున్నట్టు సీఎం వివరించారు. సమావేశం అనంతరం భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కళ్యాణిని శాలువాతో సీఎం సత్కరించారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, ఈడీబీకి చెందిన అధికారులు, భారత్ ఫోర్జ్ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

---

## పార్టనర్ షిప్ సమ్మిట్‌కు ముందే..

# విశాఖలో ఐటీ కంపెనీల జాతర!

- నేడు 4 ఐటీ కంపెనీలకు మంత్రి లోకేష్ చేతులమీదుగా భూమిపూజ
- రహేజా గ్రూప్ ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టుకూ శ్రీకారం
- వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): విశాఖపట్నంలో ఈనెల 14–15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్ – 2025ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో అంతకు ఒకరోజు ముందే అక్కడ పలు ఐటీ కంపెనీలకు మంత్రి నారా లోకేష్ భూమిపూజ చేయనున్నారు. భాగస్వామ్య సదస్సులో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో భారీఎత్తున పెట్టుబడులు రానుండగా, 13వ తేదీన నాలుగు ఐటీ కంపెనీలతో పాటు రహేజా ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టు, వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో తమ డెవలప్‌మెంట్ సెంటర్లను నెలకొల్పేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. టీసీఎస్ ద్వారా 12వేల ఉద్యోగాలు, కాగ్నిజెంట్ ద్వారా 8వేల ఉద్యోగాలు లభించనున్నాయి. మంత్రి లోకేష్ కృషితో గూగుల్ సంస్థ అమెరికా వెలుపల ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ హబ్‌ను రూ.1.35లక్షల కోట్లతో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విశాఖపట్నంపై జాతీయ, అంతర్జాతీయ ఐటీ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. మంత్రి లోకేష్ భూమిపూజ చేయనున్న కంపెనీల వివరాలు..

### 1). సెయిల్స్ సాఫ్ట్ వేర్ (SAILS SOFTWARE INC.)

విశాఖపట్నం ఐటి హిల్ నెం.3లో సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ ఏర్పాటుచేయనున్న అడ్వాన్స్ సాఫ్ట్ వేర్ ఇన్నొవేషన్ అండ్ ఏఐ ఎక్సలెన్స్ సెంటర్‌కు మంత్రి లోకేష్ భూమి పూజచేయనున్నారు.దీనిద్వారా 300కు పైగా ఐటీ నిపుణులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్ పై సెయిల్స్ సాఫ్ట్‌వేర్ దృష్టి సారిస్తుంది. భారత్‌తో పాటు యుఎస్, యుకేల్లో క్లయింట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ భారత్‌లో క్లౌడ్ డెలివరీ కేంద్రాలు, ఆర్ అండ్ డి హబ్‌లను నిర్వహిస్తోంది.

### 2). ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ (I SPACE SOFTWARE SOLUTIONS)

విశాఖ ఐటి హిల్ నెం.2లో ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ యూనిట్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. ఈసంస్థ రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్ మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటీ సొల్యూషన్స్, ఐటీఓ సేవల డెలివరీ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఏఐ, ఆటోమేషన్–ఎనేబుల్డ్ BPO/KPO సామర్థ్యాలతో హెల్త్‌కేర్ ITES సేవల డెలివరీ, ఏజెంట్ AI, జనరేటివ్ AI సొల్యూషన్స్‌పై దృష్టి సారించి, విశాఖలో ఆర్ అండ్ డి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుంది. 60 మిలియన్ డాలర్ల వార్షికాదాయం కలిగిన ఐ స్పేస్ సంస్థ... ప్రస్తుతం భారత్‌లో 1200మంది, యుఎస్‌లో 300 మంది సిబ్బందిని కలిగి ఉంది.

### 3). టెక్ తమ్మిన సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ (TECH TAMMINA SOFTWARE SOLUTIONS)

విశాఖ ఐటి హిల్ నెం.2లో టెక్ తమ్మిన సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థకు మంత్రి లోకేష్ భూమిపూజ చేస్తారు. విశాఖ యూనిట్ ద్వారా లో–కోడ్, ఏఐ టెక్నాలజీలపై దృష్టిసారించడంద్వారా తమపోర్ట్ ఫోలియోను బలోపేతం చేయాలని ఈ సంస్థ భావిస్తోంది. రాబోయే ఐదేళ్లలో 2వేల మంది వరకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. భారత్, యుఎస్ఏ, యుకె, యుఎఇలలో టెక్ తమ్మిన తమ కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

### 4). ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (PHENOM PEOPLE PRIVATE LIMITED)

విశాఖ ఐటి హిల్ నెం.2లో ఫినోమ్ (phenom) గ్లోబల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేస్తారు. దీనిద్వారా ఏఐ, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, ఇన్నొవేషన్ కార్యకలాపాలను ఫినోమ్ సంస్థ నిర్వహిస్తుంది.తొలివిడతలో రూ. 20కోట్ల పెట్టుబడితో యూనిట్‌ను నెలకొల్పి 400మందికి ఉపాధి కల్పిస్తారు. రెండోవిడతలో రూ. 185కోట్ల పెట్టుబడితో 2,100మందికి ఉద్యోగాలు కల్పిస్తారు. అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, ఏఐ రీసెర్చి, కస్టమర్ డెలివరీ ఎక్సలెన్స్‌పై ఫినోమ్ దృష్టి సారిస్తుంది.

### 5). రహేజా ఐటీ స్పేస్ అండ్ రెసిడెన్షియల్ ప్రాజెక్టు (K.RAHEJA CORP.)

విశాఖపట్నం మధురవాడ ఐటి హిల్ నెం.3లో రహేజా ఐటి స్పేస్ అండ్ లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్టుకు మంత్రి లోకేష్ భూమిపూజ చేస్తారు. విశాఖనగరానికి పెద్దఎత్తున ఐటీ, కంపెనీలు, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు వస్తున్న నేపథ్యంలో ఆయా కంపెనీలకు అవసరమైన ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ లగ్జరీ ఫ్లాట్లను రహేజా సంస్థ నిర్మిస్తుంది. తొలివిడతలో రూ.2,172 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రహేజా సంస్థ... 8వేల మందికి ఉపాధి కల్పిస్తుంది. 5.9 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కలిగిన రహేజా సంస్థ...దేశవ్యాప్తంగా కమర్షియల్ ఆఫీస్ స్పేస్, రెసిడెన్షియల్, హాస్పిటాలిటీ, రిటైల్, మాల్స్ సెగ్మెంట్‌లో కీలకపాత్ర పోషిస్తోంది. మైండ్ స్పేస్ REIT ద్వారా 300కు పైగా ప్రధాన క్లయింట్లకు రహేజా ఐటీ స్పేస్‌సేవలను అందిస్తోంది.

### 6). వరల్డ్ ట్రేడ్ సెంటర్ (WORLD TRADE CENTRE - WTC)

విశాఖ యండాడలో కపిల్ గ్రూప్ ఆధ్వర్యాన వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. 7.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సాంకేతికతతో డబ్ల్యూటీసీని నిర్మిస్తారు. విశాఖలో నిర్మించే వరల్డ్ ట్రేడ్‌సెంటర్ ద్వారా వాణిజ్య సేవలు, నాలెడ్జి సేవలు అందిస్తారు. వ్యాపారులకు అవసరమైనపూర్తిస్థాయి సమాచారంతోపాటు నైపుణ్యాలనుకూడా అందిస్తారు. ఇక్కడ వ్యాపార ప్రతినిధులు, భాగస్వాములకు సంబంధించి బిజినెస్ నెట్ వర్కింగ్, మార్కెట్ యాక్సెస్‌లతో కన్సల్టింగ్ నెట్‌వర్క్‌తో అను సంధానం చేస్తారు. ప్రాంతీయ, జాతీయ అభివృద్ధికి దోహదపడే పరిశ్రమలకు విశాఖ వరల్డ్ ట్రేడ్ సెంటర్ మద్దతునిస్తుంది. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం,పెట్టుబడుల ఆకర్షణ,హైవాల్యూ జాబ్ క్రియేషన్ లక్ష్యాలుగా ఏర్పాటవుతున్న ఈ సంస్థ రాష్ట్రంలో ఆర్థిక వృద్ధిని గణనీయంగా ప్రభావితం చేస్తుంది.

చైతన్యరథం

# ఏపీలో సూపర్ ఫాస్ట్ 'నమో' సర్కార్

- నాయుడు, మోదీ సమర్థ నాయకత్వంలో అభివృద్ధి పరుగులు
- మా ముఖ్యమంత్రికి కొత్తనగరాలు నిర్మించిన చరిత్ర ఉంది
- ఆ అనుభవంతోనే అద్భుతమైన అమరావతి నిర్మాణం చేపట్టారు
- భారీ పెట్టుబడుల ఆకర్షణలో చరిత్ర సృష్టిస్తున్నాం
- యుఎస్ - ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్




న్యూఢిల్లీ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఇకపై నమో అంటే నరేంద్ర మోదీ కాదు... నాయుడు అండ్ మోదీ. ఇద్దరు సమర్థ నేతల నేతృత్వాన ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఢిల్లీలో బుధవారం నిర్వహించిన యుఎస్ – ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అడోబ్ చైర్మన్ శంతను నారాయణ్ సంధానకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి భారీ పెట్టుబడులతో చరిత్ర సృష్టిస్తున్నామన్నారు. బ్రెయిన్ డ్రెయిన్ నుంచి బ్రెయిన్ గెయిన్ చేస్తున్నాం. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ ద్వారా ఏపీలో పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తున్నాం. టూరిజం రంగంలో 50వేల హోటల్ రూమ్‌లు లక్ష్యంగా పెట్టుకున్నాం, ఇప్పటికే 8వేల 500 రూమ్‌ల వసతి అందుబాటులోకి తెచ్చాం. నేను 180 బిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధిని. మా లక్ష్యం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

ఏపీలో మేం అధికారంలోకి వచ్చిన కేవలం 17నెలల్లో ఇప్పటివరకు 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాం. మా రాష్ట్రంలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టబోతోంది. ఇది భారతదేశ చరిత్రలో సింగిల్ లార్జెస్ట్ ఎఫ్‌డిఐ ఇన్వెస్ట్‌మెంట్. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ భారత్‌లో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను విశాఖపట్నం సమీపంలో నిర్మించబోతోంది. కేవలం ఒకే ఒక్క జూమ్ కాల్ ద్వారా ఈ భారీ ఉక్కు పరిశ్రమను రప్పించగలిగాం. ఏపీలో భారీ పెట్టుబడులు రావడానికి 3 కారణాలు ఉన్నాయి. ఒకటి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. రెండోది మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లీడర్ షిప్ ట్రాక్ రికార్డు. 3వది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో చేపట్టిన సంస్కరణలన్నింటినీ ఏపీ వెనువెంటనే అమలు చేస్తోందని మంత్రి లోకేష్ చెప్పారు.

## అత్యుత్తమ విధానాలు

ఆంధ్రప్రదేశ్‌లో మేం బెస్ట్ ఇన్ క్లాస్ పాలసీలను అమలు చేస్తున్నాం. వివిధ రంగాల్లో పెట్టుబడులకు ముందుకు వచ్చేవారికి అత్యుత్తమ ప్రోత్సాహకాలు అందజేస్తున్నాం. పారిశ్రామికవేత్తలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నాం. మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి నాలుగు దశాబ్ధాల సుదీర్ఘమైన ట్రాక్ రికార్డు ఉంది. ఒకసారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత ప్రాజెక్టును మాదిగా భావించి పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలతో కలిసి వాట్సాప్ గ్రూప్‌లను ఏర్పాటుచేసి పురోగతిపై నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. పూర్తి పారదర్శకమైన విధానాలు అనుసరిస్తుండటంతో ఒకరివెంట మరొకరు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు.

## నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత

ఏఐ, క్వాంటమ్ వంటి అధునాతన సాంకేతికలను అందిపుచ్చుకుంటూ క్లస్టర్ బేస్డ్ అభివృద్ధికి మేం ప్రాధాన్యతనిస్తున్నాం. పరిశ్రమలకు అనువైన ఎకో సిస్టమ్ అభివృద్ధి చేయడంలో విద్యారంగం కీలకపాత్ర పోషిస్తుంది. యూనివర్సిటీ స్థాయిలో కరిక్యులమ్ ప్రక్షాళన చేసి ఏఐ పాఠ్యాంశాలను ప్రవేశపెడుతున్నాం. హైదరాబాద్ ఐఎస్‌బి నమూనాలో ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వాన స్కిల్ సెన్సస్ చేపట్టాం. మంగళగిరి నియోజకవర్గంలో తొలుత ఇది విఫలమైంది... ఏఐ ద్వారా స్కిల్ సెన్సస్ చేపట్టాలని చంద్రబాబు మాకు దిశానిర్దేశం చేశారు. సాధారణ ఏసీ మెకానిక్, కార్పెంటర్ వంటి వారి స్కిల్ ఎసెస్‌మెంట్ కోసం ఏఐ ఆధారిత విధానం అమలు చేస్తున్నాం. దీనిద్వారా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత నిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

## దేశానికి నమూనాగా అమరావతి ల్యాండ్ పూలింగ్

మా ముఖ్యమంత్రి చంద్రబాబుకి కొత్త నగరాలు నిర్మించిన ట్రాక్ రికార్డు ఉంది. ఇప్పుడు అమరావతి మాదిరిగానే గతంలో సైబరాబాద్ నిర్మించారు. సింగపూర్ ఆర్కిటెక్టుల ద్వారా కృష్ణానది తీరంలో గుంటూరు – విజయవాడల నడుమ సుందరమైన అమరావతి నగర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందులో రైతులను కూడా భాగస్వాములుగా చేశాం. 30వేలమంది రైతులు రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసి వారికి అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇస్తామని చెప్పడంతో వారు అంగీకరించారు. భారత్‌లో కొత్తనగరాల నిర్మాణానికి మేం చేపట్టిన ల్యాండ్ పూలింగ్ విధానం దిక్సూచిగా నిలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను కాలిఫోర్నియా ఆఫ్ ఈస్ట్ గా పిలువవచ్చు. మాకు సుదూర తీరప్రాంతం, తీరం పొడవునా అందమైన నగరాలు ఉన్నాయి. పరిశ్రమలకు అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సమయం నడుస్తోంది. గూగుల్, మెటా, ఆర్సెలర్ మిట్టల్ వంటి భారీ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా మీ కళ్లముందే చరిత్ర సృష్టించబోతున్నాం. మీరు మా రాష్ట్రాన్ని సందర్శించి మేం అమలు చేస్తున్న విధానాలను పరిశీలించండి. 2047 నాటికి భారత్ ప్రపంచంలో నెం.1గా ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని మంత్రి లోకేష్ తెలిపారు.

## విద్యావ్యవస్థలో సంస్కరణలు

మేం క్లస్టర్ బేస్డ్ అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యత నిస్తున్నాం. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ ద్వారా పారిశ్రామికాభివృద్ధికి కృషిచేస్తున్నాం. ఇందులో మొదటిది వర్టికల్ ఇంటిగ్రేషన్. ఇందులో స్కిల్ డెవలప్‌మెంట్, సర్టిఫికేషన్ వంటివి అంతర్భాగంగా ఉంటాయి. రెండవది సోషల్ ఎకో సిస్టమ్ అభివృద్ధి. టూరిజం, ఎక్సయిజ్ శాఖల్లో ప్రగతిశీల విధానాలను అమలు చేస్తున్నాం. బ్లూ కాలర్, వైట్ కాలర్ జాబ్స్‌పై కూడా మేం దృష్టిసారించాం. పరిశ్రమల ఆకర్షణకు హాస్పిటాలిటీ కూడా చాలా ముఖ్యం. ఇందుకోసం రాబోయే అయిదేళ్లలో 50వేల హోటల్ రూమ్‌లను సిద్ధం చేయాలని నిర్ణయించాం. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఇతర రాష్ట్రాలకంటే మేం ముందువరుసలో ఉండటానికి ఇది కూడా ఒక కారణం. హెచ్‌ఆర్‌డి, ఐటీ శాఖలను నేను ఛాలెంజ్ గా స్వీకరించాను. వ్యవస్థలో మార్పునకు విద్యాశాఖ సరైందని భావించి దానిని స్వీకరించాను. నేడు ఉన్నతస్థానాల్లో ఉన్న ప్రతిఒక్కరూ విద్యద్వారా లబ్ధి పొందినవారే. ప్రాథమిక స్థాయి నుండి యూనివర్సిటీ వరకు విద్యావ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాను. ఐటీ శాఖ ద్వారా భవిష్యత్ సాంకేతికతలను యువతకు అందించేందుకు ఆ శాఖను చేపట్టాను. దేశంలో హెచ్‌ఆర్‌డి, ఐటీ శాఖలను కలిపి నిర్వహించిన మంత్రిని తాను మాత్రమేనని మంత్రి లోకేష్ చెప్పారు.

# ఏపీలో టిల్మాన్ గ్లోబల్ రూ.15వేల కోట్ల పెట్టుబడులు

- యుఎస్-ఇండియా పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఒప్పందం
- మంత్రి లోకేష్ సమక్షంలో ఒప్పంద పత్రాల మార్పిడి

న్యూఢిల్లీ (చైతన్యరథం): అమెరికాలోని న్యూయార్క్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ గ్లోబల్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ (టీజీహెచ్) ఆంధ్రప్రదేశ్ లో రూ.15వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. న్యూఢిల్లీలో బుధవారం జరిగిన యుఎస్ – ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమ్మిట్ కొనసాగుతుండగానే టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్ సంస్థ ఏపీలో రూ.15వేలకోట్లు పెట్టుబడి పెట్టనుందని సంధానకర్తగా వ్యవహరిస్తున్న ఎడోబ్ చైర్మన్ శంతను నారాయణ్ ప్రకటించారు. వెనువెంటనే టీజిహెచ్ చైర్మన్ చైర్మన్ అండ్ సీఈఓ సంజీవ్ అహూజా మంత్రి లోకేష్ సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలను ఏపీ ప్రభుత్వ ప్రతినిధులతో పంచుకున్నారు.






## 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా..

# విద్యాసంస్కరణలు చేపట్టాలి



- డిగ్రీలతోపాటు నైపుణ్యాలపై యువత దృష్టి సారించాలి
- స్కిల్ అంతరాలను భర్తీచేసేందుకే ఏపీలో నైపుణ్య గణన
- ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ లక్ష్యం
- కూటమి ప్రభుత్వం వచ్చాక 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- విశాఖ పెట్టుబడుల సదస్సులో మరో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- సీఐఐ - విట్ ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్‌లో మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): భారతదేశం త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు చేరుకుంటుంది, దేశాన్ని 30ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దాలన్నది ప్రధాని నరేంద్ర మోదీ విజన్, ఆ లక్ష్యాన్ని వేగంగా చేరుకోవడానికి ఉన్నత విద్యారంగంలో సంస్కరణలు చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సీఐఐ సదరన్ రీజియన్-విట్ ఏపీ సంయుక్తంగా అమరావతిలో బుధవారం నిర్వహించిన హయ్యర్‌ఎడ్యుకేషన్ కాంక్లేవ్ – 2025కు మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ఉన్నత విద్యను పునః రూపకల్పన చేయడం..అనే థీమ్‌తో ఈకాంక్లేవ్ ఏర్పాటుచేశారని, ఈఅంశంపై తాను ఏకీభవించడం లేదన్నారు. భారత్ త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకుంటుంది.. 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి ఎలా చేరుకోవాలన్నదే ఇప్పుడు మన ముందున్న లక్ష్యం.. మానవవనరులు, మేధోసంపద లేకుండా ఆర్థికవృద్ధి సాధ్యం కాదు.. ఈ మహెూన్నత లక్ష్యఛేదనకు ఉన్నతవిద్యా రంగం వ్యూహాత్మక మూలస్తంభంగా మంత్రి లోకేష్ అన్నారు.

### ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు లక్ష్యం

గత 17నెలల్లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాల కారణంగా ఏపీకి 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి.త్వరలో జరగబోయే పెట్టుబడుల సదస్సులో మరో 120బిలియన్ డాలర్లపెట్టుబడులు రానున్నాయి. 2029 నాటికి ట్రిలియన్ డాలర్ పెట్టుబడులు మా లక్ష్యం, రాష్ట్రాలు బలంగా ఉంటే దేశం బలోపేతమవుతుంది. రాష్ట్రాలు పోటీపడితే భారతదేశం గెలుస్తుంది. పెట్టుబడుల ఆకర్షణకు వేగం ముఖ్యం. మనం మార్పులను అందరికంటే ముందుగా స్వీకరించాలి. అమరావతిలో రాబోయే మూడేళ్లలో మీరంతా అద్భుతాలను చూడబోతున్నారు. యువత కలల సాకారానికి చిత్తశుద్ధితో కృషిచేయాలి. ఏపీలో ఎన్నో ప్రాజెక్టులు గ్రౌండ్ అవుతున్నాయి. కరిక్యులమ్ మార్పులు అంత ఈజీకాదు, అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా ఉన్నత విద్యారంగంలో మార్పు అనివార్యం. ఆ దిశగా ఉన్నత విద్యారంగంలో సంస్కరణల అమలుకు ఉన్నత విద్యారంగ నిపుణులు కృషిచేయాలని మంత్రి లోకేష్ సూచించారు.

### డెమొగ్రఫిక్ డివిడెండ్ మన సొంతం

భారత జనాభాలో 54శాతం మంది 25 సంవత్సరాలలోపు వయస్కులు ఉన్నారు. ప్రపంచంలోనే అత్యంత బలీయమైన యువశక్తి మనకు మాత్రమే సొంతం,ఇది మనకు డెమోగ్రాఫిక్ డివిడెండ్. అయితే యువతను భవిష్యత్తుకు అవసరమైన విద్య, ఉద్యోగ యోగ్యమైన ప్రతిభావంతులుగా తీర్చిదిద్దినపుడే వారు మనకు వాస్తవిక డివిడెండ్ అవుతారు. భారతదేశపు పని యోగ్య జనాభాలో కేవలం 34.7శాతం మందికి మాత్రమే అధికారిక నైపుణ్య శిక్షణ ఉంది. దక్షిణ కొరియాలో 96%, జపాన్‌లో 80%, జర్మనీ 75%తో పోలిస్తే భారత్‌లో చాలా తక్కువ. మన ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో కేవలం 28.4 శాతం మాత్రమే ఉందని మంత్రి లోకేష్ తెలిపారు.

### నైపుణ్యాలపై దృష్టి సారించాలి

ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం మన గ్రాడ్యుయేట్లలో కేవలం 51శాతం మాత్రమే ఉద్యోగయోగ్యులు. ఇది మేధస్సు లోపం కాదు. మనం బోధించే అంశాలు, మార్కెట్ అవసరాల మధ్య అసమతుల్యత దీనికి ప్రధాన కారణం. మన ఉన్నత విద్యాసంస్థల్లో 3-4 సంవత్సరాల కోర్సులు పూర్తి చేసినా ఉద్యోగావకాశాలు రావడంలేదు. కానీ అమీర్‌పేటలో కోచింగ్ సెంటర్లు కేవలం 3-4నెలల శిక్షణ తోనే అవకాశాలు కల్పిస్తున్నాయి. ఈ అంతరాన్ని భర్తీచేసేందుకు ఉన్నత విద్యారంగంలో ప్రాథమికంగామార్పురావాలి. యువత డిగ్రీ పొందడంతోపాటు క్రియాశీల నైపుణ్యాలపై దృష్టిసారించాలి. ప్రస్తుతం మనముందున్న ప్రధాన సవాలు నైపుణ్యలేమి. విద్యారంగం, పరిశ్రమల మధ్య స్థిరమైన అంతరం ఉన్నదనేది కఠోర సత్యం. ఈ సమస్యను అధిగమించేందుకు వేగవంతంగా సంస్కరణలు అమలు చేయాల్సి ఉంది. పరిశ్రమల్లో సాంకేతికతలపై ఫ్యాకల్టీ అధ్యయనం, టెక్నాలజీకి అనుగుణంగా డైనమిక్ కరిక్యులమ్, అభ్యాస అనుభవాన్ని ఇచ్చే స్ట్రక్చర్డ్ ఇంటర్న్‌షిప్‌లు, విద్యార్థులకు మెంటార్‌షిప్, కెరీర్ మార్గదర్శకత్వం వంటివాటిపై దృష్టిసారించాల్సి ఉందని మంత్రి లోకేష్ అన్నారు.

### స్కిల్ గ్యాప్ భర్తీకే స్కిల్ సెన్సస్

ఆంధ్రప్రదేశ్‌లో 16నెలల క్రితం కొత్త ప్రభుత్వం కొలువు దీరింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కిల్ సెన్సస్ అనే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో రాష్ట్రంలోని ప్రతి పౌరుడి ప్రొఫైల్‌లోని నైపుణ్యాన్ని అంచనా వేసి, లోటుపాట్లను గుర్తిస్తాం. ఈ కార్యక్రమాన్ని నా సొంత నియోజకవర్గం మంగళగిరి నుంచే ప్రారంభించాం. యువతకు అవసరమైన స్కిల్ ట్రైనింగ్ అందించి పరిశ్రమ అవసరాల మేరకు వర్క్ ఫోర్స్‌ను తయారు చేయడమే స్కిల్ సెన్సస్ లక్ష్యం. దీంతోపాటు 'నైపుణ్యం పోర్టల్' పేరిట కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫారాన్ని తయారుచేశాం. త్వరలో ఈ పోర్టల్ ను ప్రారంభించబోతున్నాం. ఇది స్కిల్స్, ఉపాధి మధ్య అంతరాన్ని తొలగించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది. మన యువత సానుకూల దృక్పథం, క్రమశిక్షణలో ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచారు. ఐటీ రంగంలో ఈరోజు తెలుగువారు ప్రపంచ వ్యాప్తంగా ప్రధాన ఐటి కంపెనీల్లో కీలకస్థానాల్లో ఉన్నారని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

### 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మా లక్ష్యం

ఉన్నత విద్యారంగంలో మార్పును తెచ్చే ఐఐటీ – తిరుపతి, ఐఐఎం – విశాఖపట్నం, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, ట్రిపుల్ ఐటీలు , విట్-ఏపీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఏపీలో ఉండటం మాకు గర్వకారణం. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు నెక్ట్స్ జనరేషన్ జాబ్స్, స్టార్టప్స్‌కు సిద్ధంగా ఉంది. డేటా సెంటర్లు, క్వాంటమ్, ఇన్నోవేషన్స్ లో ఏపీ ముందు వరుసలో ఉంది. ప్రధాని వికసిత్‌భారత్ లక్ష్యానికి అనుగుణంగా మేం విజన్ – 2047 డాక్యుమెంట్ "స్వర్ణ ఆంధ్ర"తో ముందుకు సాగుతున్నాం. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని మంత్రి లోకేష్ తెలిపారు.

### మార్పునకు 5 అంశాలు కీలకం

ఈ ప్రయాణంలో విద్యే మూలస్తంభం కాగా, ఐదు రంగాలు పరివర్తన అనుబంధ స్తంభాలు. ఏపీ ఉన్నత విద్యారంగాన్ని నాలెడ్జి అండ్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడానికి ఇవి దోహదపడతాయి.

1. **కరిక్యులమ్ టు కెరీర్:** పుస్తకాల్లోని పాఠాలే కాకుండా నైపుణ్యం, సమస్య -పరిష్కారాలతో కూడిన విద్యాబోధన. ఇందు కోసం పరిశ్రమతో కలిసి సిలబస్ రూపొందించి, ఉద్యోగాలకు సరిపడా సమతుల్యత సాధించాలి.
2. **రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్:** ప్రతి యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేషన్ హబ్‌లు, పేటెంట్ సెల్‌లు, స్టార్టప్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. కనీసం 25 శాతం విశ్వవిద్యాలయ సంస్కరణలు కార్యరూపంలోకి రావాలి.
3. **డిజిటల్ భవిష్యత్ నైపుణ్యాలు:** ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీ కండక్టర్స్, గ్రీన్ టెక్నాలజీ అండ్ రోబోటిక్స్ కోర్సులు విస్తరించాలి. ప్రతి గ్రాడ్యుయేట్ డిజిటల్ నైపుణ్యం కలిగి, ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాలు సాధించగలిగేలా చూడాలి.
4. **అంతర్జాతీయీకరణ:** ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో పరస్పర డిగ్రీలు, పరిశోధన భాగస్వామ్యాలు ఏర్పాటుచేయాలి. భారతదేశంలో విద్యను సాఫ్ట్ పవర్ ఎగుమతిగా అభివృద్ధి చేయాలి.
5. **ప్రాంతీయ సమతుల్యత, వ్యాప్తి:** వేగవంతమైన పారిశ్రామికీకరణకు క్లస్టర్ బేస్డ్ విధానాన్ని రూపొందించాలని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐఐ సదరన్ రీజియన్ చైర్మన్ అశ్విన్ మహాలింగం, విట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జీవీ సెల్వం, ఫస్ట్ జెన్ ఫౌండర్ అండ్ సీఈవో ఫిలిప్ ఆస్మన్, ఏపీ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ కె.రత్నషీలామణి, సీఐఐ ఏపీ వైస్ చైర్మన్ శరణం నరేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.






# ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యం

- గత 16 నెలల్లో ఏపీకి 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ఏకైక అజెండా
- ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకు వెళ్తున్నాం
- సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌పై ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్



న్యూఢిల్లీ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌కు ట్రిలియన్ డాలర్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌పై ఢిల్లీలో బుధవారం జరిగిన విలేకరులసమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. విశాఖపట్నంలో ఈ నెల 14,15 తేదీల్లో జరగబోయే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు మిమ్మల్ని ఆహ్వానించేందుకు ఇక్కడకువచ్చానన్నారు. రాష్ట్రం కోసం యువగళం పేరుతో 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేశాను. పాదయాత్రలో ఎదురైన అనేక సంఘటనలు నన్ను తీర్చిదిద్దాయి. పాదయాత్ర సమయంలో చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో మోహన అనే మహిళతో మాట్లాడాను. తనభర్త మద్యానికి బానిసై చనిపోయాడని, రోడ్డు పక్కన బజ్జీలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నానని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారని సదరు మహిళను అడిగినప్పుడు.. తన ఇద్దరు పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఆ సమయంలో యువత అంతా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అడిగారు. అందుకే 20లక్షల ఉద్యోగాల కల్పనకు లక్ష్యం నిర్దేశించుకున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

### గత 16 నెలల్లో ఏపీకి 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

ఎన్నికల సమయంలో మేం ఆరు హామీలు ఇచ్చాం. మొదటి హామీ కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పిస్తామని చెప్పాం. ఇది కేవలం లక్ష్యం మాత్రమే కాదు.. ఇది మాయువతకు ఇచ్చిన ప్రమాణం. దేశంలో ఏరాష్ట్రం ఇప్పటివరకు చేపట్టని ఎంప్లాయిమెంట్ మిషన్ ఇది. అందుకే మేం రూపొందించిన ప్రతి పాలసీ కూడా ఉద్యోగాల సృష్టికోసమే రూపొందించాం. ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండాగా పెట్టుకున్నాం. గత 16 నెలల్లో 120 బిలయన్ డాలర్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. ఇవి కేవలం సంతకాలకి పరిమితమైన ఎంవోయూలు కావు. నిజమైన ప్రాజెక్టులు. కొన్ని ప్రాజెక్టులకు ఎంవోయూలు కూడా కుదుర్చుకోలేదు. ఉదాహరణకు ఆర్సెలర్ మిట్టల్. దేశంలో అతిపెద్ద ఉక్కు కర్మాగారం. ఆర్సెలర్ మిట్టల్‌తో మేం ఎలాంటి ఎంవోయూ చేసుకోలేదు. ఆదిత్య మిట్టల్‌తో ఒక్క జూమ్ కాల్ ద్వారా ఆ సంస్థ వచ్చింది. మరో ఉదాహరణ గూగుల్. దేశంలో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి గూగుల్ డేటా సిటీ విశాఖకు వచ్చింది. దేశంలోనే ప్రముఖ 10 సోలార్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీల్లో 5 సంస్థలు ఏపీని ఎంచుకున్నాయి. బీపీసీఎల్ లక్ష కోట్ల పెట్టుబడితో భారీ రిఫైనరీ ప్రాజెక్ట్‌ను స్థాపిస్తోంది. ఎన్టీపీసీ రూ.1.65 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ను అభివృద్ధి చేస్తోందని మంత్రి లోకేష్ తెలిపారు.

### స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో..

ఈ పెట్టుబడుల ద్వారా ఎంతమందికి ఉద్యోగాలు వస్తున్నాయనేదే ముఖ్యం. విశాఖలో జరిగే పార్టనర్ షిప్ సమ్మిట్‌లో కూడా పెట్టుబడులకు వేగవంతమైన సౌకర్యాల కల్పన కోసం ఏపీని ఎంచుకోవాలనే థీమ్‌తో ముందుకు వెళ్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడుల వేగం ఎంతో పెరిగింది. స్థానిక కంపెనీలు, ఎంఎస్ఎంఈలు కూడా వెయ్యి కోట్లకు పైగా క్యాపిటల్ ఎక్స్‌పాన్షన్ చేస్తున్నాయి. నెల రోజులు ఆలస్యం అయినా మొత్తం బిజినెస్ ప్లాన్ మారిపోతోంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది చాలా ముఖ్యం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్లనే పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. అందుకే టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు వచ్చాయి. ఇది కేవలం ఐటీ రంగానికే కాదు. బ్లూ కాలర్ ఉద్యోగాలు, హాస్పిటాలిటీ వరకు విస్తరించింది. పర్యాటక రంగాన్ని ఇండస్ట్రీగా గుర్తించిన తొలి రాష్ట్రాల్లో ఏపీ ఒకటి. వచ్చే మూడేళ్లలో 50వేల హోటల్ గదులు సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

### ఏపీలో నమో ప్రభుత్వం

పెట్టుబడిదారులు ఏపీని ఎందుకు ఎంచుకోవాలో మూడు కారణాలు చెబుతాను. ఒకటి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. రెండోది సమర్థవంతమైన నాయకత్వం. సీఎం చంద్రబాబునాయుడుకి అనుభవం కలిగిన మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. మూడోది పరిపాలన. పలు రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండగా.. ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఏపీలో నాయుడు, మోదీ సారథ్యంలో నమో(NAMO) ప్రభుత్వం ఉంది. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం. ఈ కారణాల వల్ల యువ పారిశ్రామిక వేత్తలు ఏపీని ఎంచుకుంటున్నారని మంత్రి లోకేష్ వివరించారు.

విశాఖలో నవంబర్ 14,15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్ నిర్వహణకు ఏపీకి అవకాశం ఇచ్చినందుకు సీఐఐకి ధన్యవాదాలు. సీఎం చంద్రబాబునాయుడుతో సీఐఐకి మంచి అనుబంధం ఉంది. విశాఖలో జరిగే పార్టనర్ షిప్ ఎందుకంటే.. పెట్టుబడిదారులు, పాలసీ మేకర్లు, ప్రభుత్వం, ప్రజలందరూ కలిసి భవిష్యత్ అవకాశాలను పరిశీలించే వేదిక. క్వాంటమ్, ఏఐ, మెటీరియల్ సైన్సెస్ రంగాల్లో భవిష్యత్ అవకాశాలను పరిశీలించబోతున్నాం. 120బిలియన్ డాలర్ల పెట్టుబడులకు సంబంధించి ప్రభుత్వం 410 ఒప్పందాలు కుదుర్చుకోనుంది. వీటి ద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు ఈ సమ్మిట్‌కు రాను న్నారు. మొత్తం 45 దేశాల నుంచి 300 మంది ప్రతి నిధులు, 12అంతర్జాతీయ సంస్థలు, జీ20 దేశాల ప్రతి నిధులు, అంతర్జాతీయ వక్తలు హాజరుకానున్నారు. ఈ సదస్సులో మొత్తం 48సెషన్లు, ఒక ప్లీనరీ, 27 సాంకే తిక సెషన్లు, 3స్టాండ్ అలోన్ సెషన్లు, 11 రాష్ట్ర పర మైన సెషన్లు ఉంటాయని మంత్రి లోకేష్ తెలిపారు.

### ట్రిలియల్ డాలర్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

పార్టనర్ షిప్ సమ్మిట్ జరిగే సమయంలో రూ.2.7 లక్షల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు నిర్వహిస్తాం. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలి. అప్పుడే దేశం విజయం సాధిస్తుంది. ఏపీలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్దేశించారు. క్లస్టర్ల వారీ విధానంలో పారిశ్రామికాభి వృద్ధికి కృషిచేస్తున్నామని మంత్రి లోకేష్ వెల్లడించారు.

## మీ కృషి స్ఫూర్తిదాయకం

**- మండపేట ఉపాధ్యాయురాలికి మంత్రి లోకేష్ అభినందనలు**

అమరావతి (చైతన్యరథం): ఆటపాటలతో పిల్లలకు విద్యా,బుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యా యురాలిని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. ప్రయత్నమే తొలి విజయం అని భావించి ఆ దిశగా కృషి చేస్తున్న మండపేట శారదా మున్సిపల్ పాఠశాలలో ఎస్జీటీ(సింగిల్ టీచర్)గా పనిచేస్తున్న అమల దాసు కావేరికి అభినందనలు తెలుపుతున్నాన న్నారు. జీరోగా ఉన్న విద్యార్థుల సంఖ్యను 11కి చేర్చిన మీకు హ్యాట్సాఫ్. పిల్లల వయసు, ఆలోచనలకి తగ్గట్లు వినూత్నమైన బోధనా పద్ధతులతో పాఠాలు చెబుతున్న తీరు చాలా బాగుంది. ఆటపాటలతో చదువు నేర్పిస్తూ, నైతిక విలువలు, సంస్కృతి సంప్రదాయాలు, దేశభక్తిని బోధించడం చాలా సంతోషం. ఎఫ్ఎల్ఎన్, టీఎల్ఎమ్, రీల్స్ తయారు చేసి సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడం ప్రశంసనీయం. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేసిన మీ కృషి చాలామందికి స్ఫూర్తినిస్తుందని మంత్రి లోకేష్ ప్రశంసించారు.

## పీపీపీలో పెరగనున్న మెడికల్ సీట్లు

**- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**




విశాఖపట్నం (చైతన్యరథం): పీపీపీ విధానంలో రాష్ట్రంలోని విద్యార్థులకు మెడికల్ సీట్లు పెరుగుతాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. విశాఖలోని ఆంధ్రా మెడికల్ కళాశాలలో బుధవారం జరిగిన అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ, కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమంలో మంత్రి డీఎస్ బీవీ స్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీ భరత్, ఎమ్మెల్యే వంశీ కృష్ణ, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డా. స్వామి మాట్లాడుతూ ఒకప్పుడు ఈ కాలేజీలో విద్యార్థిగా ఉన్న తాను.. నేడు ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి రావడం గర్వంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వల్లే నాకు ఈ గౌరవం వచ్చింది. వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనది. రూ. 8 కోట్లతో కేజీహెచ్ లో రెండంతస్తుల నూతన భవనం నిర్మిస్తాం. ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పేదల కోసం రూ.25 లక్షల ఉచిత హెల్త్ పాలసీ తీసుకొస్తున్నాం. సంజీవని పథకంతో ప్రజలందరి ఆరోగ్య వివరాల్ని డిజిటలైజేషన్ చేస్తాం. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం వల్ల పేదలకు మేలు జరుగుతుంది. పీపీపీ మోడల్ వల్ల పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు పెరుగుతాయి, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందని మంత్రి డా. స్వామి స్పష్టం చేశారు.

### వసతి గృహం ఆకస్మిక తనిఖీ

విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని మంత్రి డా. స్వామి అన్నారు. విశాఖ నగరంలోని మాధవధార ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహంలో మంత్రి డీఎస్‌బీవీ స్వామి బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హాస్టల్ పరిసరాలు నిశితంగా పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి హాస్టల్లో సౌకర్యాలు, సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులను సొంత పిల్లల్లా చూసుకోవాలని సిబ్బందికి మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసీపీ హయాంలో సమస్యలకు నిలయాలుగా ఉన్న గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు నేడు పరిశుభ్ర, ఆరోగ్యకర వాతావరణంతో విద్యార్థులకు ఆనంద నిలయాలుగా మారాయన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.143 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేశామన్నారు. గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. పేద పిల్లలు సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని చెప్పారు.

## పరకామణి చోరీ కేసులో మరింత లోతుగా దర్యాప్తు

**- సీఐడీ ఏడీజీపీ రవిశంకర్ అయ్యనార్‌కు టీడీపీ నేతల వినతి**



తిరుపతి (చైతన్యరథం): తిరుమల శ్రీవారి పరకామణి చోరీ కేసులో మరింత లోతుగాదర్యాప్తు జరపాలని సీఐడీ ఏడీజీపీ రవిశంకర్ అయ్య నార్‌ను టీడీపీ నేతలు కోరారు. పరకామణిలో చోరీ, లోక్ అదాలత్‌లో రాజీ వ్యవహారాలపై హైకోర్టు ఆదేశాల మేరకు అయ్యన్నార్ నేతృత్వంలోని ఆరుగురు అధికారుల బృందం దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తిరుపతిలోని పద్మావతి గెస్ట్ హౌస్‌లో రవిశంకర్ అయ్యనార్‌ని బుధవారం టీడీపీ నాయకులు కలిశారు. వైసీపీ హయాంలో అప్పటి టీటీడీ చైర్మన్లు,ఈవోలు ఎన్నో అడ్డగోలు నిర్ణయాలు తీసుకుని, అనైతిక కార్యకలాపాలకు పాల్పడ్డారన్నారు. పరకామణి చోరీకేసులో వారిపాత్రను కూడా నిగ్గు తేల్చేలా మరింత విస్తృతంగా దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందని టీడీపీ నేతలు విన్నవించారు. సీఐడీ ఏడీజీపీ రవిశంకర్ అయ్యనార్‌ను కలిసినవారిలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, రాష్ట్ర బయో డైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తదితరులు ఉన్నారు.



# నాడు పరిశ్రమలు పరార్!

# నేడు ఏపీవైపు పరుగుల హుషార్!!

***ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2014-19 మధ్య దేశంలో పెట్టుబడులకు, పారిశ్రామికవృద్ధికి చిహ్నంగా నిలిచింది. కానీ 2019-24 మధ్య పరిస్థితులు అందుకు భిన్నం. ఐదేళ్ల వైసీపీ పాలన.. ఆ ప్రతిష్టను పూర్తిగా దెబ్బతీసింది. జగన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలు, వ్యాపార వ్యతిరేక విధానాలు, రాజకీయ ప్రతీకారాలు.. వెరసి రాష్ట్రం మొత్తాన్నీ పెట్టుబడిదారులకు భయానకంగా చూపించాయి. దాంతో పెట్టుబడులు పెట్టేందుకు కొత్త కంపెనీలు రాకపోగా.. దశాబ్దాలుగా ప్రభుత్వానికి ఆదాయ వనరుగా నిలిచిన కంపెనీలు సైతం రాష్ట్రంనుంచి తరలిపోయాయి.***



### నాడు పెట్టుబడిదారుల్లో చెరిగిన విశ్వాసం

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రివర్స్ టెండర్ విధానాన్ని అమలులోకి తీసుకురావడంతో పారిశ్రామికవేత్తల్లో కలవరం మొదలైంది. 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం చేసిన ఒప్పందాలను తిరస్కరించి, ఆ ప్రాజెక్టులను నిలిపివేయడం వలన పెట్టుబడిదారుల్లో ఏపీపైవున్న నమ్మకం సడలిపోయింది. జలవనరుల ప్రాజెక్టులనుండి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరకు అనేక రంగాల్లో ఒప్పందాలను జగన్మోహన్‌రెడ్డి రద్దు చేయడంతో న్యాయస్థానాలు సైతం జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ఆ అనిశ్చితి వాతావరణం కారణంగా కొత్త పెట్టుబడులు కనుమరుగయ్యాయి. ఒక దేశం ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి పరిశ్రమలు ఎంతగానో తోడ్పడతాయి. సమాజ సంక్షేమం పారిశ్రామిక అభివృద్ధితోనే సాధ్యం. కానీ వైసీపీ ఆర్థిక ఉగ్రవాదంతో.. ఐదేళ్ల పాలనకాలంలో అవినీతి, నిరుద్యోగం విశృంఖలమైంది. పరిశ్రమలు పరామయ్యాయి. అభివృద్ధి కనుమరుగైంది. ఫలితంగా కార్మిక సంక్షేమం మరుగునపడి.. లక్షలాది కార్మికులు పొట్ట చేతబట్టి ఉపాధి కోసం వలసలు వెతుక్కున్నారు. జగన్‌రెడ్డి అనుసరించిన జే-టాక్స్ విధానం, ఏసీబీ, పీసీబీల దాడులు కారణంగా పారిశ్రామికరంగం తిరోగమనంలో పడింది. వచ్చిన పరిశ్రమలకంటే మరలిపోయిన, మూతపడిన సంఖ్యే ఎక్కువ. ఐదేళ్ల విధ్వంస పాలనలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు తరలిపోతే.. అభివృద్ధిలో 30 ఏళ్ల వెనక్కిపోయింది ఏపీ రాష్ట్రం. అంతర్జాతీయస్థాయిలో పేరొందిన ఫార్చ్యూన్ 500 కంపెనీలు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, లులూ గ్రూప్, బిఆర్ షెట్టి గ్రూప్, ఏపీపీ పేపర్, జాకీ పరిశ్రమ, సింగపూర్ స్టార్టప్‌లు, కియా అనుబంధ సంస్థలు, ట్రైటాన్స్ ఎలక్ట్రికల్స్, రిలయన్స్ ఎలక్ట్రానిక్స్‌వంటి దిగ్గజ సంస్థలు దారిమళ్లిపోయాయి. దశాబ్దాల నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయ వనరుగా నిలిచిన అమర్ రాజా బ్యాటరీస్ కంపెనీని సైతం జగన్‌రెడ్డి రాజకీయ కక్షతో వేధింపులకు గురిచేసి తెలంగాణకు తరలిపోయేలా చేశాడు.

### ఎఫ్‌డీల ఆకర్షణలో జగన్‌రెడ్డి విఫలం

వైసీపీ ప్రభుత్వహయాంలో ఆంధ్రప్రదేశ్ విదేశీ పెట్టుబడుల విషయంలో పూర్తిగా మసకబారింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటి) ఇచ్చిన నివేదికలే ఎఫ్‌డీఐల ఆకర్షణలో జగన్‌రెడ్డి వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. 2019-2024 మధ్యకాలంలో రాష్ట్రానికి వచ్చిన మొత్తం ఎఫ్‌డిఐల విలువ కేవలం రూ.7,463 కోట్లు. 2014-19మధ్య టీడీపీ ప్రభుత్వకాలంలో వచ్చిన ఎఫ్‌డిఐలు మొత్తం రూ.65,327 కోట్లు. అంటే జగన్‌రెడ్డి హయాంలో దాదాపు తొమ్మిదొంతులు ఎఫ్‌డీఐలు తగ్గాయి. ఎఫ్‌డీఐల ఆకర్షణలో రెండోస్థానంలో ఉన్న ఏపీని.. జగన్ సర్కారు రెండేళ్లకాలంలోనే 12, 13 స్థానాలకు కూలదోసింది. పెట్టుబడిదారులు రాష్ట్రంమీద నమ్మకం కోల్పోయారు. ప్రభుత్వ విధానాలు మారిపోతాయన్న భయం, ప్రాజెక్టుల రద్దులు, పవర్ పర్చేస్ ఒప్పందాలపై అనిశ్చితి.. ఎఫ్‌డీఐల తగ్గుదలకు కారణం. పెట్టుబడులు రాకపోవడంతో ఉపాధి తీవ్రంగా దెబ్బతింది. కొత్త పరిశ్రమల రాక నిలిచిపోయింది. ఉన్న పరిశ్రమలు విస్తరణ ప్రణాళికలను నిలిపేశాయి. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క సంవత్సరంలోనే పెట్టుబడిదారులకు రాష్ట్రంపై నమ్మకాన్ని పునరుద్ధరించింది. 2024 జూన్‌నుండి 2025 జూన్‌నాటికి -డీపీఐఐటీ నివేదిక ప్రకారం రూ.2,608 కోట్లు విదేశీ పెట్టుబడులను కూటమి ప్రభుత్వం ఆకర్షించగలిగింది. వాటితోపాటు తాజాగా రాష్ట్రానికి 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో విశాఖలో ఏఐ సిటీని నిర్మించే గూగుల్ క్లౌడ్ సంస్థను మంత్రి నారా లోకేష్ తీసుకురాగలిగారు. ఇది దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐ.

### గతంలో విశాఖలో భోగస్ సమ్మిట్

జగన్ ప్రభుత్వ హయాంలో విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ కేవలం వరల్డ్ వైడ్ డ్రామాగా మిగిలింది. రూ.75 కోట్లు ఖర్చుచేసి పెద్ద పెద్ద బ్యానర్లు, వీడియోలు విడుదలచేసి దావోస్ సమ్మిట్‌కి మించి ఉండబోతుందని హడావుడీ, ఆర్భాటం సాగించారు. కానీ సమ్మిట్ తర్వాత ఒక్క పెద్ద ప్రాజెక్టు కూడా నేలమీద వాలలేదు. సంతకాలతో హడావుడిగా ప్రదర్శించిన ఒప్పందాలు కాగితాల్లోనే కనుమరుగయ్యాయి. పెట్టుబడిదారులు వెళ్లిపోయిన తర్వాత ప్రభుత్వాన్ని సంప్రదించే వారే లేకపోయారు. విశాఖలో మెడికల్ పరికరాల పరిశ్రమ, గుంటూరులో టెక్స్ టైల్ పార్కులు, చిత్తూరులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు.. ఇవన్నీ కాగితాలమీదే ఉండిపోయాయి. సమ్మిట్ చూడడానికి వచ్చిన వారిని, ఐ ప్యాక్ సభ్యులకు సూటుబూటు వేయించి పారిశ్రామికవేత్తలుగా చిత్రీకరించి ఒప్పందాలు చేసుకొని ప్రజలను మోసం చేశారు. "కోడి ఇప్పుడే గుడ్డు పెట్టింది. అది పొదిగి పిల్లై.. తిరిగి గుడ్లుపెట్టే పెట్ట అవ్వడానికి సమయం పడుతుంది" అని గడ్డు కథలు చెప్పుకుంటూ కాలక్షేపం చేశారు. నాడు కథలు చెప్పినవారే నేడు కాలక్షేపానికి ప్రజల్లో తిరిగే పరిస్థితి ఏర్పడింది.

### పారిశ్రామిక వాతావరణం సృష్టించిన సీఎం టీం

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎంగా చంద్రబాబు, ఐటీ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. పెట్టుబడిదారులకు నమ్మకాన్ని పునరుద్ధరించడంలో సఫలీకృతులయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దశాబ్దాల అనుభవంతో, మంత్రి నారా లోకేష్ నూతన ఆలోచనలతో పారిశ్రామికాభివృద్ధికై ముందుకు సాగుతున్నారు. దేశ విదేశాల్లో సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్ధన్‌రెడ్డి, కందుల దుర్గేష్, టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, పొంగూరు నారాయణ సహా ప్రభుత్వ ప్రతినిధులు పర్యటించి రాష్ట్రంలో పెట్టుబడులకున్న అనువైన వాతావరణం, పారదర్శక విధానాలు, సులభమైన అనుమతులు, ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ పాలసీలు రూపొందించి ప్రపంచ దిగ్గజ కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చారు. అభివృద్ధి వికేంద్రీకరణకు పిలుపునిచ్చి ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమల హబ్‌లు, ఐటీ పార్కులు, గ్రీన్ ఎనర్జీ క్లస్టర్లు ఏర్పాటు చేసే దిశగా అడుగులేస్తున్నారు. కోస్తాంధ్రలో ఆగ్రో ప్రాసెసింగ్ పార్కులు, రాయలసీమలో రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు, ఉత్తరాంధ్రలో కొత్త పోర్ట్-కనెక్టివిటీ ప్రాజెక్టులు, ఐటి, ఏఐ పార్కులు, ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ప్రభుత్వం భవిష్యత్‌కు బాటలేస్తోంది.

### చారిత్రాత్మకంగా నిలవనున్న విశాఖ సీఐఐ సదస్సు

ఈనెల 14, 15తేదీల్లో విశాఖలో జరగబోయే సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏపీకి మరో గేమ్ ఛేంజర్‌గా చూడాలి.జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు పెద్దసంఖ్యలో హాజరవుతుండటమే - గేమ్‌ఛేంజర్ కానుందని చెప్పడానికి సంకేతం. టెక్నాలజీ, మాన్యుఫాక్చరింగ్, గ్రీన్‌ఎనర్జీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌వంటి రంగాల్లో 410వరకు కీలక ఒప్పందాలు కుదరనున్నాయి. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో రూ.9.5 లక్షలకోట్ల పెట్టుబడులను ప్రభుత్వం ఆకర్షించగా, తాజాగా జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికపై మరో రూ.7.5 లక్షల కోట్ల పెట్టుబడులకు డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కారు ఒప్పందాలు చేసుకోనుంది. ఈ సదస్సుతో ఏపీ మళ్లీ పెట్టుబడులపటంలో ప్రధాన గమ్యస్థానం కాబోతుందన్న నమ్మకం కలుగుతోంది. జగన్ పాలనలో చీకటిలో మగ్గిన ఏపీ పారిశ్రామిక రంగానికి ఇదొక కొత్త వెలుగు! కొత్త దిశ! కొంగొత్త గమనం!!

చైతన్యరథం

# భాగస్వామ్య సదస్సుకు విశాఖ సన్నద్ధం

- 14, 15 తేదీల్లో ఏపీ ప్రభుత్వం - సీఐఐ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహణ
- దేశ, విదేశాల నుంచి హాజరు కానున్న వివిధ సంస్థల ప్రతినిధులు
- పెట్టుబడిదారులతో భేటీ కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- సదస్సు వేదికగా సమావేశాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- నాలుగు రోజుల పాటు విశాఖలోనే సీఎం చంద్రబాబు
- ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా సదస్సుకు భారీ ఏర్పాట్లు
- రాష్ట్రంలో పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా భాగస్వామ్య సదస్సు
- ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల మీదుగా రేపు సదస్సు ప్రారంభం



విశాఖపట్నం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్న 30వ 'సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్-2025' కోసం విశాఖ సన్నద్ధం అయింది. సదస్సును విజయవంతంగా నిర్వహించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తునారు. అందుకు తగినట్టుగా అధికార యంత్రాగాన్ని సన్నద్ధం చేశారు. 'ఇన్వెస్ట్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనే సందేశాన్ని ఈ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం రంగాల్లో భారీగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు విశాఖ నగరాన్ని భారత తూర్పు తీరంలో గ్లోబల్ ట్రేడ్ గేట్‌వే గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వ విద్యాలయ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో ఈ నెల 14,15 తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 'పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ - ఇండియాస్ రోడ్ మ్యాప్ టు వికసిత్ భారత్-2047' థీమ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. 100కి పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొనే అవకాశంతో పాటు పెట్టుబడులకు సంబంధించి 30కి పైగా అవగాహనా ఒప్పందాలు జరగనున్నాయి. బుధవారం నుంచి సదస్సు ముగిసే శనివారం వరకు వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అవుతారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వివిధ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి ఈ వేదిక నుంచి వారికి వివరించనున్నారు. అలాగే రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రధాన థీమ్ సెషన్లు నిర్వహిస్తారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

## నవంబర్ 12, బుధవారం :

సదస్సు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారమే విశాఖ చేరుకున్నారు. భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కళ్యాణితో సమావేశం అయ్యారు. తర్వాత భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సీఐఐ ప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు.

## నవంబర్ 13, గురువారం :

గురువారం విశాఖలోని నోవాటెల్‌లో 'పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ -ఇండియా - యూరప్ కోపరేషన్ ఫర్ సస్టెయినబుల్ గ్రోత్' అంశంపై జరిగే ఇండియా-యూరోప్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై చర్చలు జరుపుతారు. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో ముఖ్య భేటీలు ఉన్నాయి. ఎస్పీపీ పంప్స్ లిమిటెడ్, రెన్యూ పవర్, బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, మురుగప్ప గ్రూప్, జూల్ గ్రూప్, హీరో ఫ్యూచర్ ఇంజినీర్స్ ప్రతినిధులతో సీఎం సమావేశమై చర్చిస్తారు. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 'స్పెషల్ మీటింగ్ ఆఫ్ సీఐఐ నేషనల్ కౌన్సిల్'కు హాజరవుతారు.

## నవంబర్ 14, శుక్రవారం :

శుక్రవారం 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించనున్నారు. ఏపీ పెవిలియన్ ప్రారంభోత్సవంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కూడా పాల్గొంటారు. యూసుఫ్ అలీ, బాబా కళ్యాణి, కరణ్ అదానీ వంటి విశిష్ట అతిథులు దీనికి హాజరు కానున్నారు. సదస్సు ప్రారంభ కార్యక్రమం తర్వాత 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రైడ్' సెషన్ జరగనుంది. మధ్యాహ్నం జరిగే 'ఏఐ ఫర్ వికసిత్ భారత్' సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఆర్టిఫీషియల్ ఇంటిజెన్స్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఏ విధంగా దోహద పడుతుందో సీఎం తన ప్రసంగంలో వివరిస్తారు. సింగపూర్ నుంచి విజయవాడకు నేరుగా విమాన సర్వీసులు నడిపేలా సింగపూర్ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోనుంది. సాయంత్రం రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్వహించే 'రీ ఇమేజినింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్'లో సీఎం పాల్గొంటారు. సంజీవ్ గోయింకా గ్రూప్ వైస్ చైర్మన్‌తో సమావేశమై అనంతరం విశాఖలో లులూ నిర్మించే నూతన మాల్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. రాత్రికి వివిధ కంపెనీలు ప్రభుత్వ ప్రతినిధులు, ఆహ్వానితుల గౌరవార్థం ఇచ్చే గాలా డిన్నర్‌లో పాల్గొంటారు.

## నవంబర్ 15, శనివారం :

సదస్సు రెండో రోజు శనివారం... ఉదయం బ్లూమ్‌బెర్గ్ మీడియా ఇంటరాక్షన్‌లో సీఎం పాల్గొంటారు. తర్వాత రేమండ్, శ్రీసిటీ, ఇండోసోల్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. అలాగే... బహ్రెయిన్, న్యూజిలాండ్, కెనడా, జపాన్ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం వరల్డ్ ఎకనమిక్ ఫోరానికి చెందిన 'సెంటర్ ఫర్ ఫ్రంటయిర్ టెక్నాలజీస్'ను ప్రారంభిస్తారు. అనంతరం గూగుల్ సంస్థ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం ఎంవోయూల మార్పిడి కార్యక్రమం నిర్వహించనున్నారు. సదస్సు చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహిస్తారు. భాగస్వామ్య సదస్సుతో సాధించిన ఫలితాలను వివరిస్తారు.

## రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు అవకాశం :

సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని, ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరుగు తాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు ఇప్పటికే సింగపూర్, యూఏఈ, యూకే వంటి దేశాల్లో పారిశ్రామిక వేత్తల ను ఆహ్వానిస్తూ ముఖ్యమంత్రి రోడ్ షోలు, పర్యటనలు నిర్వహించారు. అటు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఇతర మంత్రులు దేశ, విదేశాల్లో పెట్టుబడుల కోసం పలు సంస్థల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. భాగస్వామ్య సదస్సు ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలు రాష్ట్రంలో ఏర్పాటుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.






# నిడదవోలును అద్భుత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం : మంత్రి కందుల దుర్గేష్



నిడదవోలు (చైతన్యరథం): రాష్ట్రంలో నిడదవోలును అత్యద్భుత నియోజక వర్గంగా తీర్చిదిదుతామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... నిడదవోలు మున్సిపాలిటీ 60ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుందా మని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిడదవోలు మున్సిపాలిటీలో అపరి ష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరి ద్దామని తెలిపారు. నిరవద్యపురంగా పేరుగాంచిన నిడదవోలుకు గత వైభవం తీసుకొద్దామని అన్నారు. ప్రస్తుతం నిడదవోలు మున్సిపాలిటీ అంచలంచెలుగా ఎదుగుతూ ఉన్నత స్థానంలో ఉందని త్వరలోనే నిడదవోలు నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో పదుల సంఖ్యలో ప్రజోపయోగ కార్యక్రమాలను చేపడదామని, అత్యంత సుందర పట్టణంగా నిడదవోలును చరిత్రలో నిలుపుదామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు, కూటమి నాయకులకు పిలుపునిచ్చారు.

# గంజాయిపై ఉక్కుపాదం

- హోం మంత్రి అనిత ఉద్ఘాటన
- డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సైకిల్ ర్యాలీ

పాయకరావుపేట (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈగల్ వ్యవస్థ ఏర్పాటు ద్వారా ఎక్కడికక్కడ గంజాయిని నియంత్రిస్తున్నామన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలపై అవగాహన కోసం విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో 'అభ్యుదయం' సైకిల్ ర్యాలీలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో సైకిల్ ర్యాలీని హోం మంత్రి అనిత బుధవారం ప్రారంభించారు. విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాలలో సైకిల్ ర్యాలీ నిర్వహించడం సంతోషకరమన్నారు. గంజాయికి అలవాటు పడి యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఉద్బోధించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలి. ఎన్‌డీపీఎస్ యాక్ట్‌ను కఠినంగా అమలు చేస్తున్నాం.

మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం నిఘా పెరిగింది. కఠినతరమైన శిక్షలు,చట్టాలు ఉన్నాయి. గంజాయి రవాణా చేసినా, గంజాయి సేవిస్తున్నా సమాచారం తెలిసిన వెంటనే 1972 కాల్ చేయాలి. తక్షణమే పోలీసులు వచ్చి చట్టపరంగా చర్యలు తీసుకుంటారు. మన భవిష్యత్-మన చేతుల్లోనే ఉందని హోం మంత్రి అనిత అన్నారు.

అభ్యుదయ సైకిల్ ర్యాలీలో భాగంగా మంత్రి అనిత సైకిల్ తొక్కిర్యాలీని ప్రారంభించారు. పాయకరావుపేట గౌతమ్ థియేటర్ నుండి శ్రీప్రకాష్ కాలేజ్ వరకు సైకిల్ తొక్కితూ ర్యాలీలో పాల్గొన్నారు. సైకిల్ ర్యాలీకి విద్యార్థులు అడుగడుగున స్వాగతం పలికారు. సైకిల్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి అనిత.. ఆటోల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కోసం పాయకరావుపేటలో విద్యార్థులతో ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. మాదకద్రవ్యాలు వద్దు-జీవితమే ముద్దు అంటూ విద్యార్థులు నినదించారు. అనంతరం విద్యార్థులతో హోం మంత్రి అనిత మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. విశాఖపట్నం రేంజ్ పరిధిలోని అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో మొత్తం 25 రోజుల పాటు, సుమారు 500 కిలోమీటర్ల పైగా సైకిల్ ర్యాలీ జరుగుతుంది.



# వైద్య కళాశాలలపై దిగజారుడు రాజకీయం

- నాడు సీట్లను అమ్ముకుని.. నేడు మొసలి కన్నీరు
- కోటి సంతకాలంటూ తాడేపల్లి ప్యాలెస్‌లో డ్రామాలు
- కల్తీ మద్యం, కల్తీ లడ్డు కేసుల దృష్టి మళ్లించడానికే
- చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకే దుష్ప్రచారం
- ఈ ప్రశ్నలకు జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ వైద్య కళాశాలల్లో వార్షిక ఫీజును సగం సీట్లకు రూ.12 లక్షలు, రూ.20 లక్షలుగా నిర్ణయించిన జగన్‌రెడ్డి నేడు విద్యార్థుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ కార్యకర్తలను రోడ్లపైకి ఉసిగొల్పుతున్నారని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. కల్తీ మద్యం, కల్తీ తిరుపతి లడ్డు, భారీ అవినీతి ఆరోపణలతో నిండా మునిగిన జగన్‌రెడ్డి తన రాజకీయ ఉనికి కోసం పీపీపీ వైద్య కళాశాలలపై దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఐదేళ్లూ అసత్య ప్రచారాలతో పబ్బం గడుపుకోవాలని సర్వ శక్తులూ ఒడ్డినా.. 2024 ఎన్నికల్లో ప్రజలు జగన్‌రెడ్డి మాడు పగిలేలా తీర్పిచ్చినా మాజీ సీఎంకు జ్ఞానోదయం కలగలేదని ఒక ప్రకటనలో



మండిపడ్డారు. "విద్యారంగాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాను... వైద్య రంగాన్ని ప్రక్షాళన చేశాను.. డీబీటీతో పేదల కన్నుల్లో కాంతిని నింపాను" అని అబద్ధాలు చెప్పుకుంటున్న జగన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన విషయాన్ని ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవుపలికారు. ప్రజల ఆకాంక్షల మేరకు చంద్రబాబు రేయిం బవళ్లు కృషి చేస్తున్నారు. పెట్టుబడులు వెల్లువలా రాష్ట్రానికొస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. దారితప్పిన అన్ని రంగాలు, వ్యవస్థలు గాడిన పడుతున్నాయి. ఈ ఒరవడి కొనసాగితే తనకు రాజకీయ భవిష్యత్తు ఉండదనే తీవ్ర భయాందోళనలతో జగన్‌రెడ్డి దుష్ట రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. 10 ప్రభుత్వ వైద్య కళాశాలలకు పీపీపీ పద్ధతిలో చేపట్టే విధానంపై జగన్‌రెడ్డి అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మరని హితవుపలికారు. అధికారంలో ఉన్నప్పుడు సెల్ఫ్ ఫైనాన్సింగ్ అంటూ కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని సగం సీట్లకు వార్షిక ఫీజును రూ.12 లక్షలు, రూ.20 లక్షలుగా ఎందుకు నిర్ణయించారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని మంత్రి నిలదీశారు. ఆ స్థాయిలో ఫీజులను పెంచడం ప్రైవేటీకరణ కాదా అని మంత్రి ప్రశ్నించారు. మళ్లీ అధికారంలోకి వస్తానన్న ధీమాతో రూ.8,480 కోట్లతో 17 వైద్యకళాశాలల నిర్మాణాన్ని తలపెట్టి.. వాటిని ఒక అక్రమ సంపాదన మార్గంగా మలచుకోవడం జగన్‌రెడ్డి కుట్ర అని వ్యాఖ్యానించారు.

**తాడేపల్లి ప్యాలెస్‌లో దొంగ సంతకాలు?**

పీపీపీ విధానాన్ని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ కోటి సంతకాలంటూ నానా యాగీ చేస్తున్న జగన్‌రెడ్డి ప్రజల మద్దతు లేకపోవడం తాడేపల్లి ప్యాలెస్‌లో ఎన్ని దొంగ సంతకాలు చేశారో చెప్పాలని మంత్రి నిలదీశారు. ప్రజల విచక్షణ, వివేకాలను అవమానించే విధంగా చేస్తున్న తన ప్రయత్నాలను ఒకనైనా జగన్‌రెడ్డి విరమించుకోవడం మంచిదని హితవు పలికారు. పీపీపీ విధానంపై దుష్ప్రచారం చేస్తున్న జగన్‌రెడ్డి ఈ ప్రశ్నలకు జవాబు చెప్పాలని నిలదీశారు.

**ఈ ప్రశ్నలకు జగన్ జవాబు చెప్పాలి**

1) 17 ప్రభుత్వ వైద్యకళాశాలల్లో 2025-26 నాటికి అదనంగా 2,550 ఎంబీబీఎస్ ప్రవేశాలు కల్పిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారా లేదా? 2) ఇచ్చిన హామీకి భిన్నంగా మీ హయాంలో నాలుగేళ్లలో కేవలం 750 ప్రవేశాలు మాత్రమే ఎందుకు జరిగాయి 3) అధికారం పోయాక కొత్త వైద్యకళాశాలల నిర్మాణం రెండు, మూడేళ్లలో జరుగదు..కొన్ని సంవత్సరాలు పడుతుందని ఎందుకు మాట మార్చారు? 4) మీ హయాంలో నాలుగేళ్లలో కేవలం రూ.1,550 కోట్లు మాత్రమే ఎందుకు ఖర్చు చేశారు? 5) మీలా నిర్మాణాలు చేపడితే కొత్త వైద్య కళాశాలల నిర్మాణాల పూర్తికి కనీసం 15 ఏళ్లు పట్టడం వాస్తవం కాదా? 6) పీపీపీకి, ప్రైవేటీకరణకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసం మీకు తెలుసా? లేదా? 7) మీ పాలనలో 15-20 ఏళ్ల ప్రణాళికకు భిన్నంగా 2-3 ఏళ్లలో 10 వైద్య కళాశాలలను ఉనికిలోకి తేవడానికి కూటమి ప్రభుత్వం పీపీపీ విధానాన్ని చేపడితే మీకు అభ్యంతరం ఎందుకు? అని ప్రశ్నలు సంధించారు.

**వైద్యకళాశాలలు..వాస్తవాలివే..**

పీపీపీ విధానంలో చేపట్టదలచిన 10 వైద్య కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు, రిజర్వేషన్లు, వార్షిక ఫీజుల నియంత్రణ, నిర్వహణ ప్రభుత్వ అజమాయిషీలోనే జరుగుతాయి. ఆయా కాలేజీలకు కేటాయించబడిన భూములపై సర్వ హక్కులూ ప్రభుత్వానివే. నిర్వహణలో లోపాలుంటే ప్రభుత్వం జోక్యం చేసుకునే హక్కు ఉంటుంది. పీపీపీ విధానంలో పేద విద్యార్థులకు మేలు జరుగుతుంది. ఈ విధానంలో పేద విద్యార్థులు ఒక్క సీటును కూడా నష్టపోరు. పైగా కన్వీనర్ కోటా కింద ప్రతి కాలేజీలో 11 సీట్లు చొప్పున మొత్తం 110 సీట్లు అదనంగా పేద విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయి. వివిధ కేటగిరీల్లో మొత్తం 220 సీట్లు మన విద్యార్థులకు ప్రతి ఏడాదీ అదనంగా లభిస్తాయి. ఈ సౌలభ్యం రెండు కొత్త కళాశాలలను నిర్మించడంతో సమానమవుతుందని వివరించారు. తన ఐదేళ్ల దుష్ట పాలన పర్యవసానంగా ప్రజల ఛీత్కారానికి గురైన జగన్‌రెడ్డి తన రాజకీయ ఉనికి కోసం పీపీపీ విధానంపై చేస్తున్న కుటిల రాజకీయ దుష్ప్రచారాన్ని ఇప్పటికే ప్రజలు గమనించారని హితవుపలికారు.

# ఇమామ్, మౌజన్ల వేతనాలకు రూ.90 కోట్లు



- చంద్రబాబు హామీ ఇచ్చిన 24 గంటల్లోపే జీవో
- మైనారిటీల పక్షం.. కూటమి ప్రభుత్వం
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి ఫరూక్

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, సాధికారిత కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఫరూక్ తెలిపారు. ఇమామ్‌లు, మౌజన్లకు వేతనాలు మంజూరు చేస్తామని చంద్రబాబు ప్రకటన చేసిన 24 గంట ల్లోనే రూ.90 కోట్లు మంజూరు చేస్తూ జీవో జారీ చేసి మాట నిలబెట్టుకున్నారని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రాక ముందు జగన్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన 2024 ఏప్రిల్, మే, జూన్ నెలకు సంబంధించిన వేతనాలు చెల్లించేందుకు కూడా నిధులు విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ వెల్లడించారు. 2024 జూలై నుంచి డిసెంబర్ వరకు ఇమాము లు, మౌజన్‌లకు రూ.45 కోట్లు ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో విడుదల చేసి వారి వారి అకౌంటులకు జమ చేసిన విషయం మంత్రి గుర్తు చేశారు. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 9 నెలల వేతనాలతో పాటు, గత ప్రభుత్వం చెల్లించకుం డా పెండింగ్‌లో పెట్టిన మూడునెలల వేతనాలను కూడా కూట మి ప్రభుత్వం ఒకేసారి చెల్లించేందుకు రూ.90 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. మైనారిటీల పక్షపాతి చంద్రబాబు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి వరకు మైనారిటీల సంక్షే మానికి చంద్రబాబు ఒక విజయంతో చేస్తున్న కృషి రాష్ట్రంలోని మైనార్టీలు ఎప్పటికీ మరువలేరని ప్రశంసించారు. గత ప్రభుత్వ హయాంలో మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా అణగదొక్కే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఇమాములకు, మౌజన్లకు గౌరవ వేతనం చెల్లింపునకు టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్ర బాబు శ్రీకారం చుట్టారని, అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక పక్క చెల్లింపులు నిలిపివేశారని విమర్శించారు. మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో ఇచ్చిన హామీని కేవలం 24 గంటల లోపే నెరవేర్చి రూ.90 కోట్లు విడుదల చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయానికి ముస్లిం సమాజం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# గడువులోగా వెలిగొండ పనులు పూర్తికావాలి

- లేకుంటే కఠిన చర్యలు తప్పవు
- మంత్రి నిమ్మల రామానాయుడు
- మొంథా పనుల జాప్యంపై అసంతృప్తి



పెద్దదోర్నాల(చైతన్యరథం): ప్రకాశం జిల్లా పెద్దదోర్నాలలో వారంరోజుల వ్యవధిలోనే రెండోసారి వెలిగొండ ప్రాజెక్టు పనుల ను మంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవలే మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్, పడిన గండ్లు, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను ఇరిగేషన్ నిపుణుల బృందంతో కలిసి పరిశీలించారు. తను వచ్చి వారంరోజులైనా యుద్ధప్రాతిపదికన చేయాల్సిన డీ వాటరింగ్ పనులు, గండ్లు పూడ్చివేత పూర్తికాకపోవటంతో ఇలా అయితే ఎలా అంటూ అసహనం వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబడిన, ఫ్లోరైడ్ బాధిత ప్రకాశం జిల్లా ప్రజలకు న్యాయం చేయాలంటే వెలిగొండ ప్రాజెక్టు పూర్తితోనే సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రాజెక్టు చంద్రబాబు చిరకాల స్వప్నం అన్నారు. 1996లో ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్టుకు భూమి పూజ జరిగిందన్నారు. మూడు దశాబ్దాలు గడుస్తున్నా ఈ ప్రాజెక్టు పూర్తి కాకపోవడం పట్ల ఆయన అనేక సందర్భాల్లో ఆవేదన చెందారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆయన ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి 2026లో ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారన్నారు. ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉన్నా..ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టిన ఏజెన్సీలకు, పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్న అధికారులకు స్పందన లేకపోతే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసిన గత ప్రభుత్వం మాదిరి ఇప్పుడు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కుదరదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఫీడర్ కెనాల్ మొత్తం 19 వేల మీటర్ల పొడవులో 12 వేల మీటర్ల పొడవు లైనింగ్ పూర్తయిందన్నారు. మిగిలిన ఏడు వేల మీటర్ల లైనింగ్ పూర్తి కి నెలకు 600 మీటర్లు వంతున చేస్తే గాని నిర్దేశిత గడువు 2026 కల్లా పూర్తి కాదన్నారు. అలాగే జంట సొరంగాలలో లైనింగు, బెంచింగ్ తదితర అన్ని పనులు ప్రారంభించేందుకు, యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఏజెన్సీని, అధికారులను ఆదేశించారు. రూ.456 కోట్లతో చేపట్టే ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ఈ నెలలోనే ప్రారంభించి వచ్చే సీజనకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనుల విషయంలో ఎట్టి అశ్రద్ధ చేసినా, నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2026 చివరి కల్లా వెలిగొండ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నేను నిరంతరం పర్యవేక్షణ చేస్తానన్నారు. వెలిగొండ మనందరి హయాంలో పూర్తయితే ప్రకాశం జిల్లా ప్రజలకు మేలు చేసిన సంతృప్తి ఎల్లవేళలా ఉంటుందనని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, యర్ర గొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ సీఈ శ్యాంప్రసాద్, ఎస్‌ఈ అబుతాలేం, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇమామ్, మౌజన్‌ల వేతనాలకు రూ.90 కోట్లు

- మైనార్టీలపై చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం
- ఏపీ వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ హర్షం
- మంత్రి ఫరూక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించిందని ఏపీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో రూ.90 కోట్లు విడుదల చేస్తూ, ఇమామ్, మౌజన్‌లకు నెలకు రూ.15,000 చొప్పున గౌరవ వేతనాలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయన ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం 2024 ఏప్రిల్, మే, జూన్ నెలలతోపాటు 2025 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు గౌరవ వేతనాలు మంజూరు చేసిందని పేర్కొన్నారు. సమాజంలో సద్భావన, ఆధ్యాత్మిక, విలువలను నిలబెట్టడానికి కృషి చేస్తున్న రాష్ట్రంలోని వేలాది ఇమామ్‌లు, మౌజన్‌లకు ఇది ఎంతో ఉపశమనం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. మైనార్టీలపై చిత్తశుద్ధి చూపిన చంద్రబాబుకు ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు. అలాగే, ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ప్రతి అర్హుడి చేతికి సకాలంలో చేరేలా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటున్నారని, సమాజ అభివృద్ధి కోసం ప్రతి సామాజిక వర్గాన్ని సమానంగా చూసే నాయకుడు చంద్రబాబు అని కొనియా డారు. చంద్రబాబు దూరదృష్టి పరిపాలన నైపుణ్యం సమానత్వ నిబద్ధత వల్లే మైనారిటీల అభివృద్ధి జరుగుతుందని మైనారిటీల పథకాలు కొత్త దిశగా సాగుతున్నాయని అన్నారు. మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఇమామ్, మౌజన్ మన ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు.



# పాఠశాల స్థలాన్ని కబ్జా చేసిన వైసీపీ నేతలు

- అక్రమంగా రేకుల ఇల్లు నిర్మాణం
- స్వాధీనం చేసుకోవాలని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు షరీఫ్, ఏపీ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ బోర్డు ఛైర్మన్ జె.శివప్రసాద్ అర్జీలు స్వీకరిం చారు. వైఎస్సార్ జిల్లా కమలాపురం మండలం మల్లారెడ్డిపల్లె గ్రామానికి చెందిన సురేష్‌కుమార్ సమస్యను వివరిస్తూ తమ గ్రామంలో సర్వే నెం.707లో ఉన్న ప్రభుత్వ పాఠశాల పాత భవ నం అభివృద్ధి కోసం కేటాయించబడిన ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని వైసీపీ నాయకులు మునగపాటి చంద్రశేఖర్, సుబ్బరావు ఇరువురు కలసి పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించారని ఫిర్యాదు చేశారు. ఈ స్థలంలో వారు రేకుల ఇంటిని నిర్మించుకున్నారు. సదరు ఆక్రమించిన స్థలాన్ని వారు స్వామిత్వ పథకం కింద స్వాధీ నం చేసుకోవాలని పన్నాగం పన్ని అందుకు అనుగుణంగా ప్రయ త్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల భవనం కోసం కేటాయించ బడిన స్థలాన్ని ఆక్రమించుకుని కాజేయాలని చూస్తున్న వారిని నుంచి సదరు స్థలాన్ని కాపాడాలని, ప్రజాప్రయోజనం కోసం ఉపయోగించాలని అభ్యర్థించారు.

### తప్పుడు పత్రాలతో భూమిని కబ్జా చేశారు

అన్నమయ్య జిల్లా ములకలచెరువుకు చెందిన జమృత్ బీ, షరఫా, మొహమ్మద్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నెం. 450/బీ2లోని 0.16 సెంట్ల భూమిని మొదట పట్టా మంజూ రు చేయగా, తరువాత ఆ పట్టా రద్దు చేసి ఆ స్థలంలోని 0.09 సెంట్లను ఐదుగురికి (భాస్కర్‌రెడ్డి భార్య మౌనిక, జి.మొహమ్మద్, షరీఫా బీ, నాగలక్ష్మి, షేక్ జమృత్ బీ) విభజించి తహసీల్దార్ 2013లో ధృవీకరణ పత్రాలు జారీ చేశారు. తాము 13 సంవత్స రాలుగా ఆ స్థలాన్ని స్వాధీనంగా అనుభవిస్తున్నాం. గృహ నిర్మాణా నికి సిద్ధమవుతుండగా పాలగిరి సిద్దప్ప, గోపి, అక్కులప్ప వారి అనుచరులు బలవంతంగా అడ్డుపడి ఇళ్ల నిర్మాణాలను ధ్వంసం చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. తప్పుడు పత్రాలు తయారు చేసి భూమిని తన పేరుకు మార్చుకుని ప్రభుత్వ అనుమతులు లేకుండా రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టారు. వారిపై చర్యలు తీసుకుని తమ కు కేటాయించిన ప్లాట్లను తిరిగి తమ పేర్లపై రికార్డుల్లో నమోదు చేసి అక్రమంగా రూపొందించిన 1బీ



పత్రాలను రద్దు చేయాలని కోరారు. తమకు గృహ నిర్మాణం చేసుకునేలా ప్రభుత్వం, రెవెన్యూ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

### భూ సమస్యను పరిష్కరించాలి

ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామానికి చెందిన జయశ్రీ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామం లో సర్వే నెం.489/1ఏలో 0.28 సెంట్లు, 489/1ఈలో 0.55 సెంట్లు, 489/1కేలో 0.67 సెంట్లు కలిపి మొత్తం 1 ఎకరం 50 సెంట్లకు పైగా వ్యవసాయ భూమిని ఉంది. ఈ భూమికి సంబంధించి ప్రభుత్వం ద్వారా పట్టాదారు పాసుపుస్తకం కూడా జారీ చేయబడింది. కొంతకాలం ఈ భూమిలో సాగు చేయలేదు. కొంతమంది వ్యక్తులు ఆ భూమిని అన్యాయంగా ఆక్రమించి తనకు సాగు చేసుకునే అవకాశం లేకుండా అడ్డుకుంటున్నారు. ఈ విష యం గురించి మండల రెవెన్యూ కార్యాలయంలో పలు మార్లు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు పరిష్కారం లభించలేదు. తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### ఈనాం భూములకు పట్టాలు ఇవ్వాలి

చిత్తూరు జిల్లా పులిచర్లకు చెందిన వెంకటముని గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ పూర్వీకులకు ప్రభుత్వం ఈనాంభూ ములను కేటాయించింది. ప్రస్తుతం ఆ భూముల్లో కొంతభాగం మాత్రమే తమ ఆధీనంలో ఉండగా, మిగతా భూము లను ఇతరులు ఆక్రమించి సాగుచేస్తున్నారు. తమకు సంబంధిం చిన భూములను తిరిగి ఇవ్వాలని రెవెన్యూ అధికారులకు పలు మార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదు. వారిపై చర్యలు తీసుకుని తామకు హక్కుగా ఉన్న ఈనాం భూములను తిరిగి అందించి వాటిపై పట్టాలు జారీ చేయాలని కోరారు.

### భూమి హక్కులు పునరుద్ధరించాలి

నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన శివన్న గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామం లో సర్వే నెం.51/1లో య.3.45 సెంట్ల భూమి ఉంది. వారసత్వంగా వచ్చిన భూమి ని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. తప్పుడు రీతిలో ఆ భూమిపై పాస్‌బుక్‌లు ఇతరుల పేర్లకు జారీ చేయబడ్డాయి. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సదరు పాస్‌బుక్‌లు రద్దు చేసి తమ భూమి హక్కులు పునరుద్ధరించాలని కోరారు.

### కుమారుడి ఫోర్జరీ..ఇల్లు అక్రమ రిజిస్ట్రేషన్

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన పూర్ణచంద్రరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన కుమారుడు వేలిముద్రలు ఫోర్జరీ చేసి చేబ్రోలు సబ్‌రిజిస్ట్రార్ కార్యా లయంలో తన పేరిట గల ఇల్లు, స్థలాన్ని అక్రమంగా రిజిస్ట ర్ చేసుకున్నాడు. విషయం తెలిసిన తర్వాత అడిగినప్పుడు కుమా రుడు ఒప్పుకుని ఆస్తిని తిరిగి ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఇవ్వక పోగా బెదిరింపులు చేస్తున్నాడు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### మున్సిపల్ ఆధీనంలో స్థలాన్ని విడిపించాలి

అన్నమయ్య జిల్లా మదనపల్లెకి చెందిన ప్రసాద్ రెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. మదనపల్లెలోని బెంగళూరు బస్‌స్టాండ్ సమీపంలోని సర్వే నెం.173లో మొత్తం 0.97 సెంట్లలో తాను 121 చదరపు గజాలు స్థలం కొనుగోలు చేశా. ఆ స్థలంలో కొంతమంది అక్రమంగా తాత్కాలిక షెడ్లు వేసి ఆక్రమించారు. మదనపల్లె మున్సిపాలిటీ రాజకీయ ప్రభావంతో ఆ మొత్తం భూమిపై అద్దెలు వసూలు చేస్తోందని పేర్కొన్నారు. మదనపల్లె మున్సిపల్ కమిషనర్‌కు స్థలం ఖాళీ చేయాలని హైకోర్టు ఆదేశా లు జారీ చేసింది. ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ వై.ప్రమీల ఆదేశాలను అమలు చేయడం లేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# గడప గడపనా పసుపు జెండా ఎగరేద్దాం

- స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుదాం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



అనకాపల్లి(చైతన్యరథం): రాష్ట్రంలో గడప గడపనా తెలుగుదే శం పార్టీ జెండా ఎగరేసేలా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండల పార్టీ అధ్యక్షునిగా గొంతిని శ్రీనివాసరావు ప్రమాణ స్వీకార వేడుకలో మంత్రి పాల్గొన్నారు. గొంతిని శ్రీనివాసరావుతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణ. ఆత్మగౌరవం నినాదంతో పార్టీని స్థాపించాం. ఇప్పుడు ఆత్మవిశ్వాసంతో రాష్ట్రాన్ని అభ్యున్నతి పదంలో నడిపిస్తున్నాం. నాలుగున్నర దశాబ్దాలు పార్టీ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని నిలబడ్డాం. ఎంతో మంది ఏకమై పార్టీని నాశనం చేయాలని ప్రయత్నించారు. ఇందిరాగాంధీ నుంచి నిన్న మొన్నటి జగన్‌రెడ్డి వరకు పార్టీపై అనేకమంది కుట్రలు చేశారు. బలమైన శక్తిగా ఉండే ఇందిరాగాంధీని సైతం ఎదుర్కొని నిలబడ్డాం. రాష్ట్రాన్ని చీలిస్తే టీడీపీ దెబ్బతింటుందని కుట్ర చేసినోళ్లే తరవాత కనుమరుగైపోయారు. పార్టీని ఆది నుంచి కాపాడుకుంటూ వస్తున్నది కార్యకర్తలు మాత్రమే. అందుకే కార్యకర్తల పార్టీ అని తెలుగుదేశం పార్టీని ఘనంగా చెప్పుకుంటాం. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా అగ్రస్థానంలో ఇది నా పార్టీ అని చెప్పుకునేది టీడీపీ గురించి మాత్రమే. రాష్ట్రంలో ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధిలో అగ్ర పథాన నిలుపుతున్నాం. బలమైన నాయకత్వాన్ని తయారు చేయడం లక్ష్యంగా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నాను. బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ దగ్గరుండి పరిశీలిస్తున్నారు. త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీ సత్తా చూపించాలి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి తరపున అనకాపల్లి సీటును జనసేన కేటాయించినా టీడీపీ నాయకులంతా ఏకమై గెలిపించారు. గ్రామ స్థాయిలోని కార్యకర్తలతో సమీక్షించి రాష్ట్రంలో పార్టీని తిరుగులేని శక్తిగా నిలబెడతాం. వైకుంఠపాళీ ఆటలు ఇక చాలు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం. కూటమి ప్రభుత్వాన్ని మరో 25 ఏళ్లు కొనసాగించుకుందాం. స్వార్ధ రాజకీయాల కోసం కులాలు పార్టీల మధ్య చిచ్చుపెట్టే వారి తాట తీద్దాం. అధినాయకుని నిర్ణయాన్ని గౌరవించి వారిచ్చిన ఆదేశాలను ప్రకారం నడుచుకుందాం. లోకేష్ పార్టీ కోసమే ఎక్కువ సమయం కేటాయిస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నారు. పార్టీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టి అడుగులు వేస్తున్నారు. కశింకోట మండలంలో 95 శాతం ఓట్లు కూటమికి రావడం అంటే మన బలం ఏంటో అర్థం చేసుకోవచ్చు. ప్రతినెలా మూడురోజుల పాటు అనకాపల్లిలో అందుబాటులో ఉండి పార్టీ సమస్యలపై దృష్టి పెడతానని తెలిపారు.

### కూటమి ప్రభుత్వంలో..

## పేదల సొంతింటి కల సాకారం

- సెంటు స్థలం పేరుతో జగన్ ముఠా భారీ దోపిడీ
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి (చైతన్యరథం): పేదల సొంతింటి కలను కూటమి ప్రభుత్వం సాకారం చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలనే ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. సీఎం చంద్రబాబు సమర్థ విధానాలతో 16 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా 3 లక్షల ఇళ్లను పూర్తి చేశాం. 2014-19లో పట్టణాల్లో సెంటున్నర, గ్రామాలలో 2 సెంట్లు ఇచ్చి పేదల పెన్నిధిగా చంద్రబాబు నిలిచారు. కానీ జగన్ రెడ్డి వచ్చాక ఇంటి స్థలాన్ని సెంటుకు కుదించి పేదల ద్రోహిగా మారాడు. 2014-19లో టిడ్కోతో కలిపి 12 లక్షల గృహాలను టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసి పేదలకు అందించింది. ఇళ్లు కాదు, ఊళ్లే నిర్మిస్తాం అని చెప్పిన జగన్ రెడ్డి రోడ్లు, డ్రైనేజీ, నీరు, విద్యుత్ సౌకర్యం లేని ఇళ్లకు గృహ ప్రవేశాలు చేసి చేతులు దులుపుకున్నారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూడా కూటమి ప్రభుత్వం సాయం చేస్తుంది. పేద మధ్య తరగతి వారి కోసం రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేస్తాం. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం మా ప్రభుత్వం లక్ష్యం. పేదలందరికీ ఇళ్లు ఇస్తానని చెప్పి సెంటు పట్టా పేరుతో జగన్ రెడ్డి భారీ దోపిడికి తెర లేపాడు. పేదవాడి ఇంటికి సెంటు స్థలం ఇచ్చి తాను మాత్రం విలాసవంతమైన ప్యాలెస్‌ల్లో జగన్ రెడ్డి సేదదీరాడు. సెంటు పట్టా పేరుతో జగన్ ముఠా రూ.7,500 కోట్లు దోచుకున్నారు. టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా వాటిని తాకట్టు పెట్టి పేదలను అప్పుల ఊబిలోకి నెట్టారని మంత్రి అనగాని దుయ్యబట్టారు.

## నాసా వ్యోమగామ శిక్షణకు కైవల్యారెడ్డి

- మంత్రి కందుల దుర్గేష్ అభినందన



నిడదవోలు (చైతన్యరథం): నాసా ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషన ల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాం (ఐఏఎస్పీ)కు ఎంపికైన నిడదవో లుకు చెందిన విద్యార్థిని కుంచాల కైవల్యారెడ్డిని మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. కైవల్యారెడ్డి తన తల్లిదండ్రులతో బుధవా రం మంత్రి కందుల దుర్గేష్‌ను నిడదవోలు టౌన్ రోటరీ ఆడిటోరియంలో కలిశారు. ఈ సందర్భంగా తాను సాధించిన రికార్డులను కైవల్య మంత్రి దుర్గేష్‌కు వివరించగా అభినందించా రు. కైవల్య ఎంపిక నిడదవోలుకే కాకుండా, రెండు తెలుగు రాష్ట్రాలకు, దేశానికి గర్వకారణమని అన్నారు. ఫ్లోరిడాలోని 'టైటా న్స్ స్పేస్ ఇండస్ట్రీస్' నుంచి కైవల్యకు అందిన లెటర్‌ను పరిశీ లించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన రంగంలో ఏపీ తరపున చిన్నప్రాయంలోనే గుర్తింపు తెచ్చుకున్న చిన్నారిని అభినందిస్తూనే వ్యోమగామి కావాలన్న కైవల్య కల నెరవేరాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో ఖగోళ శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవలందిం చాలని సూచించా రు. ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' ఆధ్వర్యంలో జరిగే వ్యోమగామి శిక్షణకు ప్రపంచవ్యాప్తంగా 36 దేశాల నుంచి వేలాది మంది పోటీ పడగా.. 150 మంది మాత్రమే అర్హత సాధించా రు. వారిలో కైవల్యారెడ్డి ఉండటం విశేషం. ఈ శిక్షణ నాలుగేళ్ల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా కైవల్యకు మంత్రి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# కల్తీ నెయ్యి కేసులో విస్తుపోయే నిజాలు

- 68.17 లక్షల కిలోలు సరఫరా నిర్ధారణ అయింది
- భక్తుల మనోభావాలు మంటగలిపిన వైసీపీ ముఠా
- ఎవరి ఒత్తిడితో కొనుగోలు చేశారో తేలాలి
- సిట్ ముందు జగన్, వైవీ, భూమన వాస్తవాలు చెప్పాలి
- వారిపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరగాలి
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు




మంగళగిరి(చైతన్యరథం): కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైసీపీ ఐదేళ్ల పాలనలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ప్రసాదంలో కల్తీ జరిగిందని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధ వారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరుగుతున్న సిట్ దర్యాప్తులో కీలక విషయాలు బయటపడ్డాయన్నారు. ఐదేళ్లలో దాదాపు 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యిని బోలేబాబా ఓర్గానిక్స్, ఏఆర్ శ్రీ వైష్ణవి, మాల్ గంగా డెయిరీల ద్వారా సరఫరా చేసినట్లు నిర్ధారణ అయిందని తెలిపా రు. ఈ కల్తీ నెయ్యిలో పాలు, వెన్నకు బదులుగా మోనో గ్లిసరైడ్ అనే ఎస్టర్ వంటి రసాయనాలు, పామాయిల్ కలిపారు.. వాసన, రంగు కోసం వివిధ నూనెలు, రసాయనాలు వాడారని మండిపడ్డా రు. మాజీ ఈవో ధర్మారెడ్డిని సుమారు 10 గంటల పాటు విచారించగా హైకమాండ్ ఒత్తిడి మేరకే కల్తీ నెయ్యి కొనుగోలు చేశా నని అంగీకరించినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని, అయితే ఆ 'హైకమాండ్' ఎవరనేది మాత్రం వెల్లడి కాలేదని తెలిపారు. ఈ విషయంలో నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, తాడేపల్లి ప్యాలెస్ (జగన్మోహన్‌రెడ్డి) అందరూ సిట్ ముందు సమా ధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. వైవీ సుబ్బారెడ్డి పీఏ ఖాతాలో రూ.4.69 కోట్లు జమ అయినట్లు సిట్ దర్యాప్తులో తేలిందని, ఈ నిధులు దేనికి ఉపయోగించారో బయటపడాలని డిమాండ్ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పరాకామణిలో (హుండీ లెక్కింపు) కోట్ల రూపాయల విదేశీ డాలర్ల చోరీ జరిగిందని, విజిలె న్స్ అధికారులు 100 డాలర్లు పట్టుకుంటే, రికార్డుల్లో దానిని 9 డాలర్లుగా చూపించారని ఆరోపించారు. ఈ కేసులో నిందితుడైన సూపర్ వైజర్ రవికుమార్‌కు రాచమర్యాదలు చేసి 409ఐపీసీ (నమ్మకద్రోహం) కేసు పెట్టకుండా, బెయిలబుల్ సెక్షన్లతో 41ఏ సీఆర్‌పీసీ నోటీసు ఇచ్చి విడుదల చేశారని ఆరోపించారు. కోర్టులో నిందితుడు, ఫిర్యాది కలిసి రాజీ పడ్డామని జాయింట్ మెమో ఇచ్చారని, లోక్ అదాలత్‌లో రాజీ చేయించారని, నిందితుడి కుటుంబసభ్యులతో స్వామి వారికి బహుమతులు ఇప్పించారని, ఈ దోపిడీ వెనుక సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఉన్నారని ఆరోపించారు. వైవీ సుబ్బారెడ్డి, వైఎస్ తోడల్లుడు అని ఆయన హైదరాబాద్‌లో వందల కోట్ల విలువైన ప్రభుత్వ హౌసింగ్ బోర్డు స్థలాలను కొట్టేసి న కేసుల్లో సీబీఐ, ఈడీ కేసుల్లో ముద్దాయి అని పేర్కొన్నారు. జగన్ అక్రమాస్తుల కేసులో ఆయన ఏ6 ముద్దాయిగా ఉండి, ఈడీ కేసు తర్వాత ఏ5కి ప్రమోషన్ వచ్చిందని విమర్శించారు. దోపిడీ చేసిన వారే స్వామి వారికి బహుమతులు ఇస్తారంటే నాటి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి రూల్ నెంబర్ 159 నిబంధనను పాటించకుండా పత్రికా ప్రకటన లేకుండా ఆ బహుమతిని ఆమోదించారని ఆరో పించారు. అన్నదానం కార్యక్రమంలో కూడా దుర్మార్గులు రేషన్ బియ్యం, నాణ్యత లేని కూరగాయలు ఉపయోగించి పవిత్రతను దెబ్బతీశారని ఆరోపించారు. గత ఐదేళ్లలో లడ్డూలు త్వరగా వాసన రావడం, పాడైపోవడం జరిగిందని, భయం భక్తి లేనివారు ఇలా చేశారని విమర్శించారు. భక్తుల టికెట్లు, రూమ్ బుకింగ్స్ ద్వారా ప్రతిరోజూ కోటి రూపాయలు చొప్పున తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లాలని నిబంధన పెట్టుకుని వేల కోట్లు దోచుకున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ పాపాల ఫలితంగానే వెంకటేశ్వరస్వామి దిగివచ్చి, వైసీపీని గత ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని పేర్కొన్నారు.

వైవీ, భూమనపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరగాలి

ఎన్టీఆర్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించగా చంద్రబాబు పాలనలో భక్తుల విశ్వాసాన్ని, పవిత్రత కాపాడడానికి ఎన్నో చర్యలు తీసుకున్నారని తెలిపారు. తెలుగుగంగ ప్రాజెక్టు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ మొదటి, రెండో దశల నిర్మాణం, సిమ్స్, బర్డ్స్ ఆసుపత్రు లు, పద్మావతి విశ్వవిద్యాలయం, ఘాట్ రోడ్ల అభివృద్ధి, కాలినడక మార్గం ఆధునీకరణ, తిరుమలలో 24 గంటల విద్యుత్ సరఫరా, వృద్ధులు/దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు వంటివి చేశారు. దాంతో పాటు కళ్యాణకట్టలో ఉచితంగా తలనీలాలు ఇచ్చే ఏర్పా ట్లు చేశారు. ఆ రోజుల్లో అవినీతి లేకుండా జాగ్రత్తలు తీసుకున్నా మని పేర్కొన్నారు. దోపిడీ చేసిన వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి సహా అందరిని శిక్షించాలని, వారి ఆస్తులను రికవరీ ఆఫ్ రెవెన్యూ (ఆర్ఆర్) యాక్ట్ కింద స్వాధీనం చేసుకుని, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. తల లు నరుక్కుంటామన్న కరుణాకర్‌రెడ్డి తలలు నరుక్కోకుండా స్వామి వారి భక్తులకు నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# పెద్దిరెడ్డి అటవీ భూముల ఆక్రమణలపై నివేదిక

- ఆ కుటుంబానికి అడవుల్లో వారసత్వ భూములా?
- వెబ్‌సైట్‌లో భూ కబ్జాదారుల వివరాలు పొందుపరచండి
- వారిపై నమోదైన కేసుల వివరాలు ప్రజలకు తెలియాలి
- కబ్జా కోరులపై కఠిన చర్యలకు ఉపక్రమించండి
- విజిలెన్స్ ప్రకారం ఆక్రమణలపై ముందుకు వెళ్లాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశం
- మంగళంపేట భూ ఆక్రమణలపై టెలీకాన్ఫరెన్స్



అమరావతి (చైతన్యరథం): అటవీ భూములు ప్రకృతి సంపద.. జాతి ఆస్తి.. వాటిని ఆక్రమించిన వారు, చట్టాన్ని ఉల్లంఘించి అతిక్రమణలకు పాల్పడిన వారు కచ్చితంగా శిక్షార్హులే..అటవీ భూముల జోలికి వెళితే అది ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు..అటవీ భూములను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. వన్యప్రాణి రక్షిత అటవీ భూములు, అటవీ ప్రాంతాల్లో అటవీ ఆస్తులు కబ్జా చేసి భారీ భవంతులు, ఎస్టేట్స్ నిర్మించిన వాళ్లు ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. అటవీ భూములను రక్షించు కుని రాబోయే తరాలకు అందజేసేందుకు అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. పుంగనూరు నియోజకవ ర్గం పులిచెర్ల మండలం మంగళంపేటలో మాజీ అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుటుంబసభ్యుల చేతిలో ఉన్న సుమారు 104 ఎకరాల అటవీ భూములపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీ క్షించారు. పెద్దిరెడ్డి అటవీ భూముల ఆక్రమణలపై ఉన్న నివేదిక లు, వీడియోలు, ఇతర సమాచారం గురించి ముఖ్యమంత్రి చంద్ర బాబు, సహచర మంత్రుల వద్ద పవన్‌కళ్యాణ్ ప్రస్తావించారు. త్వరలోనే అన్ని వివరాలతో ఆక్రమణ విషయాన్ని వెల్లడిస్తామని చెప్పారు. ఇటీవల చిత్తూరు జిల్లా, ముసలిమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ శిబిరం సందర్శించిన అనంతరం హెలికాప్టర్ ద్వారా మంగళంపేట అటవీ ఆక్రమణలను పరిశీలించారు. అడవిలో వేసిన కంచె, సరిహద్దులను విహంగ వీక్షణం ద్వారా తెలుసుకు న్నారు. ఈ క్రమంలో అటవీ భూములు, శాఖ ఆస్తుల పరిరక్షణ అంశంపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో తాజాగా సమీక్షించారు. మంగళంపేట అటవీ భూముల అంశాన్ని అధికారులు వివరించా రు. అటవీ చట్టం ప్రకారం ప్రిలిమినరీ అఫెన్స్ రిపోర్ట్ (పీఓఆర్), ఛార్జ్‌షీట్ దాఖలు చేశామని అటవీ శాఖ ఉన్నతాధికారులు తెలి పారు. ఆక్రమణలు తొలగించి స్వాధీనం చేసుకున్నామని, కోర్టులో కేసుల వివరాలు ప్రొడ్యూస్ చేశామన్నారు. పీవోఆర్, విజిలెన్స్ నివేదిక వివరాలపై చర్చించిన పవన్‌కళ్యాణ్ పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. అటవీ భూములు ఆక్రమించిన వారి వివరాలు శాఖ వెబ్‌సైట్‌లో వెల్లడించాలి. ఈ దిశగా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఎవరి ఆక్రమణలో ఎంత అటవీ ఆస్తి ఉంది? వారిపై నమోదైన కేసుల వివరాలు, ప్రస్తుతం సదరు కేసులు ఏ స్థితిలో ఉన్నాయో తదితర వివరాలు ప్రజలకు తెలియాలని స్పష్టం చేశారు.

**అటవీ భూ పరిరక్షణ చట్టం కఠినంగానే ఉంది**

అటవీ భూముల పరిరక్షణకు ఉద్దేశించిన చట్టం కఠినంగా ఉంది. చట్టం ప్రకారం ముందుకు వెళ్లాల్సిన విధి అధికార యం త్రాంగంపై ఉంది. అటవీ ఆస్తులను కబ్జా చేస్తే కఠిన చర్యలకు ఉపక్రమించండి. మంగళంపేట అటవీ భూముల వ్యవహారం చూస్తే చట్టం కఠినంగా ఉన్నా అమలు ఆ విధంగా లేకపోవడం మూలంగానే ఆక్రమణలు సాగాయి. మంగళంపేట సర్వే నంబరు 295, 296ల్లో ఉన్న అసలు భూమి విస్తీర్ణం ఎంత? అది కాలాను గుణంగా ఎలా పెరిగింది అనేది కీలకమైన అంశం. సర్వే నంబర్ల ను సబ్ డివిజన్ చేసి, అటవీ భూములను ఓ ప్రణాళిక ప్రకారం కలిపేసుకున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. రిజిస్ట్రేషన్ చేసే సమ యంలో ఓ రకమైన భూ లెక్కలు, అండంగల్‌లో మరో రకం భూ లెక్కలు కనిపిస్తున్నాయి. వెబ్‌ల్యాండ్ నమోదులోనూ మతలబు ఉన్నట్టు కనిపిస్తోంది. ఇదంతా ఎలా జరిగింది? ఎవరి ప్రమేయం ఉంది అనే అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

**న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముందుకువెళ్లాలి**

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు ఆయన కుమారుడు మిథు న్‌రెడ్డిలు 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ అటవీ భూము ల గురించి వారి అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం అం దించార నే అంశం నా దృష్టికి వచ్చింది. ఈ అంశాన్ని కూడా పరిగణన లోకి తీసుకోండి. న్యాయ నిపుణుల సలహా ప్రకారం ముందుకు వెళ్లాలి. అలాగే భూమి రిజిస్ట్రేషన్ రికార్డుల ప్రకారం 45. 80 ఎకరాలు వాళ్ల అధీనంలో ఉంటే, వెబ్‌ల్యాండ్‌లోకి వచ్చే సరికి ఆ భూమి 77.54 ఎకరాలుగా చూపారు. ఒకేసారి ఎందుకు ఇంత పెరిగిందన్నది కూడా పరిశీలించాలి. పెద్దిరెడ్డి కుటుంబానికి అడవి మధ్యలో ఉన్న భూమి వారసత్వంగా వచ్చిందని చెబుతున్నారు. అసలు అడవి మధ్యలో వారసత్వ భూమి ఎలా వచ్చింది, ఈ భూమి ఎలా ఎప్పుడు చేతులు మారిందనేది తెలుసుకోవాలి. దీని లో ఎవరి పాత్ర ఎంత అనే దానిపై నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు.

**విజిలెన్స్ నివేదిక కీలకం**

పెద్దిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపై మంగళంపేట అటవీ భూముల ఆక్రమణల మీద ప్రసార మాధ్యమాల్లో కథనాలు వచ్చిన తర్వాత ప్రభుత్వం వేగంగా స్పందించింది. విచారణ కోసం విజిలె న్స్ కమిటీ నియమించింది. ఈ కమిటీ రిపోర్టు అత్యంత కీలకం. ఈ నివేదికలో పెద్దిరెడ్డితో పాటు ఆయన కుటుంబం ఆక్రమించిన భూముల తాలుకా పూర్తి వివరాలను పొందుపరిచారు. దీన్ని ప్రాతి పదికగా తీసుకోవాలి. అటవీ భూములను ఇష్టానుసారం ఆక్రమిం చే వారిని ప్రభుత్వం ఉపేక్షించదు. ప్రజలకు సంబంధించిన ఆస్తులు, జాతికి సంబంధించిన ఆస్తులపై కన్నేసే వారిపై నిఘా ఉంచుతాం. ప్రకృతి వనరులను దోపిడీ చేసేవారు, ఆక్రమించు కునే వారిపై రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# 2029 నాటికి ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు

- 3 లక్షల ఇళ్ల పట్టాలు అందించడం శుభపరిణామం
- గత ఐదేళ్లు ఇళ్ల పట్టాల పేరుతో జగన్‌రెడ్డి దగా చేశాడు
- గతంలో సెంటున్నర స్థలాన్ని సెంటుకి కుదించారు
- ఇప్పుడు గ్రామాల్లో మూడు, పట్టణాల్లో రెండు సెంట్లు
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



అనకాపల్లి(చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రతిఒక్కరికీ పక్కా ఇల్లు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అనకాపల్లి నియోజకవర్గం పరిధిలోని 24వ వార్డులో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఇంటి తాళాన్ని, ఇంటి పట్టాను మహిళల చేతికి అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు 3 లక్షల ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించడం సంతోషంగా ఉంది. ప్రతిఒక్కరి సొంతింటి కలను సాకారం చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే 3 లక్షల మందికి సొంత ఇంటికి కల సాకారం చేయడం పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. అన్న ఎన్టీఆర్ ప్రకటించిన పేదలకు కూడు గూడు గుడ్డ నినాదాన్ని పక్కాగా పాటిస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రాం తాల్లో స్థలం కొరత కారణంగా జీ ప్లస్ త్రీ విధానంలో ఇళ్ల నిర్మాణం చేపట్టి పేదలకు అందిస్తున్నాం సొంత స్థలం ఉన్నవారికి ప్రభు త్వం రెండున్నర లక్షల ఆర్థిక సాయం అందించి ఇళ్ల నిర్మాణం చేపట్టాం. 2014- 19 మధ్య చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను తర్వాత వచ్చిన ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. పట్టాల పంపిణీ నిలిపివేసి పేదలను దగా చేసింది. ఐదేళ్లూ బిల్లులు ఇవ్వకుండా ప్రజలను అవస్థలకు గురిచేశారు. కూటమి ప్రభుత్వం రాగానే కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలకు ఇచ్చే లక్షన్నరకు తోడు రాష్ట్ర ప్రభుత్వం లక్ష ఆర్థిక సాయం చేసి పేదలకు తోడుగా నిలి చింది. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా పేదలందరికీ ఇల్లు నిర్మించి అందిస్తాం. 2014-19మధ్య ఇళ్ల నిర్మాణాలకు సెంటున్నరస్థలం కేటాయిస్తే జగన్‌రెడ్డి వచ్చాక సెంటు స్థలం పేరుతో పేదలను మోసం చేశాడు. ఇంటి పట్టాల పేరుతో భూసేకరణ చేసి సుమారు రూ. 7500 కోట్ల కుంభకోణా నికి పాల్పడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించి నిర్మాణాలు చేపడుతున్నాం. 2029 నాటికి 2 కోట్ల మందికి సొంత ఇళ్లను అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ యువతకు సివిల్స్‌లో శిక్షణ

- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి



అమరావతి(చైతన్యరథం): ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగ యువతకు యూపీఎస్సీ సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నామని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 340 మంది నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు ఉచిత శిక్షణ ఇవ్వ నున్నట్లు తెలిపారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ఈ శిక్షణ ఉంటుందని వివరించారు. 4 నెలల శిక్షణ కాలంలో (10.12.2025 నుంచి 10.04.2026 వరకు) అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. గురువారం నుంచి 16వ తేదీ వరకు ఆన్ లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. అభ్యర్థుల కు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి మెరిట్ ఆధారంగా సీట్లు కేటా యిస్తాం. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తాం. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచిం చారు. మరిన్ని వివరాలకు https:// apstudycircle.apcfss.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.

## గూడులేని నిరుపేదలను గుర్తించండి

- సొంతింటి కలను సాకారం చేయండి
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల
- లబ్ధిదారులకు ఇంటి తాళాల అందజేత
- పాల్గొన్న ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్



చిత్తూరు (చైతన్యరథం): గూడు లేని నిరుపేదను గుర్తించి, వారి సొంతింటి కలను సాకారం చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ జిల్లా యంత్రాంగానికి సూచించారు. అదే సమయంలో ప్రభుత్వ ఆశయానికనుగుణంగా పనిచేసి కూటమి సర్కార్ ప్రతిష్టను పెంచాలని తెలిపారు. రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ కూటమి ప్రభుత్వం కీలక ఘట్టానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 17 నెలల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 3 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించారు. బుధవా రం సామూహిక గృహ ప్రవేశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నమయ్య జిల్లా నుంచి వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు. చిత్తూరు అర్బన్, తిమ్మసముద్రంలో నూతన గృహాలను లబ్ధిదారుల కు తాళాలు అప్పగించారు. ఈ కార్యక్రమానికి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, నగర మేయర్ కుమారి అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత పాల్గొన్నారు. అనంతరం సభలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ మాట్లాడారు. నిరుపేదల కడగండ్లను తీర్చడమే కూటమి సర్కార్ లక్ష్యం అన్నారు. అధికారి యంత్రం కూడా ఆ దిశగా పనిచేయడం అభినందనీయమన్నారు. అర్హులైన నిరుపే దల సొంతింటి కలను సహకారం చేసే దిశగా తమ వంతు కృషి చేస్తామన్నారు. అధికారులు అందుకు అనుగుణంగా తమ కర్త వ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో చిత్తూరు టీడీపీ పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు, కార్పోరేటర్ అశోక్, నగర టీడీపీ అధ్యక్షుడు నరేష్, నాయకులు గోపాల కృష్ణ, రాణేమ్మ, రాజశేఖర్ నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు, జిల్లా హౌసింగ్ శాఖ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో పేదింటి కల సాకారం

- **అర్హులైన ప్రతిఒక్కరికీ పక్కా ఇళ్లు**
- **పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**
- **లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ అనుమతి పత్రాలు**



నిడదవోలు(చైతన్యరథం): అర్హులైన ప్రతిఒక్కరికీ పక్కా ఇల్లు ఉండాలన్న ధ్యేయంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మం త్రి కందుల దుర్గేష్ తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం 2.0 కింద రాష్ట్రవ్యాప్తంగా 41,000 ఇళ్లు మంజూ రు కాగా నిడదవోలు నియోజకవర్గంలో 1770 ఇళ్లు మంజూరైన ట్టు వెల్లడించారు. బుధవారం నిడదవోలు నియోజకవర్గం రోటరీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన గృహప్రవేశ, భూమిపూజ, గృహ నిర్మాణం మంజూరు పత్రాల పంపిణీలో మంత్రి ముఖ్యఅతి థిగా పాల్గొన్నారు. నిడదవోలు అర్బన్‌లో సొంత స్థలాలు ఉండి ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చిన 116 మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ అనుమతి పత్రాలు ప్రదానం చేశారు. గత ప్రభుత్వం ఒక్క ఇంటి నిర్మాణానికి 1.80 లక్షలు మంజూరు చేస్తే అవి పేద ప్రజల ఇంటి నిర్మాణానికి సరిపోవని గుర్తించి కూటమి ప్రభుత్వం రూ.70 వేలు పెంచి 2.50 లక్షలు ఇంటి నిర్మాణానికి సబ్సిడీ రూపంలో అందిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం నిర్ణయంతో నిడదవోలు నియోజకవర్గంలో 626 మంది ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నారని వెల్లడించారు. ఇళ్ల నిర్మించు కునే ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు అందిస్తున్నామని, అందులో కేంద్ర వాటా 1.50 లక్షలు, రాష్ట్ర వాటా లక్ష రూపాయలని తెలిపారు. పునాది స్థాయిలో, రూఫ్ లెవెల్, రూఫ్ కాస్టింగ్ స్థాయిల్లో ఇలా ఒక్కో దశలో 60,000 చొప్పున అందిస్తామని ఇల్లు పూర్తయిన వెంటనే 70000 అందిస్తా మని, మొత్తంగా రూ.2.50 లక్షలు పేదవారి ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం నిడదవోలు నియోజకవర్గం రూరల్ ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక సర్వే జరుగుతోందని, త్వరలోనే వారికి కూడా ఇళ్ల నిర్మాణ అనుమతి పత్రాలు జారీ చేసి ఇళ్లు నిర్మించుకునేం దుకు డబ్బులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. లబ్ధిదా రులకు సకాలంలో నిధులు మంజూర అయ్యేందుకు కృషి చేస్తా నని, త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించా రు. త్వరలోనే గృహప్రవేశ కార్యక్రమానికి వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భూపతి ఆదినారాయణ, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఏఎంసీ వైస్ చైర్మన్, హౌసింగ్ కార్పొ రేషన్ డైరెక్టర్ సౌజన్య, కూటమి నాయకులు, గృహ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రపథంలో ఆంధ్రప్రదేశ్..

# విజనరీ చంద్రబాబు, లెజెండ్ లోకేష్ దూకుడుతో పెట్టుబడుల వెల్లువ

ఈనెల 14, 15 తేదీల్లో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖపట్నం ముస్తాబయింది. ప్రపంచ పెట్టుబడుల ఆకర్షణలో ఈ సదస్సు ద్వారా చిరస్థాయి ముద్ర వేయటానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అంటున్నారు. రెండు రోజులపాటు జరిగే సదస్సులో మొత్తం 48 సెషన్లు, ఒక ప్లీనరీ, 27 సాంకేతిక సెషన్లు, 3 స్టాండ్ అలోన్ సెషన్లు, 11 రాష్ట్ర పరమైన సెషన్లు ఉంటాయి. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు, పలు ప్రముఖ కంపెనీల సీఈవోలు ఆర్థిక నిపుణులు సీఐఐ సదస్సులో పాల్గొననున్నారు. వివిధ రంగాల్లో వాణిజ్యానికి, పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. ప్రారంభ, ముగింపు కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. వివిధ భాగాలకు సంబంధించి 410 ఒప్పందాలు ప్రభుత్వం కుదుర్చుకోనుంది. వీటి ద్వారా సుమారు రూ 9.76 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా. 7.5 లక్షలకు పైగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఒప్పందాలు చేసుకోనున్నారు.

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషితో గత 16 నెలల కాలంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. పెట్టుబడుల ఆకర్షణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అనేక విధాలుగా బలోపేతం చేస్తుంది. కొత్తగా పరిశ్రమలు, వ్యాపారాలు, ప్రాజెక్టుల స్థాపనకు పెట్టుబడులు దోహదపడతాయి. ఇది ఉత్పత్తి, సేవల రంగాన్ని పెంచి రాష్ట్ర ఆర్థిక వృద్ధిరేటును పరుగులు తీయిస్తుంది. దేశ వృద్ధిరేటు కంటే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ వృద్ధిరేటును నమోదు చేయటానికి పెట్టుబడులు కీలకం.

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ), దేశీయ పెట్టుబడులు రాష్ట్రంలో పారిశ్రామీకరణను వేగవంతం చేస్తాయి. కొత్త పరిశ్రమల స్థాపనతో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. పోర్టులు, విమానాశ్రయాలు, రోడ్లు, పారిశ్రామిక కారిడార్లు, విశాఖపట్నం- చెన్నై పారిశ్రామిక కారిడార్, విద్యుత్ వంటి కీలక మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను సమకూరుస్తాయి. మెరుగైన మౌలిక సదుపాయాలు పారిశ్రామిక పోటీ తత్వాన్ని పెంచుతాయి.

విదేశీ పెట్టుబడులు.. కొత్త, ఆధునిక సాంకేతిక, పరిజ్ఞానం, నైపుణ్యాలు, నిర్వహణ పద్ధతులను రాష్ట్రంలోకి తీసుకువస్తాయి. దీనివలన స్థానిక పరిశ్రమల సామర్థ్యం పెరుగుతుంది. పెట్టుబడులను రాకతో యువతలో నిరుద్యోగ సమస్యను తగ్గించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుంది. కొత్తగా ఏర్పాటయ్యే కర్మాగారాలు, ఐటీ కంపెనీలు ఎంఎస్ఎంఈ యూనిట్లు, సర్వీస్ రంగ సంస్థలు లక్షలాది ఉద్యోగాలను సృష్టిస్తాయి. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు వంటి ప్రాజెక్టులు కూడా పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తాయి. పెట్టుబడిదారులు తమ అవసరాలకు అనుగుణంగా స్థానిక శ్రామిక శక్తికి శిక్షణ ఇస్తారు. ఇది యువత నైపుణ్యాలను, మానవ మూలధనాన్ని పెంచుతుంది. వారిని ప్రపంచ మార్కెట్‌కు సిద్ధం చేస్తుంది.

అంతర్జాతీయ సంస్థల నుండి పెట్టుబడులు రావడం వల్ల యువతకు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేసే అవకాశం లభిస్తుంది. పారిశ్రామిక వృద్ధి వల్ల చిన్న, మధ్య తరహా సంస్థలకు మద్దతు లభిస్తుంది. ఇవి అతిపెద్ద ఉపాధి కల్పనదారులుగా పని చేస్తాయి. దీనితో పాటు స్వయం ఉపాధి కార్యక్రమాలకు కూడా ఊతం లభిస్తుంది. పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి పునాది లాంటివి, పారిశ్రామిక విధానాలు, మౌలిక సదుపాయాల కల్పన, సరళీకృత అనుమతుల ద్వారా పెట్టుబడులను ఆకర్షించడం వల్ల యువతకు మెరుగైన, స్థిరమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఇది ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది.

మంత్రి నారా లోకేష్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలపై దృష్టి సారించడం ద్వారా ప్రముఖ సంస్థలను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నారు. పెట్టుబడులను వేగంగా ఆకర్షించడానికి, ప్రాజెక్టుల అమలును శీఘ్రతరం చేయటానికి వేగవంతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. సాంప్రదాయ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కంటే కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి లోకేష్ పదేపదే నొక్కి చెబుతున్నారు. పెట్టుబడుల నిర్ణయాలు ఆలస్యం కాకుండా వేగంగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

రాష్ట్రానికి వచ్చిన ముఖ్యమైన భారీ పెట్టుబడులు

గూగుల్ సంస్థ విశాఖపట్నంలో డేటా, ఏఐ హబ్ ఏర్పాటు కోసం 15 బిలియన్ అమెరికన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. దీనిని దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగా పేర్కొంటున్నారు.

ఆర్సెల్లార్ మిట్టల్, నిప్పన్ సంస్థ అనకాపల్లి జిల్లాలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు రూ 1.5 లక్షల కోట్ల పెట్టుబడి.

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) విశాఖపట్నంలో 10,000 ఉద్యోగాలతో క్యాంపస్‌ను ఏర్పాటు చేయడానికి అంగీకారం. ఈ ఒప్పందాన్ని కేవలం 90 నిమిషాల్లో పూర్తి చేశామని మంత్రి లోకేష్ తెలిపారు.

ప్రీమియర్ ఎనర్జీస్ నెల్లూరు జిల్లాలో అతిపెద్ద సోలార్ మాడ్యూల్ తయారీ ప్లాంట్ ఏర్పాటుకు రూ 5,942 కోట్ల పెట్టుబడి పెట్టినుంది. ఇది ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే రెండవ అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ సోలార్ సెల్, మ్యాడ్యూల్ తయారీ కేంద్రంగా మారుస్తుంది.

హిందూజా గ్రూప్ విద్యుత్ ప్రాజెక్టుల సామర్థ్యాన్ని పెంచడానికి, పునరుత్పాదక ఇంధన యూనిట్లను ఏర్పాటు చేయడానికి రూ 20 వేల కోట్ల పెట్టుబడి.

కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ అభివృద్ధిని వికేంద్రీకరించడం, యువతకు ఉద్యోగాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి లోకేష్ స్పష్టంగా చెబుతున్నారు. వేగవంతమైన అనుమతులు, పారదర్శక పాలన, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం సృష్టించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చడంలో మంత్రి లోకేష్ ముఖ్యపాత్ర వహించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత 16 నెలల్లో ఆంధ్రప్రదేశ్‌కు రూ. 11 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. వీటి వల్ల 9.5 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుంది.

**ఉమ్మడి కృషి**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో, కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పూర్తి మద్దతుతో పెట్టుబడులు ఆకర్షించడంలో ఏపీ ముందంజలో ఉంది. ముఖ్యంగా యువ మంత్రి నారా లోకేష్ చొరవ పెట్టుబడుల ఆకర్షణకు విశేషంగా దోహదపడుతోంది.

**కీలక అంశాలు**

డబుల్ ఇంజన్ సర్కార్ పాలన: ఢిల్లీ (కేంద్ర ప్రభుత్వం), అమరావతి (రాష్ట్ర ప్రభుత్వం) రెండూ అభివృద్ధి లక్ష్యంగా కలిసి పనిచేస్తున్నాయి. 'వికసిత ఏపీ'తోనే 'వికసిత భారత్' లక్ష్యం సాధ్యమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఏపీ ప్రగతికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ దేశంలోనే తొలి అతిపెద్ద డేటా సెంటర్, ఏఐ హబ్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంలో సీఎం చంద్రబాబు దార్శనికతను, మంత్రి లోకేష్ కృషిని ప్రధాని మోదీ కూడా ప్రశంసించారు.


నారా లోకేష్ కృషి: యువ మంత్రి లోకేష్ పరిశ్రమలను ఆకర్షించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అమెరికా పర్యటనలో ఆయన జరిపిన తొలి చర్చల ఫలితంగానే గూగుల్ వంటి అతిపెద్ద పెట్టుబడి ఏపీకి వస్తోంది. దీని ద్వారా యువతకు 1.88 లక్షల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. ఆర్సెలార్ మిట్టల్ అండ్ నిప్పన్ స్టీల్ ప్లాంట్, టీసీఎస్, కాగ్నిజెంట్, తదితర సంస్థలను రప్పించటంలో ఆయన చూపించిన చొరవ అభినందనీయి.

రాష్ట్రంలో పెట్టుబడుల పండుగ నడుస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు అంటున్నారు. తాజాగా రూ.25,256 కోట్ల పెట్టుబడులతో 25 పరిశ్రమలను, రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు ఆలోచన సీఎం చంద్రబాబు విజన్‌కు నిదర్శనం. ఇది కేవలం ఒక సాంకేతిక కేంద్రం ఏర్పాటు కాదు. ఇది ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్ స్థానాన్ని ఎంతో ఎత్తుకు తీసుకెళ్లే ఒక వ్యూహాత్మక అడుగు. ఈ ప్రాజెక్ట్ చంద్రబాబు నాయుడు దార్శనికత (ఎఱంఱశీఅ), ధైర్యం (Boldness), టెక్నాలజీ-ఫస్ట్ (Technology-First) పాలసీకి ప్రతిబింబిస్తోంది. క్వాంటం కంప్యూటింగ్ అనేది భవిష్యత్తులో 'గేమ్ ఛేంజర్'గా మారబోయే టెక్నాలజీ. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు ద్వారా ఏపీ ప్రభుత్వం ఈ రంగంలో భారతదేశానికే మార్గదర్శకత్వం వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఆంధ్రప్రదేశ్‌ను రాబోయే సంవత్సరాల్లో సాంకేతికతతో పాటు సుసంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు అంటున్నారు. ఐటీ రంగం తరువాత ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా ప్రతి కుటుంబంలో ఒక నిపుణుడు తయారవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాయలసీమ ప్రాంతాన్ని 'రత్నాల సీమ'గా మార్చాలన్నది తమ ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. 'స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్'లో భాగంగా, రాష్ట్రాన్ని సాంకేతికత, వ్యవసాయం, పరిశ్రమల్లో ప్రపంచ స్థాయి కేంద్రంగా మార్చడంపై చంద్రబాబు నాయుడు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

రాష్ట్రం ఇప్పుడు సమన్వయం, దార్శనికత, కేంద్ర సహకారం అనే త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగుతోందని స్పష్టమవుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ ఉమ్మడి వ్యూహం, రాష్ట్రంలో కొత్త పెట్టుబడుల పండుగకు నాంది పలికింది. ఈ పరుగు ఇలాగే కొనసాగితే, రాష్ట్రం త్వరలోనే 'వికసిత ఆంధ్రప్రదేశ్' లక్ష్యాన్ని సాధించి, దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించగలుగుతుందని ఆశించవచ్చు.

**ఎస్పీ సాహెబ్,**
**టీడీపీ అధికార ప్రతినిధి**



## సమష్టి శక్తితో సాలూరు అభివృద్ధి వైపు!



సాలూరు (చైతన్యరథం): శంబరలో ఘనంగా నిర్వహించిన సాలూరు నియోజకవర్గంలోని టౌన్, మండల, గ్రామ/వార్డు, క్లస్టర్, యూనిట్, బూత్ మరియు అనుబంధ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొని కొత్తగా ఏర్పడిన కమిటీ సభ్యులను ప్రమాణస్వీకారం చేయించారు. పార్టీ బలోపేతం, ప్రజా సేవ, అభివృద్ధి దిశగా చేపట్టిన ఈ సమిష్టి కృషి విజయవంతం కావాలని ఆకాంక్ష. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో నెరవేరిన పేదోడి సొంతింటి కల

● లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేసిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



కురుపాం (చైతన్యరథం): పేదల సొంతింటి కల సాకారమవుతున్న చారిత్రాత్మక రోజు ఈరోజు అని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు గుమ్మలక్ష్మీపురం మండలం, ఎుంబేసు పంచాయితీ, లప్పటి గ్రామంలో ప్రధాన మంత్రి అవాస్ యోజన గ్రామీణ పథకం ద్వారా నిర్మించిన ఇంటిని తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలనే ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టి వల్ల కేవలం 16 నెలల్లోనే మూడు లక్షల ఇల్లు పూర్తి చేసి పేదలకు తాళాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు

## కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలి

● కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించిన ప్రభుత్వవిప్ గణబాబు



విశాఖ పశ్చిమ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ అదేశాల మేరకు నియోజకవర్గం కార్యాలయంలో, గోపాలపట్నం నందు ప్రభుత్వ విప్ గణబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో వార్డ్ క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్, బూత్ కన్వీనర్ కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించి సభ్యులతో ప్రతిజ్ఞ చేయించి, ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ.... కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ యువకులు మౌర్యసింహ్, టీడీపీ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్ , బొమ్మిడీ రమణ, శరగడం రాజశేఖర్, గల్లా చిన్న తదితరులు పాల్గొన్నారు.

## అరకులో సందడిగా నూతన గృహాల ప్రారంభోత్సవం...



అరకు (చైతన్యరథం): 2029 నాటికి ప్రతి ఒక్కరికి పక్కా గృహాల నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలుగుదేశం పార్టీ అరకు ఇన్‌ఛార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం 2004 నుంచి ఇప్పటివరకు 17 నెలలలో నిర్మించిన గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నిర్వహించారు. అరకు వ్యాలీ మండలంలో కొత్తబల్లుగూడ పంచాయతీ సిమిలిగూడ గ్రామంలో దొన్నుదొర ప్రారంభించారు. ఈ సందర్భంగా యజమానులకు ఐటీడీఏపీఓ శ్రీపూజ తాళాలు అందజేశారు. అనంతరం దొన్ను దొర మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు నిర్మించాలని ఆలోచన చేస్తుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో గిరిజన ప్రాంతంలో ఒక్క ఇంటికైనా ఇటుక వేయకపోవడం దుర్మార్గమన్నారు. గిరిజనలపై ఎనలేని ప్రేమ చూపిస్తున్నట్టు నటించిన జగన్మోహన్ రెడ్డి ఎందుకు ఒక్కరికైనా ఒక్క ఇల్లు అయినా నిర్మించలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెల్లోనే అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11,598 గృహాలను మంజూరు చేసిన నిర్మాణం చేపట్టిందన్నారు. ఈరోజు వాటిని ప్రారంభించుకోవడం శుభసూచకమన్నారు. భవిష్యత్తులో పక్కా గృహాలు లేని వారందరికీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యతను కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. దీనికోసం ప్రభుత్వం మూడు సెంట్లు భూమిని ఉచితంగా అందిస్తుందని చెప్పారు. ఆ ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుక అందిస్తుందని ఎస్టీలకు అదనంగా రూ.75,000 ఇంటి నిర్మాణానికి సమకూరుస్తుందన్నారు. ఇవి కాకుండా పీవ్ట్ లకు లక్ష రూపాయలు అదనంగా చెల్లిస్తుందని చెప్పారు. ప్రభుత్వం అందించే సహకారాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.

## పేదలకు సెంటు స్థలం... జగన్‌కు మాత్రం ప్యాలస్ :ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలో పేదలకు ఇల్లు కోసం సెంటు స్థలం మాత్రమే ఇచ్చారని అది ఎటుకి చాలక లబ్ధిదారులు ఇబ్బందులు పడ్డారని... జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్యాలస్ లమీద ప్యాలెస్ కట్టుకున్నారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. బుధవారం పార్వతీపురం పట్టణ జగన్నాధపురంలో గృహప్రవేశాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 340 మంది పట్టణ పేదలకు ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రకంచమ్మ గుడి సమీపం వద్ద జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇది చాలా శుభదినం చంద్రబాబునాయుడు ఎంతో దూరదృష్టి ఉన్న ముఖ్యమంత్రిని కొనియాడారు. ఎర్ర కంచమ్మ సాక్షిగా ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు వెళు తుందన్నారు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయం మేరకు ప్రతి పేదవానికి కూడు గూడు ఉండాలని లక్షణతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేదల సంతోషంగా ఉంటే జగన్మోహన్ రెడ్డికి నచ్చదు అన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంటే వాటిని ఓర్వలేక ప్రజల సంతోషాన్ని చూడలేక బురదజల్లే ప్రయత్నం జగన్మోహన్‌రెడ్డి చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. పార్వతీపురం వంటి ప్రాంతాలకు వైద్య కళాశాల తీసుకురావాలని చంద్రబాబునాయుడు ప్రయత్నిస్తుంటే దానిని అడ్డుకునే ప్రయత్నం జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు ఈ సందర్భంగా ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు పత్రాలు కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, సబ్ కలెక్టర్ వైశాలితో కలిసి అందజేశారు.

## రంపచోడవరంలో సామూహిక గృహ ప్రవేశాల పండుగ

● లబ్ధిదారులకు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి



రంపచోడవరం (చైతన్యరథం): స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలు మన్యంలో నెరవేరుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. మండలంలోని చిన్న గెద్దాడ గ్రామంలో బుధవారం PM - JANMAN గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఐటీడీఏ పథకనిర్వహణాధికారి బచ్చు స్మరణ్ రాజ్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పేదలకు సొంత ఇల్లు ఉండాలన్నది దివంగత ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు ఆశయమని, దానిని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు దూర దృష్టితో కేవలం 17 నెలల పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 3లక్షలు గృహాలు పేదలకు మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. రంపచోడవరం నియోజకవర్గం వ్యాప్తంగా PM JANMAN పథకంలో 5545 మంజూరు అయినాయి. అలాగే గ్రామీణ పథకంలో 4114 మంజురు కాగా ప్రస్తుతం నియోజకవర్గం వ్యాప్తంగా 3344 గృహాలకు సామూహిక గృహ ప్రవేశాలు చేసినట్లు తెలిపారు. అలాగే లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం( రూ:1.50లక్షలు) వాటా కేంద్రం ప్రభుత్వం 60 శాతం (రూ:2.50లక్షలు) వాటాతో నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రతీ లబ్దిదారునికి బిల్లులు చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూస్తుందని తెలిపారు. గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేదల ఇల్లు విషయంలో ఇసుక కొరత సృష్టించి పేదలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ప్రస్తుత కూటమి సర్కార్ సామూహిక గృహ ప్రవేశాలు చేపట్టి పేదలకు చాలా మంచి చేసిందని పేర్కొన్నారు. నూతన గృహాల్లో సుఖసంతోషాలుతో ఉండాలని ఆకాంక్షించారు. లబ్దిదారులకు స్వీట్లు, దేవుని చిత్రపటాలు అందజేశారు.

## విశాఖలో ఘనంగా ఏక్తా రన్... పాల్గొన్న నాయకులు



విశాఖపట్నం (చైతన్యరథం): సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంత్యుత్సవాల్లో భాగంగా విశాఖ నగరంలో ఏక్తా రన్ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఎంపీ శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏక్తా రన్లో విద్యార్థులు, నగరవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగం : బండారు




కొత్తపేట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పండుగ వాతావరణంలో కొత్తపేట కాపు కళ్యాణ మండపం నందు మండల, క్లస్టర్,యూనిట్ ఇన్చార్జ్,గ్రామ మరియు బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముందుగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మండల, క్లస్టర్,యూనిట్ ఇన్చార్జ్లు, గ్రామ మరియు బూత్ కమిటీల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు నాయకులకు పార్టీలో సముచిత స్థానం కల్పించడంలో తెలుగుదేశం ముందుంటుందని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి బలమని వారే నిజమైన సైనికులన్నారు.

# పేదల సొంత ఇంటికల నెరవేరుతోంది : ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): పేద మధ్య తరగతి ప్రజల సొంత ఇంటికల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. క్వారీ ప్రాంతంలోని 46వ డివిజన్ రామదాసు పేటలో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో పూర్తి చేసిన గృహానికి బుధవారం గృహ ప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కమిషనర్ రాహుల్ మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 17నెలల్లో అర్బన్లో రూ.14.95 కోట్ల వ్యయంతో 3097 గృహాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందచేస్తున్నామని చెప్పారు. గతంలో ఈ గృహాలకు రూ.1.80 లక్షలు ఇచ్చేవారని, కూటమి ప్రభుత్వం మరో రూ.50 వేలు అదనంగా ఇస్తూ గృహ నిర్మాణానికి 20 టన్నుల ఇసుక ఉచితంగా అందచేస్తోందని చెప్పారు. తమ ప్రభుత్వం షరతులు లేని సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని ఆయన చెప్పారు. గత వైసీపీ పాలకులు ఇళ్ళ స్థలాల పేరుతో ప్రజలను మభ్యపెట్టారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. వైసీపీ చట్టబద్ధతలేని ఆ పట్టాలకు చట్టబద్ధత కల్పించి లబ్ధిదారులకు త్వరలో అందచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పేదలకు రెండు సెంట్ల చొప్పున ఇళ్ళ స్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు త్వరలో వెలుగుబందలో పట్టాలు ఇవ్వడానికి ఉన్న అడ్డంకులు తొలగించి చట్టబద్ధత కల్పించి లబ్ధిదారులకు అందచేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హామీ ఇచ్చారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం నేడు మూడు లక్షలకు పైగా గృహాలు లబ్ధిదారులకు అందచేస్తోందని చెప్పారు. అర్బన్లో రెండు సెంట్లు, రూరల్ ప్రాంతంలో మూడు సెంట్ల స్థలం లబ్ధిదారులకు ఇస్తారని ఆయన తెలిపారు. అలాగే నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆధ్వర్యంలో సామూహిక గృహప్రవేశాలు

చింతలపూడి (చైతన్యరథం): శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో సామూహిక గృహప్రవేశాల కార్యక్రమానికి చింతలపూడి మండలం మల్లాయగూడెంలో శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తయిన 3 లక్షల పేదల గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం కడప జిల్లా రాయచోటిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లాంచనంగా ప్రారంభించగా, బుధవారం శాసనసభ్యులు చింతలపూడి నియోజకవర్గంలో ప్రారంభించి లబ్ధిదారులకు నూతన వస్త్రాలు మిఠాయిలు బహుకరించి ఆశీర్వదించారు. ప్రతి పేదవాడి సొంత ఇంటికల సాకారం చేయడమే తమ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రోషన్ కుమార్ పేర్కొన్నారు. సొంత ఇంటి కల సాకారం అవ్వడం మరియు శాసన సభ్యుల వారి చేతుల మీదుల అందుకోవడం చాలా ఆనందాన్నిచ్చింది అని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదల కల

**•సాముహిక గృహ ప్రవేశ కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



కాకినాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో పేద వర్గాల సొంతకల నెరవేరబోతుందని, ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల నెరవేర్చాలనే ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక 10, 12 డివిజన్ పరలోవపేట పూలే పాకలు, దుమ్ములపేట తారకరామ నగర్ నందు పీఎంఏవై పథకం ద్వారా గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులు చేత శాసనసభ్యులు వనమాడి కొండబాబు సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించి అనంతరం గృహ లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అందజేశారు. శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్, కర్రి పద్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే గృహ నిర్మాణానికి మొదలుపెట్టి నేడు రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహాలు పూర్తి చేసి గృహప్రవేశాల మహోత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుంది, గత వైసిపి ప్రభుత్వం గృహ రుణాలను అందించకుండా 920 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టిందని, గత వైసిపి ప్రభుత్వం పేదల సొంత ఇంటి కళను శాశం వేస్తే నేడు కూటమి ప్రభుత్వం పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చి ప్రతి కుటుంబం సంతోషంతో జీవించడానికి అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో దోచుకున్నారని, నేడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కరి సొంతింటి కల నెరవేర్చనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ పీడీఎన్వీవీ సత్యనారాయణ, డీఈ సత్యనారాయణ రెడ్డి, ఈఈవై శ్రీనివాస్, ఏఈ సోమిరెడ్డి, సురేష్ కుమార్, స్థానిక నాయకులు తుమ్మల సునీత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంత ఇంటి కలను నిజం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**•ప్రత్తిపాడులో లబ్ధిదారులచే గృహప్రవేశాలు చేయించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**




ప్రత్తిపాడు (చైతన్యరథం): పేద ప్రజల సొంత ఇంటి కలను నిజం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం మూడు లక్షల ఇండ్లు పంపిణీ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించింది. కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడులో ఎమ్మెల్యే సత్యప్రభ ఒక కుటుంబం గృహప్రవేశ వేడుకలో పాల్గొని, రిబ్బన్ కట్ చేసి, లబ్ధిదారులకు నూతన గృహాల తాళాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ... ప్రతి పేదవాడికీ సొంత ఇంటి కల ఉంటుందని, ఆ కలను సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని తెలిపారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, ఆర్థిక స్థిరత్వం అనే ప్రధాన లక్ష్యాలతో కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. "2019 నుండి 2024 వరకూ అధికారం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇండ్లు పేరిట అవినీతికి పాల్పడిందన్నారు. 2014లో టిడిపి ప్రభుత్వం నిర్మించిన ఇండ్లు సైతం పేదలకు ఇవ్వకుండా, ఎన్నో ఇబ్బందులు కలిగించింది అన్నారు. కూటమి ప్రభుత్వం పారదర్శకతతో, నిస్వార్థ సేవ ధోరణితో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 56 మందికి 39 ఎకరాల పంపిణీ

**• పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



గోకవరం (చైతన్యరథం): గోకవరం మండలం గంగంపాలెం గ్రామంలో 40 సంవత్సరాలుగా కొండపోడు, సీలింగ్ భూమి వ్యవసాయం చేసుకుంటున్న పేద రైతులకు భూమి హక్కు కల్పించే విధంగా పట్టాదారులు పాస్ పుస్తకాలు దాదాపు 39 ఎకరాలను 56 మందికి పంపిణీ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బుధవారం నిర్వహించారు. లబ్ధిదారులకు నేరుగా పాస్ పుస్తకాలు అందజేసిన ఆయన... సుదీర్ఘ వీక్షణకు తెర దించామని, లబ్ధిదారులకు భూమి పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఠాగూర్ పాలెం, గంగంపాలెం గ్రామంలో తాగునీటి సమస్యపై అధికారులతో మాట్లాడి ఈ సమస్యను వారం రోజుల్లోనే పరిష్కరించాలని పరిష్కార మార్గం కూడా తెలియజేశారు. అనంతరం గ్రామంలో వాళ్ళు సమస్యలను గ్రామ నాయకులు సలాపు నల మహారాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించే దిశగా ప్రణాళికలు రూపొందించారు. గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి నిధులు తీసుకొస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం, పుష్కర ప్రాజెక్టు చైర్మన్ లు ఉంగరాల రాము, అడబాల భాస్కరరావు, ఎస్వీఎస్ అప్పల రాజు, మండల టీడీపీ అధ్యక్షులు పిల్ల చంటిబాబు, సర్పంచ్ దొడ్డి వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, పాలూరి బోసు బాబు, గునిపే భరత్, సుంకవిల్లి రాజు, ఎస్ బాబు, మలిరెడ్డి సిరి, బదిరెడ్డి బాబి, గళ్ళ రాము, మండిగ గంగాధర్, నాగ వెంకటపతి, బొట్ట రామకృష్ణ, ఎమ్మార్వో, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురంలో ప్రమాణస్వీకారాల పండుగ



అమలాపురం (చైతన్యరథం): ఉప్పలగుప్తంలో తెలుగుదేశం పార్టీకి చెందిన వివిధ స్థాయిలలో ఉన్న పదవులకు ప్రమాణస్వీకారాలు అంగరంగవైభవంగా జరిపించారు నియోజకవర్గ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు. ఉప్పలగుప్తం మండల తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం గొల్లవిల్లి కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా జరిగింది. అన్ని కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించిన ఆనందరావు... పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలని, స్థానిక ఎన్నికలలో పార్టీ విజయానికి కృషి చేసేలా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో వచ్చే విష ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే సూచించారు.

## శ్రీరామిరెడ్డి మరణం బాధాకరం : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): నమ్మిన వారి కోసం కడవరకు పోరాడే మనస్తత్వం ఉన్న శ్రీరామ్‌రెడ్డి మృతి తనను తీవ్రంగా బాధించిందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఉయ్యూరు శ్రీరామ్ రెడ్డి(94) మంగళవారం రాత్రి మృతిచెందగా, బుధవారం ఉదయం వీరపనేనిగూడెం గ్రామానికి చేరుకుని శ్రీరామ్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించిన యార్లగడ్డ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ రెడ్డితో తన గల అనుబంధాన్ని యార్లగడ్డ గుర్తు చేసుకున్నారు. శ్రీరామ్ రెడ్డి 2017 నుంచి తన వెంటే నడుస్తున్నారని యార్లగడ్డ తెలిపారు. పాలకేంద్ర అధ్యక్షుడుగా పనిచేస్తున్న శ్రీరామ్‌రెడ్డి పదవి పోయినా బాధపడకుండా తనను ఎమ్మెల్యేగా చూడాలన్న ఏకైక లక్ష్యంతో తనతోపాటు పార్టీ మారారని యార్లగడ్డ పేర్కొన్నారు. గత 60 ఏళ్లుగా రాజకీయాల్లో చురుగ్గా ఉన్న ఆయన 92 ఏళ్ళ వయసులో తన కోసం పార్టీ మారి గత ఎన్నికల్లో తన గెలుపు కోసం కష్టపడి పని చేసిన శ్రీరామ్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. శ్రీరామ్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన యార్లగడ్డ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, నాదెండ్ల మోహన్, వెంకటకృష్ణ, టీడీపీ నాయకులు కాగితాల నాగరాజు, బసంత్, షేక్ అమీర్, పుల్లారెడ్డి, నరేంద్రారెడ్డి పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి అస్తి బలమైన కార్యకర్తలే

**•గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో రెండో వారం "కార్యకర్తలతో ముఖాముఖి" కార్యక్రమం**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి "కార్యకర్తలతో ముఖాముఖి" కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలు ఎమ్మెల్యే గళ్ళా మాధవి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అనేది తెలుగుదేశం పార్టీకి ఎప్పటి నుంచి కంచుకోట. ఈ కంచుకోట బలంగా నిలవడానికి కారణం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. కార్యకర్తలతో నిరంతరం సంబంధం కొనసాగిస్తూ, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం పార్టీ బలపడే మార్గం అని తాను నమ్ముతున్నానని, అందుకే ప్రతి బుధవారం ఈ 'కార్యకర్తలతో ముఖాముఖి' కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తూ ఉన్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గత వారంలో కార్యకర్తలు సూచించిన సమస్యలను, సలహాలను సమీక్షించి చాలా అంశాలను ఇప్పటికే పరిష్కరించినట్లు తెలిపారు. ఈ వారం కూడా కార్యకర్తల నుండి వచ్చిన కొత్త సూచనలను త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యకర్తలే పార్టీకి ప్రాణం. వారితో సమీపంగా ఉండి ప్రతి సమస్యపై స్పందించడమే మా ధ్యేయం. అందరి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతుంది" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. అదే విధంగా గురువారం తెలుగుదేశంపార్టీ కమిటీల ప్రమాణ స్వీకారం జరగనున్న సందర్భంగా, డివిజన్ ప్రెసిడెంట్లు మరియు కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నూతన గృహాలను పంపిణీ చేసిన జీవీ



వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గం, నూజెండ్ల మండలం గురువనాయుడుపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన గృహాల పంపిణీ ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన తన చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు నూతన గృహాలను, సంబంధిత పత్రాలను అందజేశారు. గృహ నిర్మాణ సంస్థ ద్వారా నిర్మించిన ఇళ్లను అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అధికారులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు కట్టుకునే వారికి రూ.2.50 లక్షల ఆర్థిక సాయం : బోడే ప్రసాద్



పెనమలూరు (చైతన్యరథం): ప్రభుత్వం ద్వారా ఇళ్లు కట్టుకునేవారికి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 2,50,000 రూపాయల ఆర్థిక చేయూత కల్పిస్తున్నామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. నియోజకవర్గం ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో 32 మంది లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా, పూర్తి అయిన ఇళ్ల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, లబ్ధిదారులకు నూతన వస్త్రాలను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి చేస్తూ, సంక్షేమాన్ని అందిస్తూ ప్రజలందరికీ ఇళ్లు కార్యక్రమం ద్వారా సొంత స్థలం ఉండి, ఇంటి నిర్మాణం చేసుకునే వారికి రాష్ట్రంలో 3లక్షల మంది కుటుంబాల ప్రజలకు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా... నేడు పూర్తయిన ఇళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు, రాయచోటి నియోజకవర్గంలో ప్రారంభిస్తూ ఉండగా, పెనమలూరు నియోజకవర్గంలో 1038 మంది గృహ నిర్మాణ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో పూర్తయిన ఇంటి యజమానులకు ధ్రువపత్రాలను అందచేశారు. 2014-19 సమయంలో సామూహిక గృహ సముదాయాలను ప్రారంభించి 90%పూర్తి చేసిన టిడ్కో గృహాలను, 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం విస్మరించిందని, 10% అభివృద్ధి కూడా చేయకపోగా, నాశనం చేసిందని విచారం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమన్వయంతో 2014-19 సమయంలో ఆగిపోయిన నిర్మాణాలను పూర్తి చేస్తూ, ప్రజలందరికీ సంక్షేమం అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, 2026 జూన్ నెలలోపు టిడ్కో గృహాలను ప్రజలకు పూర్తి మౌలిక సదుపాయాలతో అందిస్తామని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మనఃపూర్తిగా కష్టపడి పనిచేసే వారిని ఆదరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో పిఎంఏవై గృహప్రవేశాలు... పాలుపంచుకున్న కూటమి నాయకులు

గుడివాడ (చైతన్యరథం): పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గుడివాడ కూటమి నేతలు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని నాయకులు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుచే రాయచోటిలో 3,00,192 గృహ గృహ ప్రవేశాల ప్రారంభోత్సవ కార్యక్రమం నేపథ్యంలో... గుడివాడ రూరల్ మండలం తట్టివర్రు గ్రామంలో పి ఎం ఏ వై అర్బన్ 1.0 పథకం కింద మత్తె నాగతార నిర్మించుకున్న ఇంటిని కూటమి నాయకుడు బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగ తార దంపతులకు జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు తాంబూలంతో కూడిన నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం పీఎం ఏవై పథకం పదిమంది లబ్ధిదారులకు నూతన గృహ మంజూరు నియామక పత్రాలను నాయకులు అందజేశారు. పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కూటమి పాలనలో పేదలకు న్యాయం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తల త్యాగాలే పార్టీకి ఘనమైన పునాది..! : ఎమ్మెల్యే జూలకంటి

**•చంద్రబాబు విజన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు..!**

**•కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే జూలకంటి**




మాచర్ల (చైతన్యరథం): కార్యకర్తల త్యాగాలతో పునాదులు వేసుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం మానుకొండ కళ్యాణమండపంలో నియోజకవర్గ టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జ్ లు, మండల, గ్రామ పార్టీల కమిటీ సభ్యులతో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే జూలకంటి.. పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ కోసం నాలుగు దశాబ్దాలుగా కష్టపడి సీనియర్ కార్యకర్తలను వేదికపై ఘనంగా సన్మానించారు.అనంతరం కమిటీ సభ్యులతో పదవీ బాధ్యత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. సంస్కరణలతో మూర్తీభవించిన మహనీయులు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ..., సమాన హక్కులు రిజర్వేషన్లు కల్పించిన సంఘసంస్కర్త నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న కార్యకర్తలు, నాయకులు యొక్క త్యాగాలను పార్టీ ఎప్పుడూ మరవదని.., పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సారథ్యంలో అందరికీ సముచిత స్థానం కల్పిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం కొవ్వొత్తి మాదిరిగా చంద్రబాబునాయుడు కరిగిపోతున్నారని, భవిష్యత్తు తరాలకు ఆయన ఒక రోల్ మోడల్ అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ నుంచి రాజధాని, పోలవరం, రాష్ట్రానికి పెట్టుబడుల వరద వంటివి పుట్టుకొచ్చాయని, యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత సీఎం చంద్రబాబుదే: కాగిత



పెడన (చైతన్యరథం): నియోజకవర్గం పెడనటౌన్ 4వ వార్డులో రాజకీయాలకతీతంగా పేదల సొంతింటి కల నెరవేర్చుడం ఎంతో సంతోషంగా ఉందని నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. రాజకీయాలకతీతంగా, కక్షసాధింపులకు తావులేకుండా పేదల సొంతింటి కల నెరవేర్చడమే తమ బాధ్యత అని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్పష్టంచేశారు. ఆంధ్ర రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం ఒకేసారి 3,00,192 గృహ ప్రవేశాలు చేయిస్తున్నారని, అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన–బీఎల్సీ పథకంలో 28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ పథకం కింద మరో 6,866 ఇళ్లను పూర్తి చేసే ఘనత ఈ కూటమి ప్రభుత్వనిదే అని అన్నారు. పేదలకు గూడు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. 2014–19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం వివిధ విభాగాల్లో ఎనిమిది లక్షల ఇళ్లు నిర్మించిందన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే మూడు లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. ఇళ్ల స్థలం ఉన్నవారు కొత్త ఇంటి కోసం ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడొద్దు

## అధికారులకు మంత్రి డాక్టర్ నారాయణ ఆదేశం



నెల్లూరు, (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులపై మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యనందించేలా చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా సిటీ నియోజకవర్గంలో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పొంగూరు నారాయణ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎనిమిదవ డివిజన్లోని స్టోన్ హౌస్ పేటలో ఉన్న ఆర్‌ఎస్‌ఆర్ స్కూల్ తో పాటు, 14వ డివిజన్లోని మల్లెల సంజీవయ్య స్కూల్ ఆధునీకీకరణ పనులపై ఆరా తీశారు. పనులు జరుగుతున్న చోటుకు వెళ్లి పరిశీలించారు. అత్యున్నత ప్రమాణాలతో పాఠశాలల ఆధునికీకరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వి ఆర్ మున్సిపల్ హై స్కూల్ కంటే మెరుగ్గా మౌలిక వసతులు ఉండాలన్నారు.. నాణ్యత ప్రమాణాలలో ఎక్కడా రాజీ పడుద్దని అధికారులను ఆదేశించారు.. తాను తరచుగా ఆకస్మిక తనిఖీలు చేస్తుంటానని.. పనులలో జాప్యం నిర్లక్ష్యం వహించ వద్దన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి, 14 డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ కుమార్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పసుపులేటి మల్లి,టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దర్శిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

దర్శి, చైతన్యరథం): మండలం, కొత్తపల్లి గ్రామం లో 54 మంది ఇంటి యజమానులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ - ప్రధానమంత్రి ఆవాస్ యోజన - 2.0 పథకం క్రింద " పక్కా గృహాల మంజూరు " ఉత్తర్వుల పత్రముల పంపిణీ, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నదర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. స్థానిక నాయకులు, అధికారులు, కల్పన, హౌసింగ్ షాకీర్ బాషా, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ తాండవ కొండలు, పంచాయతీ సెక్రటరీ ఝాన్సీ రాణి, దుర్గ ప్రసాద్, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు,బీజేపీ నాయకులు తిండి నారాయణ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాచపూడి పేతురు, నీటిసంగం అధ్యక్షులు వెంకట రామిరెడ్డి, గొర్రె సుబ్బారెడ్డి, గోవిందరెడ్డి, దర్శి పట్టణ పార్టీ అధ్యక్షులు చిన్నా, కొత్తపల్లి గ్రామ టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# మల్లికార్జునపురానికి మహర్దశ

## సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడి

సర్వేపల్లి, (చైతన్యరథం): తాను ఒకప్పుడు దత్తత తీసుకున్న మల్లికార్జునపురం అభివృద్ధి బాధ్యతలను ఇప్పుడు సెయిల్ కంపెనీ చేపట్టడం ఆనందదాయకమని సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. తోటపల్లి గూడూరు మండలం మల్లికార్జునపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రూ.66 లక్షల నిధులతో నిర్మించిన రెండు మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రారంభించుకున్నామన్నారు. రూ.33 లక్షలతో పంచాయతీ కార్యాలయాన్ని నిర్మించుకోబోతున్నాం రూ.35 లక్షలతో మంజూరైన విలేజ్ హెల్త్ క్లినిక్ పనులను కూడా త్వరలోనే ప్రారంభించుకుంటాం280 గిరిజన కుటుంబాలకు సెయిల్ కంపెనీ దుస్తులతో పాటు హెల్త్ కిట్లు అందజేసింది. ఆ కిట్లలో చెప్పులు, బ్రష్, పేస్టు, షాంపులు, హ్యాండ్ వాష్, సబ్బులు తదితర వస్తువులు ఉంటాయి. దత్తతలో భాగంగా మొదట మల్లికార్జునపురంలోని 280 గిరిజన కుటుంబాల కోసం రూ.1.30 కోట్లు ఖర్చుపెట్టబోతున్నారన్నారు. వాటర్ ప్లాంట్లతో పాటు మొదటి విడతలోనే మొత్తం రూ.2 కోట్లు ఖర్చుపెడుతుండటం శుభపరిణామమన్నారు. మొదట పశువుల పెంపకం, కూరగాయల తోటల సాగుపై అవగాహన కల్పించి తోడ్పాటు అందిస్తారని తెలిపారు. ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అవసరమైన సహకారం అందించడంతో పాటు పోషకారం తినే పరిస్థితులు కల్పిస్తారు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి ఆరోగ్యంగా ఉండేలా కృషి చేస్తారని వెల్లడించారు. పంచాయతీ పరిధిలో మరో రూ.53 లక్షల విలువైన 180 సోలార్ వీధిలైట్లు ఏర్పాటు చేస్తారన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న గిరిజన కుటుంబాలను ఆదుకునేందుకు కంపెనీ తన వంతు ప్రయత్నం చేయడం చాలా సంతోషకరమని సెయిల్ కంపెనీ డైరెక్టర్లు కుటుంబసభ్యులతో సహా ఈ గ్రామానికి వచ్చి స్థానిక పరిస్థితులను తెలుసుకుని వెళ్లారు. 2014-19 మధ్య తోటపల్లిగూడూరు పోలీసు స్టేషన్ నుంచి సాలిపేట వరకు రోడ్డు విస్తరణకు రూ.17 కోట్లు మంజూరు చేయించామన్నారు. వైసీపీ ప్రభుత్వం రాగానే పనులు చేపట్టకుండా ఆపేశారన్నారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరయ్యాయి గిరిజన కాలనీల్లో వసతుల కల్పనతో పాటు వారి జీవితాల్లో మార్పు తెచ్చేందుకు పామాయిల్ కంపెనీలు తమ వంతు సహకారం అందిస్తున్నాయని తెలిపారు. ముత్తుకూరు, కృష్ణపట్నం మేజర్ పంచాయతీల అభివృద్ధి బాధ్యత అదానీ కృష్ణపట్నం పోర్టు కంపెనీ, అదానీ ఫౌండేషన్ చేపట్టాయని వెల్లడించారు. బ్రహ్మదేవం గిరిజన కాలనీలో మొదట విడతగా రూ.95 లక్షలతో పనులు చేసేందుకు జెమినీ కంపెనీ సన్నాహాలు చేస్తోందన్నారు. సీఎస్ఆర్ నిధులతో వీలైనన్ని అభివృద్ధి పనులు చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నామని వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో మేం ప్రజల కోసం పనిచేస్తుంటే వైసీపీ నాయకులు మాపై నోరుపారేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు తక్కువ, ప్రచారం ఎక్కువ అని కాకాణి చెప్పుకొచ్చాడని ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఒక్కటే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ స్థాయిలో ఉన్నాయనేది చెబుతుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ రూ.2 వేలకు మించి పింఛన్ ఇవ్వడం లేదని గుర్తు చేశారు. బీహార్ రూ.400, కర్ణాటకలో రూ.600, తమిళనాడులో రూ.1000, తెలంగాణలో రూ2000 ఇస్తున్నారని తెలిపారు. రూ.4 వేలు ఇస్తున్న మన రాష్ట్రంలో పింఛన్ల పంపిణీకి ఏటా ప్రభుత్వం రూ.33 వేల కోట్లు ఖర్చుపెడుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రోడ్లపై గుంతలు పూడ్చేందుకు దిక్కు లేదన్నారు. సర్వేపల్లిలో ప్రజలకు చిరకాలంగా గుర్తుండిపోయేలా చేసిన పని ఒక్కటీ లేదు దేగపూడి, బండేపల్లి కాలువ పనులను ఆపేశాడని సోమశిల దక్షిణ కాలువ పనులను అడ్డుకున్నాడని విమర్శించారు. మెగా వాటర్ ప్లాంటును మూలనపెట్టేశాడన్నారు. తిరుమలమ్మపాళెం హైలెవల్ బ్రిడ్జి పనులు మొదలు పెట్టిన తర్వాత ఆపేశాడన్నారు. ఇన్ని పాపాలు మూటగట్టుకున్న కాకాణికి తమ నాయకుడు చంద్రబాబు పేరెత్తే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. 16 నెలలు జైలులో గడిపివచ్చిన జగన్మోహన్ రెడ్డి గొప్ప నాయకుడేనని, తండ్రిని అడ్డుపెట్టుకుని రూ.43 వేల కోట్లు దోచేసిన మహానుభావుడని ఎద్దేవా చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి అంతకు మించి గ్రేట్ లీడరని ఒప్పుకోవాల్సిందని 204 రోజులు కనిపించకుండాపోయి చింతామణిలో కాపురం పెట్టివచ్చాడని వెల్లడించారు. చంద్రబాబును చరిత్ర హీనుడని మాట్లాడిన కాకాణి చరిత్ర చెప్పడానికి సమయం సరిపోదన్నారు.





# సీఎం చంద్రబాబు నిబద్ధతతోనే ముస్లింల అభివృద్ధి

## ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్

నెల్లూరు, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించిందని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025%, 26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో తొంభై కోట్లు విడుదల చేస్తూ, ఇమామ్, మౌజన్‌లకు నెలకు రూ.15,000 చొప్పున గౌరవ వేతనాలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ ఆయన ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం 2024 ఏప్రిల్, మే, జూన్ నెలలతోపాటు 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు గౌరవ వేతనాలు మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో సద్భావన, ఆధ్యాత్మిక, విలువలను నిలబెట్టడానికి కృషి చేస్తున్న రాష్ట్రంలోని వేలాది ఇమామ్‌లు, మౌజన్ లకు ఇది ఎంతో ఉపశమనం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. మైనార్టీలపై చిత్తశుద్ధి చూపిన చంద్రబాబు నాయుడుకు ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలియజేస్తుందని అన్నారు. అలాగే, ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ప్రతి అర్హుడి చేతికి సకాలంలో చేరేలా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటున్నారని, సమాజ అభివృద్ధి కోసం ప్రతి సామాజిక వర్గాన్ని సమానంగా చూసే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు దూర దృష్టి పరిపాలన నైపుణ్యం సమానత్వ నిబద్ధత వల్లే మైనారిటీల అభివృద్ధి జరుగుతుందని మైనారిటీల పథకాలు కొత్త దిశగా సాగుతున్నాయని అన్నారు. మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఇమామ్, మౌజిన్ మన ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు.



# సొంతింటి కల సాకారమే కూటమి లక్ష్యం

## కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వెల్లడి



కదిరి, (చైతన్యరథం): పేదల సొంతింటి కల నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. బుధవారం కదిరి మున్సిపాలిటీ పరిధిలోని కుటగుళ్లలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతో పేదవారికి ఇల్లు నిర్మిస్తామన్నారు. మహిళా సంక్షేమానికి పాటుపడింది, స్వర్గీయ నందమూరి తారక రామారావు, సీఎం చంద్రబాబు నాయుడు అని ఈ విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. సంక్షేమ పథకాలన్నీ మహిళల పేర్లతోనే అందజేస్తున్నామని అన్నారు. మంచి చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. 2004 -2009 మధ్య కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెద్ద ఎత్తున ఇండ్ల నిర్మాణాల్లో అక్రమాలు జరిగాయని ఈ విషయంపై గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథికి ఫిర్యాదు చేశానని కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డదారులలో పేదల సొమ్ములు కాజేసారని హౌసింగ్ స్కీమ్‌లో జరిగిన అవగతవకలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. మీ కష్టం మీరు మోసపోయిన విధానం నాకు తెలుసు తలుపుల మండలంలో కూడా పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని వాటిపైన కూడా విచారణ చేపడతామన్నారు. పేదోడి పట్టాడు అన్నంలో చేయి పెట్టాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఒళ్ళ దగ్గర పెట్టుకొని పని చేయాలని సూచించారు. గతంలో పేదల ఇండ్ల నిర్మాణంలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని వారికీ తెలియకుండా వారి పేరు మీద బిల్లులు చేసుకుని కాజేశారు అన్నారు. మోసం చేయాలని చూస్తే ప్రజలు తిరగబడండి ఎవరైనా అక్రమాలకు పాల్పడిన ఇబ్బందులకు గురిచేసిన ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.

# అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ లక్ష్యం

## మడకశిర మండల పార్టీ నేతలతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వ్యాఖ్య



మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ బలోపేతం, అభివృద్ధి - సంక్షేమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేయాలని మండలపార్టీ నాయకులు, కార్యకర్తలకు స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు రాజు దిశానిర్దేశం చేశారు. మడకశిరలోని తమ క్యాంపు కార్యాలయంలో గుడిబండ మండలంలోని కరికేర గ్రామం పంచాయతీ మరియు మడకశిర మండలంలోని సి.కొడిగేపల్లి గ్రామ పంచాయతీలకు సంబంధించిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోని పలు సమస్యలపై ఎమ్మెల్యే చర్చించారు. గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని నేతలకు సూచించారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. తెలుగుదేశంపార్టీకి కార్యకర్తలే అధినేతలు అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ దేశంలో కార్యకర్తలు నడిపించే ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీ అని, ఆ పార్టీకి కార్యకర్తగా నిలవడం ఒక అదృష్టమని పేర్కొన్నారు.

# పేదలకు సొంతింటి కలను దూరం చేసిన దుర్మార్గుడు జగన్!

## ధ్వజమెత్తిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



గిద్దలూరు, (చైతన్యరథం): పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడు, గిద్దలూరు శాసనసభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజానగర్, ఎన్టీఆర్ కాలనీలో కాకర్ల లక్ష్మిదేవి గారు నూతనంగా నిర్మించుకున్న ఎన్టీఆర్ గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అందజేయడం సంతోషకరమన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో 7190 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ గృహాలు మంజూరు అయ్యాయని, గిద్దలూరు పట్టణంలో 114 మందికి మంజూరు అయ్యాయన్నారు. గృహాలు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందచేశారు. ప్రతీ ఒక్కరూ ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరారు. రానున్న మూడున్నర ఏళ్లలో రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి కూటమి ప్రభుత్వం ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారని తెలిపారు. వైసిపి పాలనలో పేదల ఇంటి కలను నిర్వీర్యం చేశారని, 4.73 లక్షల ఇల్లు రద్దుచేసి పేదలకు అన్యాయం చేశారని విమర్శించారు. 2.73 లక్షల మంది పేద లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకుంటే నాటి వైసీపీ ప్రభుత్వం బిల్లులు చెల్లించక ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీల నోట్లో మట్టి కొట్టారని దుయ్యబట్టారు. పేదలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ మరోవైపు అభివృద్ధిలో ముందుకు వెళుతుందని, నివేశిత స్థలం లేని లబ్ధిదారులకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ప్రభుత్వం ఇస్తుందని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, హౌసింగ్ డీఈ ఖధీర్ బాషా, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్, పట్టణ కౌన్సిలర్లు లోక్కు రమేష్, బిల్లా రమేష్, పట్టణ నాయకులు, అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తల కష్టం తెలిసిన పార్టీ తెలుగుదేశం

## పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): నూతనంగా వివిధ స్థాయిలలో పదవులు పొందిన నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా టీడీపీ జెండా ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పదవులు పొందిన నాయకులకు శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవులు పొందిన ప్రతి ఒక్కరూ పార్టీ కోసం బాధ్యతగా పని చేయాలని, కష్టపడ్డ కార్యకర్తలకు ఎల్లవేళలా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజనప్ప గారితో పాటు నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కోవూరు లోని రుక్మిణి కళ్యాణ మండపంలో కొత్తగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ గ్రామ, మండల కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌తో కలిసి పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి



25 మంది లబ్దిదారులకు రూ. 16,05,862ల చెక్కులు పంపిణీ చేసిన ప్రకాశం జిల్లా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి




ఎమ్మెల్యే పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జిల ప్రమాణస్వీకారం, హిందూపురం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మూడు మండలాల కన్వీనర్లు, తెలుగుదేశం సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరుస పేలుళ్లకు ఉగ్రమూకల భారీ కుట్ర

ఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో తవ్వే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వీరిలో టార్గెట్ లిస్ట్లో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్ వంటి ఇతర ప్రముఖ కట్టడాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందుకోసం భారీగా బాంబులను కూడా తయారుచేస్తున్నట్లు పేర్కొన్నాయి. ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతోంది. ఇందులోభాగంగానే పలువురు అనుమానితులు, నిందితులను విచారించి వారి నుంచి కూపీ లాగుతున్నారు. పేలుడుకు కారణమైన వైద్యుల టెర్రర్ మాడ్యూల్ వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఢిల్లీలో వరుస పేలుళ్ల కోసం ఉగ్రవాదులు జనవరి నుంచి పథక రచన చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం. ఈ టెర్రర్ మాడ్యూల్ అత్యంత శక్తిమంతమైన 200 ఐఈడీలను సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీలోని ఎర్రకోట, ఇండియా గేట్, కానిస్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం సహా దేశవ్యాప్తంగా పలు రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్ వద్ద పేలుళ్లకు పాల్పడాలని వీరు కుట్ర పన్నుతున్నట్లు తెలిపాయి. ఈ టెర్రర్ మాడ్యూల్పై ఇటీవల జమ్మూకశ్మీర్, హరియానా ఉత్తరప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక, ఢిల్లీలో పేలుడు జరిగిన ప్రాంతం నుంచి 40 నమూనాలను ఫోరెన్సిక్ అధికారులు సేకరించారు. ఇందులో కూడా అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లతో పాటు అత్యంత శక్తిమంతమైన మరో పేలుడు పదార్థం కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఢిల్లీ పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. జమ్మూకశ్మీర్, ఢిల్లీ, హర్యానా పోలీసుల నుంచి కేసు డైరీలను తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతోంది. నిందితుల కార్యకలాపాలు, వారికి అందిన ఆర్థిక సహకారం గురించి ఆరా తీస్తోంది. బుధవారం సాయంత్రం ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ ఎన్ఐఏ డీజీతో కీలక భేటీ నిర్వహించనున్నారు.

## కూపీలాగుతున్న దర్యాప్తు బృందం



# కుట్రదారులను వదిలిపెట్టం

### ఎర్రకోట పేలుడు బాధితులకు ప్రధాని నరేంద్ర మోదీ పరామర్శ



ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో చోటుచేసుకున్న కారు పేలుడు ఘటనలో గాయపడిన వారిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. భూటాన్ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న వెంటనే నేరుగా ఎల్ఎన్ జేపీ ఆస్పత్రికి వెళ్లారు. గాయపడిన వారితో మాట్లాడి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. క్షతగాత్రుల పరిస్థితిని అక్కడి వైద్యులు ఆయనకు వివరించారు. బాధితులను పరామర్శించిన దృశ్యాలను ప్రధాని మోదీ ఎక్స్లో పోస్ట్ చేస్తూ, "దాడి వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెడతాం" అని హామీ ఇచ్చారు. కాసేపట్లో ప్రధాని ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. బాంబు దాడి కుట్రదారులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని భూటాన్ పర్యటన సందర్భంగానూ ప్రధాని మోదీ హెచ్చరించిన విషయం తెలిసిందే. కేంద్ర సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని, దాడికి కారణాలను అధికారులు త్వరలో వెల్లడిస్తారని తెలిపారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు.

# ఎర్రకోట పేలుళ్లలో అల్-ఫలాహ్ డాక్టర్ ఆచూకీ గల్లంతు

ఎర్రకోట పేలుడు ఘటన తర్వాత హర్యానాలో ఫరీదాబాద్లోని అల్-ఫలాహ్ యూనివర్సిటీ వార్తల్లో నిలిచింది. ఇప్పుడు ఆ విద్యాసంస్థకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ నిసార్ ఉల్ హసన్ కనిపించకుండాపోయాడు. గతంలో అతడిపై ఉగ్ర ఆరోపణలు ఉండటం గమనార్హం. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఢిల్లీ పేలుడు తర్వాత అల్-ఫలాహ్ యూనివర్సిటీలో దర్యాప్తు అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. పలువురిని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ విద్యాసంస్థలో నిసార్ పనిచేస్తున్నట్లు గుర్తించారని తెలుస్తోంది. 2023లో అతడిని లెఫ్టినెంట్ గవర్నర్ ఉద్యోగం నుంచి తొలగించారు. అప్పుడు అతడు కాశ్మీర్లోని ఎస్ఎంహెచ్ఎస్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసేవాడు. ఉగ్రముఠాలతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో ఆర్టికల్ 311 కింద ఉద్యోగం నుంచి తీసేశారు. భద్రతకు సంబంధించిన కేసుల్లో శాఖాపరమైన విచారణ లేకుండానే సదరు ఉద్యోగిని విధుల నుంచి తప్పించేందుకు ప్రభుత్వానికి వీలు ఉంటుంది. ఆ తర్వాత అతడికి యూనివర్సిటీలో మెడిసిన్ విభాగంలో ప్రొఫెసర్గా ఉద్యోగం లభించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇక నవంబర్ 10వ తేదీ పేలుడు తర్వాత అతడు కనిపించకుండా పోయాడని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం అతడి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

ఇదిలా ఉంటే. అల్-ఫలాహ్ విశ్వవిద్యాలయం చుట్టూ వినిపిస్తోన్న కథనాల వేళ ఆ విద్యాసంస్థ స్పందించింది. "మా సంస్థలో విద్యనభ్యసించి, పట్టభద్రులైన వారు భారత్, విదేశాల్లో ప్రముఖ ఆసుపత్రులు, సంస్థల్లో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న దురదృష్టకర పరిణామాలు మమ్మల్ని బాధించాయి. వాటిని మేం ఖండిస్తున్నాం. యూనివర్సిటీ ప్రతిష్ఠను దెబ్బతీసేలా కొన్ని ఆన్లైన్ సంస్థలు నిరాధార కథనాలు వ్యాప్తి చేయడంపై ఆందోళన చెందుతున్నాం." అని ఒక ప్రకటనలో పేర్కొంది.

### వార్తల్లో నిలిచిన అలఫలాహ్ యూనివర్సిటీ




# ఉల్లి రైతు కంట రక్తకన్నీరు

### కేజీ ఒక రూపాయికి పడిపోయిన ధర



ఉల్లి ధరలు, రైతులను కన్నీరు పెట్టిస్తున్నాయి. ఇప్పటికే పాత ఉల్లి నిల్వలు ఉండగా, ఇప్పుడు కొత్త పంట మార్కెట్లోకి రావడంతో వాటి ధరలు భారీగా పడిపోయాయి. దీంతో మధ్యప్రదేశ్లోని ఉల్లి రైతులు పెద్ద మొత్తంలో నష్టాల్ని చవిచూడాల్సి వస్తోంది. అక్కడ ఉల్లి ధర కేజీ రూ.1కు పతనమైంది. మధ్యప్రదేశ్లోని మాల్వా ప్రాంతంలో మంగళవారం కిలో ఉల్లి ధర రూ.2గా ఉంది. బుధవారం మందార్లో దాని ధర రూ.1కి పడిపోయింది. దీంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. కొత్త, పాత ఉల్లిపాయల నిల్వలు ఒకేసారి మార్కెట్లోకి వచ్చిన నేపథ్యంలోనే మాల్వాతో సహా పలు ప్రాంతాల్లో ఉల్లిపాయల ధరలు పడిపోయినట్లు తెలుస్తోంది. దాదాపు ఆరు నెలలుగా తమ ఉత్పత్తులను నిల్వ చేసినప్పటికీ, సరైన ధర లభించడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ క్రమంలోనే ఉల్లి, వెల్లుల్లికి కనీస మద్దతు ధర ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రత్లాం వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ ఉల్లి ధర కేవలం రూ.600గా ఉంది. మొహఫ్‌లాపాలి అనే రైతు మాట్లాడుతూ, 30 క్వింటాళ్ల ఉల్లిపాయలను మార్కెట్కు తరలించేందుకు తాను రూ.2వేలు చెల్లించినట్లు తెలిపారు. అయితే మార్కెట్లో అమ్మగా క్వింటాల్కు రూ.250లే వచ్చాయన్నారు. ఇది తనకు నష్టాన్ని తీసుకొచ్చిందని వాపోయారు. నగ్రా గ్రామానికి చెందిన రైతులు మాట్లాడుతూ ఏప్రిల్లో తమ ఉల్లి పంటకు మంచి ధరలు లభించాయన్నారు. ఇప్పుడు చాలా నష్టపోయామన్నారు. ఉల్లి, వెల్లుల్లి ధరలు తగ్గడంపై వ్యాపారులైన నీలేషన్ బాప్నా, దినేశ్ జాదవ్ మాట్లాడుతూ ఈ ఏడాది ఉల్లి ఉత్పత్తి ఎక్కువగా ఉంది. అధిక ధరల కోసం రైతులు తమ పంటను నిల్వ చేసుకున్నారు. ఈ క్రమంలోనే కొత్త పంట కూడా రావడం ప్రారంభమైంది. దీంతో పాత ఉల్లి ధర పడిపోయింది అని తెలిపారు.

# ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపు

### అప్రమత్తమయిన విమానాశ్రయాలు

దేశవ్యాప్తంగా పలు ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. బుధవారం గురుగ్రామ్లోని ఇండిగో ప్రధాన కార్యాలయానికి దుండగులు బాంబు బెదిరింపు మెయిళ్లు పంపారు. అందులో ఢిల్లీ, కోల్కతా, తిరువనంతపురం నుంచి నడుస్తున్న పలు విమానాల్లో బాంబు అమర్చినట్లు బెదిరింపులు వచ్చాయి. వెంటనే అప్రమత్తమైన ఎయిర్లైన్స్ అధికారులు ఆయా విమానాశ్రయాల అధికారులను అలర్ట్ చేశారు. 186 మంది ప్రయాణికులతో కోల్కతా నుంచి ముంబయికి వెళ్లనున్న ఇండిగో విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరింపు రావడంతో ప్రయాణికులను కిందకు దించేసి, విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఢిల్లీ, తిరువనంతపురం విమానాశ్రయాల్లో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్లు తెలుస్తోంది. బాంబు స్క్వాడ్ బృందాలతో ఇండిగో విమానాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టామన్నారు. తాజాగా దేశరాజధానిలో పేలుడు సంభవించడంతో ఢిల్లీ విమానాశ్రయంలో భారీ భద్రతను ఏర్పాటు చేసినట్లు ఎయిర్పోర్టు అధికారులు పేర్కొన్నారు. బెదిరింపు మెయిళ్లు పంపిన వారిని గుర్తించడానికి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.



# ట్రంప్ ఓపీటీ షాక్!

- భారతీయ విద్యార్థులకు తప్పని ఇబ్బందులు
- కొత్త ప్రతిపాదనలతో మరిన్ని అవస్థలు

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి విదేశీ విద్యార్థుల రాకను కఠినతరం చేస్తున్నారు. సోషల్ వెట్టింగ్ అంటూ పలు విధానాలతో అమెరికా కలను గందరగోళంలో పడేస్తున్నారు. ఈ క్రమంలో యూఎస్ డిపార్ట్మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ సరికొత్త ప్రతిపాదన చేసింది. ఆ నిబంధన వల్ల అంతర్జాతీయ విద్యార్థులకు ఉన్న ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్‌పై పరిమితులు విధించేలా లేక పూర్తిగా రద్దుచేసే అవకాశముంది. ఆ రూల్ ఫెడరల్ రెగ్యులేటరీ అజెండాలో లిస్ట్ అయింది. 2025 చివర్లో లేక 2026 ప్రారంభంలో దానిని అమలు చేయొచ్చని తెలుస్తోంది. బీటెక్‌తోపాటు తత్సమాన విద్యార్హతల అండర్ గ్రాడ్యుయేషన్ ఇక్కడ పూర్తి చేసి, ఎఫ్-1 వీసా పొందినవారు స్టెమ్ కోర్సుల్లో (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితశాస్త్రం) ఎంఎస్ చదివేందుకు అమెరికా వెళ్తుంటారు. వీటిలో ఏదేనీ విభాగంలో పీజీ పూర్తి చేసిన తరువాత ఓపీటీకి దరఖాస్తు చేసుకోవాలి.



ఓపీటీ వచ్చిన అనంతరం తొలి ఏడాది స్టెమ్‌కు సంబంధించిన సంస్థల్లోనే ఉద్యోగం చేయాల్సివచ్చింది. అనంతరం రెండేళ్లపాటు (స్టెమ్‌కు సంబంధించిన సంస్థల్లోనే) అక్కడ పనిచేసే అవకాశం లభిస్తోంది. ఈ సమయంలోనే పలువురు ఉద్యోగావకాశాలు మెరుగుపర్చుకొని హెచ్-1 వీసా సైతం పొందుతున్నారు. ఓపీటీని భారత్‌తో సహ ఇతర దేశాల విద్యార్థులు దుర్వినియోగం చేస్తున్నారని అమెరికాలోని పలు సంస్థలు అభ్యంతరం తెలపటంతో సమస్య మొదలైంది. ఆ నేపథ్యంలో ఓపీటీ ప్రోగ్రాంను రద్దు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. ఒకవేళ.. ఓపీటీ రద్దు విధానం అమలైతే ఆ ప్రభావం విద్యార్థులపై తీవ్రంగా ఉంటుంది. మన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లే అవకాశం తగ్గిపోతుంది. విద్యార్థులతోపాటు అక్కడ యూనివర్సిటీలు నష్టపోయే ప్రమాదం ఉంది. ఇదిలాఉంటే, ట్రంప్ యంత్రాంగం ఇలాంటి ప్రతిపాదనలు చేస్తుంటే.. ఇటీవల ఆయన మాటలు మాత్రం మరోలా ఉన్నాయి. విదేశీ విద్యార్థులు అమెరికాలో చదువుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని అన్నారు. వారు రావడం అమెరికాలోని వ్యాపారాలకు మంచిదేనని వ్యాఖ్యానించారు. దీనివల్ల దేశ ఉన్నత విద్యావ్యవస్థకు మద్దతుగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తంచేయడం గమనార్హం.

# మారుతున్న వాల్‌స్ట్రీట్ స్ట్రాటజీ!

## భారత్‌కు విస్తరిస్తున్న బ్యాక్ ఆఫీస్, టెక్ కార్యకలాపాలు



వలస విధానంలో మార్పులు, హెచ్-1బీ వీసా రుసుమును భారీగాపెంచడం వంటి ట్రంప్ యంత్రాంగం చర్యలతో అమెరికా కంపెనీలు తమ వ్యూహాలను మార్చుకుంటున్నట్టు కనిపిస్తోంది. ముఖ్యంగా వాల్ స్ట్రీట్‌లోని దిగ్గజ కంపెనీలు బ్యాక్ ఆఫీస్, టెక్నాలజీ కార్యకలాపాలను భారత్‌లో విస్తరించడంతోపాటు ఆయా రంగాల్లో వేలాది నిపుణుల కోసం భారత నగరాలపై ఆధారపడుతున్నట్టు సమాచారం. ఇందుకు సంబంధించి భారత్‌లోని మెట్రో నగరాల్లో నియామకాలు ఇటీవల మరింత ఊపందుకున్నట్టు తాజా నివేదిక వెల్లడించింది. జేపీ మోర్గాన్, గోల్డ్‌మెన్ శాక్స్, మోర్గాన్ స్టాన్లీవంటి అమెరికా దిగ్గజ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలు ఇతర దేశాల (అమెరికా బయట)కంటే ఎక్కువ మందిని భారత్‌లోనే నియమించుకుంటున్నట్టు తాజా నివేదిక వెల్లడించింది. బెంగళూరు, హైదరాబాద్, ముంబయి, గురుగ్రామ్ నగరాల్లోని కేంద్రాల్లో ఇటీవల ఎక్కువ మందిని తీసుకుంటున్నాయని తెలిపింది. జేపీ మోర్గాన్ క్రెడిట్ సపోర్టు స్పెషలిస్టులను, గోల్డ్మన్ శాక్స్ గ్రూపు లోన్ అనలిస్టు అసోసియేట్లను, హెడ్జ్ ఫండ్ మిలీనియం మేనేజిమెంట్ రిస్క్ అనలిస్టులను, ప్రైవేట్ ఈక్విటీ సంస్థ కేకేఆర్ అండ్ కో అదనపు సిబ్బందిని నియమించుకుంటున్నాయని బ్లూమ్‌బర్గ్ కథనం పేర్కొంది. వీటితోపాటు మరిన్ని బ్యాంకులు కూడా తమ జీసీసీలను విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తుండగా.. అమెరికాలో పనిచేసేందుకు ఇప్పటికే ఇచ్చిన ఆఫర్ లెటర్లను రద్దు చేసే యోచనలో కొన్ని సంస్థలుండటం గమనార్హం. వాటిని భారత్‌లోని జీసీసీల్లో భర్తీ చేసుకోవచ్చని ఆయా సంస్థలు భావిస్తున్నట్టు తెలిసింది. మరోవైపు, అమెరికాలోని ఆరు అగ్ర బ్యాంకుల జీసీసీల్లో లక్షా యాభై వేలమంది ఉద్యోగులున్నట్లు అంచనా. గోల్డ్‌మెన్ శాక్స్, మోర్గాన్ స్టాన్లీలకు అమెరికా బయట మరే దేశంలో లేనివిధంగా భారత్‌లో ఉద్యోగులున్నారు.

ప్రపంచానికి టెక్ నిపుణులను అందిస్తున్న దేశాల జాబితాలో భారత్ తొలి మూడుస్థానాల్లో ఉంది. చైనా, జపాన్‌లతోపాటు భారత్‌నుంచి భారీగా నిపుణులను అంతర్జాతీయ సంస్థలు నియమించుకుంటాయి. ఇటీవల హెచ్-1బీ వీసాదారుల రుసుము లక్ష డాలర్లకు పెంచడంపై ఆయా సంస్థలు పునరాలోచనలో పడినట్టు తెలుస్తోంది. దీంతో అమెరికాలో కాకుండా విదేశాల్లోనే కార్యకలాపాలను విస్తరించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం.

# అమెరికాకు ప్రతిభావంతుల కొరత

- విదేశీ నిపుణుల అవసరం లేకపోలేదు
- స్వరంమార్చిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా సంస్కరణలపై స్వరం మార్చారు. అమెరికా శ్రామికశక్తిలో కీలక స్థానాలను భర్తీ చేయడానికి ప్రత్యేక నిపుణులైన విదేశీ ఉద్యోగులను నియమించుకోవడం అవసరమేనన్నారు. తమవద్ద అనుకున్న స్థాయిలో ప్రతిభావంతులు లేరని అంగీకరించారు. అయితే అమెరికాకు చెందిన ఉద్యోగులు బయటనుంచి వచ్చే వారి దగ్గర నైపుణ్యాలు నేర్చుకోవాలని సూచించారు. సరైన శిక్షణ లేకుండా తయారీ, రక్షణ రంగాల్లోని ముఖ్యమైన స్థానాల్లో నిరుద్యోగ అమెరికన్లను నియమించుకోలేమన్నారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. జార్జియాలోని రక్షణ రంగానికి చెందిన ఓ ఫ్యాక్టరీనుంచి పెద్ద మొత్తంలో విదేశీ కార్మికులను తొలగించడంవల్ల కొన్ని ముఖ్యమైన ఉత్పత్తుల తయారీలో సంక్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్నట్టు ట్రంప్ ఉదహరించారు. అమెరికన్ కార్మికుల వేతనాలను పెంచడానికి తాను మద్దతిస్తున్నప్పటికీ, దేశంలో పారిశ్రామిక, సాంకేతికరంగాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలంటే విదేశీ ప్రతిభను ఉపయోగించుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దక్షిణ కొరియానుంచి వచ్చిన కార్మికులు బ్యాటరీలను తయారుచేయడంలో చాలా ప్రతిభ కలిగి ఉంటారన్నారు. అటువంటి పరిశ్రమలకు ప్రత్యేక నైపుణ్యం అవసరమని, శిక్షణలేని, దీర్ఘకాలిక నిరుద్యోగ కార్మికులతో ఆ స్థానాలను భర్తీ చేయలేమని స్పష్టం చేశారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తీసుకుంటున్న నిర్ణయాలకు, ప్రస్తుతం మాట్లాడిన మాటలకు ఎంతో వ్యత్యాసం కనిపిస్తోంది. హెచ్1బీ వీసాలపై ట్రంప్ తీసుకుంటున్న కఠిన నిర్ణయాలతో దేశంలో ఆయనపై పెరుగుతున్న వ్యతిరేకత, చట్టసభ్యుల నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు అధ్యక్షుడి వైఖరిలో కొంత మార్పును సూచిస్తున్నాయి.



# సుంకాలు తగ్గించనున్నాం

- భారత ప్రధాని మోదీతో మంచి అనుబంధం
- కీలక వ్యాఖ్యలు చేసిన డొనాల్డ్ ట్రంప్

భారత్‌పై విధించిన ప్రతీకార సుంకాల విషయంలో డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే భారత్‌పై సుంకాలు తగ్గించనున్నామంటూ ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీతో తమకు అద్భుతమైన అనుబంధం ఉందని పునరుద్ఘాటించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ ప్రధాన ఆర్థిక, వ్యూహాత్మక భద్రతా భాగస్వామిగా అభివర్ణించారు. భారత్‌కు అమెరికా రాయబారిగా సెర్జియో గోర్ శ్వేతసౌధంలో ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడారు. ప్రధాని మోదీతో అద్భుతమైన సంబంధముందని, రాయబారిగా సెర్జియో గోర్ ఇరు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి, అమెరికా పరిశ్రమలు, సాంకేతికరంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడానికి, అమెరికన్ ఎనర్జీ ఎగుమతులను పెంచడానికి, భద్రతా సహకారాన్ని విస్తరించడానికి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. 'మేం భారత్‌తో ఒక ఒప్పందం చేసుకుంటున్నాం. ఇది మునుపటి దానికంటే భిన్నమైంది. ప్రస్తుతం వారు మమ్మల్ని ఎక్కువగా ఇష్టపడటం లేదు. కానీ త్వరలో మళ్లీ ఇష్టపడతారు. మేం న్యాయమైన ఒప్పందం సాధించబోతున్నాం' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. భారత్‌పై మొదట 25 శాతం సుంకాలు విధించిన అమెరికా, తర్వాత 50శాతానికి పెంచడం తెలిసిందే.

# అలాగైతేనే స్వదేశానికొస్తా

- ముందు ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరగాలి
- బంగ్లాదేశ్‌కు కండిషన్ పెట్టిన మాజీ ప్రధాని



తాను స్వదేశానికి తిరిగి రావాలంటే బంగ్లాదేశ్లో అందరి భాగస్వామ్యం ఉండేలా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఆ దేశానికి షరతు పెట్టారు. బంగ్లాలో అవామీ లీగ్ పార్టీపై నిషేధం ఎత్తివేత, స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలను నిర్వహించినప్పుడే తాను తిరిగివెళ్తానన్నారు. అటువంటి పరిస్థితులనే అక్కడి ప్రజలు కూడా కోరుకుంటున్నారన్నారు. పీటీఐకి ఇచ్చిన ఈమెయిల్ ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం బంగ్లాలో అధికారంలో ఉన్న యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తీవ్రవాద శక్తులకు అధికారం ఇస్తూ.. భారత్‌తో ఆ దేశ సంబంధాలను ప్రమాదంలో పడేస్తోందని హసీనా ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో బలమైన సంబంధాలు కొనసాగించామని.. యూనస్ తన మూర్ఖత్వంతో వాటిని బలహీనపరుస్తున్నారన్నారు. కష్ట సమయంలో ఆశ్రయం కల్పించినందుకు మోదీ ప్రభుత్వానికి, భారత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తాను అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనలను పరిష్కరించడంలో తమ ప్రభుత్వం విఫలమయ్యిందని.. అటువంటి భయంకరమైన ఘటనల నుంచి పాఠాలు నేర్చుకున్నానన్నారు. కానీ ఆ సమయంలో విద్యార్థి నాయకులు కూడా బాధ్యత తీసుకొని ఉండాల్సిందని అభిప్రాయం వ్యక్తంచేశారు.

తనపై నమోదైన కేసుల విషయంలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో విచారణకు హాజరవడానికి తాను సిద్ధంగా ఉన్నానని షేక్ హసీనా తెలిపారు. యూనస్ ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను హసీనా ఖండించారు. అవన్నీ రాజకీయంగా తనను బలహీనపరచడానికి చేసిన కుట్రగా పేర్కొన్నారు. విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠంనుంచి దిగిపోయిన షేక్ హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటినుంచి ఆమె ఢిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు. అప్పుడప్పుడు సోషల్ మీడియా వేదికగా పలు జాతీయ మీడియాలకు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు.

# భారత్‌తో సిరీస్ కఠిన సవాల్..

దక్షిణాఫ్రికా జట్టు ప్రస్తుతం భారత పర్యటనలో ఉంది. ఈ టూర్‌లో టీమిండియాతో రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. అయితే గత 15 ఏళ్లుగా భారత గడ్డపై సఫారీ సేన ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేదు. దీంతో ఈసారి ఎలాగైనా టీమిండియాను ఓడించి.. భారత్‌లో సత్తా చాటాలని సౌతాఫ్రికా పట్టుదలతో ఉంది.. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా స్టార్ స్పిన్నర్ కేశవ్ మహరాజ్ మాట్లాడుతూ ఈ పర్యటన తమకు అత్యంత కఠినమైన సవాల్‌గా పేర్కొన్నాడు. భారత్‌లో భారత్‌ను ఓడించడం అంత సులువైన విషయం కాదు. కానీ మేము ఈ సిరీస్ గెలవడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. మాకు తెలుసు.. ఈ టూర్ చాలా కఠినమైనది అని. భారత్‌లో ఆడటం మాకు పెద్ద పరీక్షే. అయినా మమ్మల్ని మేం నిరూపించుకోవడానికి ఇదో అద్భుత అవకాశం. పాకిస్తాన్‌లో ఉన్నట్లుగా ఇక్కడ పూర్తి స్పిన్ ఫ్రెండ్లీ



పిచ్ ఉంటుందని నేను అనుకోవడం లేదు. భారత్‌లో మంచి పిచ్‌లు ఉంటాయి. ఆట సాగుతున్న కొద్దీ వాటి స్వభావాలు మారుతుండొచ్చు' అని కేశవ్ వెల్లడించాడు. ఇటీవల పాకిస్తాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను సఫారీ సేన 1-1తో డ్రా చేసుకున్న సంగతి తెలిసిందే. వెస్టిండీస్ సిరీస్‌లో కూడా మంచి పిచ్‌ల మీదే మ్యాచ్‌లు జరిగాయి. ఆట నాలుగు నుంచి ఐదు రోజుల వరకు సాగింది. అలాగే టీమిండియా అద్భుతమైన జట్టు. వారు క్రికెట్‌లో ఎంతో ఎత్తుకు ఎదిగారు. వెస్టిండీస్ సిరీస్‌ను చూసి.. ఇప్పుడు కూడా మంచి పిచ్‌లే ఉంటాయని అనుకుంటున్నా. అయితే మేం పాకిస్తాన్‌తో జరిగిన రెండో టెస్టు స్ఫూర్తితో భారత్‌లో అడుగు పెట్టాం. టాస్‌తో సంబంధం లేకుండా మేం విజయం కోసం పోరాడాం. గత డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఎలాంటి పోరాటపటిమ కనబరిచామో.. ఇప్పుడు కూడా అదే దారిలో ముందుకు సాగుతున్నాం' అని కేశవ్ మహరాజ్ తెలిపాడు. కోల్‌కతా వేదికగా టీమిండియా-సౌతాఫ్రికా మధ్య తొలి టెస్ట్ నవంబర్ 14న, గువాహటి వేదికగా రెండో టెస్ట్ నవంబర్ 22న ప్రారంభం కానున్నాయి.

# వన్డే జట్టులో ఉండాలంటే దేశవాళీల్లో ఆడాల్సిందే..

టీ20, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించిన టీమిండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ప్రస్తుతం వన్డేల్లోనే కొనసాగుతున్నారు. టీమ్ ఇండియాకు వీరు ఆడాలంటే. దేశవాళీల్లో పాల్గొనాల్సిందే అని వీరికి బీసీసీఐ సందేశం పంపింది. ఈ నేపథ్యంలో వారు డిసెంబర్ 24 నుంచి ప్రారంభం కానున్న విజయ్ హజారే ట్రోఫీలో పాల్గొనే అవకాశం ఉంది. 'రోహిత్ శర్మ. విరాట్ కోహ్లికి బీసీసీఐ స్పష్టమైన సందేశం పంపింది. భారత్ కోసం వారు ఆడాలనుకుంటే.. తప్పకుండా దేశవాళీలో ఆడాల్సిందేనని తేల్చిచెప్పింది. వారిద్దరూ ఇప్పటికే టీ20, టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. వన్డేల్లో ఆడాలంటే. మ్యాచ్ ఫిట్‌నెస్ కోసం వారు. దేశవాళీల్లో ఆడాలని బీసీసీఐ అధికారి ఒకరు స్పష్టం చేశారు.




ఇలా ఉంటే రోహిత్ శర్మ.. తాను విజయ్ హజారే ట్రోఫీ ఆడేందుకు సిద్ధంగా ఉన్నానని ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కు తెలిపాడు. అలాగే నవంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నమెంట్లో కూడా పాల్గొనేందుకు తాను ఆసక్తిగా ఉన్నానని చెప్పాడు. సౌతాఫ్రికా, టీమ్ ఇండియా మధ్య నవంబర్ 30 నుంచి వన్డే సిరీస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అతడు సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్లో చాలా తక్కువ మ్యాచ్‌లు మాత్రమే ఆడే. అవకాశం ఉంది. అయితే విరాట్ కోహ్లి విజయ్ హజారే ట్రోఫీలో పాల్గొంటాడా? లేదా? అనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. కోహ్లి చివరిసారిగా 2010లో ఢిల్లీ తరఫున ఈ టోర్నీలో పాల్గొన్నాడు.

సౌతాఫ్రికాతో టీమ్ ఇండియా మూడు వన్డేలు ఆడనుంది. దీనికి సంబంధించిన జట్టును ఇంకా ప్రకటించలేదు. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ హాఫ్ సెంచరీ, సెంచరీతో మెరిశాడు. అలాగే వన్డే ఫార్మాట్లో నంబర్1 బ్యాటర్ స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మను వన్డే జట్టు నుంచి బీసీసీఐ తప్పించే సాహసం చేయకపోవచ్చు. అలాగే ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో మొదటి రెండు మ్యాచుల్లో డకౌట్ అయిన విరాట్.. చివరి వన్డేలో మాత్రం హాఫ్ సెంచరీతో ఫామ్లోకి వచ్చాడు.

# తుది జట్టులో ఇద్దరూ ఉంటారు..

టీమిండియా యువ వికెట్ కీపర్లు రిషబ్ పంత్, ధ్రువ్ జురేల్ ఇద్దరూ తుది జట్టులో స్థానం కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియా సహాయ కోచ్ ర్యాన్ టెన్ టీమ్ ఇండియా అభిమానులకు శుభవార్త చెప్పాడు. నవంబర్ 14న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో మొదలయ్యే తొలి టెస్ట్‌లో భారత తుది జట్టులో రిషబ్ పంత్, ధ్రువ్ జురేల్ ఇద్దరూ ఉంటారని ర్యాన్ టెన్ ధ్రువీకరించాడు.

ఇంగ్లాండ్ సిరీస్‌లో గాయపడిన తర్వాత రిషబ్ పంత్‌కు ఇదే తొలి అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్ కానుంది. మరోవైపు ధ్రువ్ జురేల్ మంచి ఫామ్లో ఉన్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన మొదటి టెస్ట్‌లో అద్భుతమైన సెంచరీ చేశాడు. అలాగే ఇటీవల దక్షిణాఫ్రికా ఏతో భారత్ ఏకు జరిగిన రెండో అనధికార టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్ లోనూ సెంచరీలు చేశాడు. దీంతో జురేల్‌ను పక్కనపెట్టే సాహసం చేయలేకపోవచ్చు. ధ్రువ్ జురేల్‌ను పక్కనపెట్టే పరిస్థితి లేదు. కానీ మనం తుది జట్టులో కేవలం 11 మందిని మాత్రమే ఎంపిక చేసుకునేందుకు అవకాశం ఉంది. అందుకే కొన్నిసార్లు కొందరు తుదిజట్టులో చోటు కోల్పోవాల్సి వస్తుంది. ధ్రువ్ జురేల్ ఓ ఆరునెలలుగా మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. గతవారం బెంగళూరులో రెండు సెంచరీలు నమోదు చేశాడు. అతడు కచ్చితంగా




తుది జట్టులో ఉంటాడు. అలాగే రిషబ్ పంత్ కూడా ప్లేయింగ్ ఎలెవన్ లో ఉంటాడని ర్యాన్ టెన్ తెలిపాడు.

# తొలి టెస్ట్‌కి వాన ముప్పు లేనట్లే

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా నవంబర్ 14న టీమ్ ఇండియా, దక్షిణాఫ్రికా మధ్య తొలిటెస్ట్ జరగనుంది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ క్రికెట్ అభిమానులకు ఓ శుభవార్త చెప్పింది. మ్యాచ్ జరిగే రోజుల్లో పెద్దగా వర్షం పడే అవకాశం లేదన్నట్లు పేర్కొంది. కానీ చిన్న చిన్న జల్లులు మాత్రం పడొచ్చని తెలిపింది. ఆ అవకాశం కూడా చాలా తక్కువగా ఉందని చెప్పింది. మైదానంలో ఉష్ణోగ్రత దాదాపు 28 డిగ్రీలుగా ఉండనుందని వివరించింది.




ఇక పిచ్ విషయానికొస్తే.. ముందు పేసర్లకు, తర్వాత స్పిన్నర్లకు అనుకూలించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు టీమిండియా, దక్షిణాఫ్రికా 44 సార్లు టెస్టుల్లో తలపడితే 16 సార్లు టీమిండియా గెలిస్తే.. 18 సార్లు దక్షిణాఫ్రికా విజయం సాధించింది. 10 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. టీమ్ ఇండియా స్వదేశంలో 11 మ్యాచ్‌లు గెలిచింది.

దక్షిణాఫ్రికాతో టెస్టులకు భారత జట్టు: శుభ్మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవత్ పడిక్కల్, ధ్రువ్ జురేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీశ్ రెడ్డి, సిరాజ్, కుల్దీప్ యాదవ్, ఆకాశ్ దీప్




## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్..

# 5వ స్థానంలో కోహ్లి

ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి టాప్-5 స్థానంలోకి దూసుకొచ్చాడు. కోహ్లి (725) రెండు స్థానాలు మెరుగుపరుచుకుని ఐదో ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఇప్పటివరకు ఐదో స్థానంలో ఉన్న పాకిస్థాన్ ఆటగాడు బాబర్ అజామ్ (709) ఏడో ర్యాంకుకు పడిపోయాడు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో అద్భుతంగా రాణించిన రోహిత్ శర్మ(781) అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా.. శుభ్‌మన్ గిల్(745) నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆసీస్‌తో సిరీస్‌లో ఓ హాఫ్ సెంచరీతో రాణించిన టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ తొమ్మిదో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. తాజా ర్యాంకింగ్స్‌లో ఇద్దరు పాక్ ఆటగాళ్లు భారీగా లబ్ధి పొందారు. సౌతాఫ్రికాతో సిరీస్‌లో రాణించిన యువ ఆల్‌రౌండర్ సైమ్ అయూబ్ ఏకంగా 18 స్థానాలు మెరుగుపర్చుకుని 36వ స్థానానికి ఎగబాకాడు. శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో శతక్కొట్టిన పాక్ టీ20 కెప్టెన్ సల్మాన్ అఘా 14 స్థానాలు మెరుగుపర్చుకుని 16వ స్థానానికి చేరాడు.

**బౌలర్లలో..**

అఫ్ఘనిస్తాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్(710) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్(670) రెండు స్థానాలు మెరుగుపర్చుకుని మూడో స్థానానికి చేరాడు. భారత్ నుంచి టాప్-10లో కుల్దీప్ యాదవ్ ఒక్కడే ఉన్నాడు. అతడు 634 పాయింట్లతో ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆల్‌రౌండర్స్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా ప్లేయర్ అక్షర్ పటేల్ తన ఎనిమిదో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.

# రషీద్‌ఖాన్ రెండో పెళ్లి



అఫ్ఘానిస్థాన్ స్టార్ క్రికెట్ రషీద్ ఖాన్ రెండో పెళ్లి చేసుకున్నాడు. ఈ విషయాన్ని రషీద్ ఖాన్ స్వయంగా వెల్లడించాడు. రషీద్ ఖాన్ ఇటీవల నెదర్లాండ్స్‌లో 'ఖాన్ చారిటీ ఫౌండేషన్' ప్రారంభించాడు. ఆ కార్యక్రమంలో ఆ మహిళ అందరి దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలో ఆ ఫొటోలు తెగ వైరల్ అయ్యాయి. దీంతో రషీద్ ఆ మహిళను రెండో పెళ్లి చేసుకున్నాడంటూ పుకార్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో రషీద్ ఖాన్ ఈ వార్తలపై ఇన్‌స్టాగ్రాం వేదికగా స్పష్టత ఇచ్చాడు. ఆమె తన భార్య అని చెప్పాడు. ఆగస్టు 2, 2025.. నా జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమైన రోజు. నేను రెండో పెళ్లి చేసుకున్నా. నేను ఎంతగానో ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నా. ఆమె నా జీవిత భాగస్వామి అయినందుకు ఎంతో సంతోషంగా ఉంది. నేను ఇటీవల నా భార్యను చారిటీ కార్యక్రమానికి తీసుకెళ్లా. ఇంత చిన్న విషయంపై రకరకాల ఊహాగానాలు రావడం దురదృష్టకరం. ఆమె నా భార్య. ఇందులో దాచడానికి ఏమీ లేదు. నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని రషీద్ ఇన్‌స్టా వేదికగా పేర్కొన్నాడు.

2024 అక్టోబర్‌లో సంప్రదాయం ప్రకారం రషీద్ మొదటి వివాహం జరిగింది. రషీద్ వివాహ వేడకకు అఫ్గాన్ క్రికెటర్లంతా హాజరయ్యారు. కానీ ఏడాది తిరగకముందే వారిద్దరూ వ్యక్తిగత కారణాల వల్ల విడిపోయినట్లు సమాచారం.

## ప్రేమకోసం.. మోగ్లీ యుద్ధం!



రోషన్ కనకాల హీరోగా సందీప్‌రాజ్ తెరకెక్కిస్తున్న చిత్రం 'మోగ్లీ 2025'. టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సాక్షి సాగర్ మడోల్కర్ కథానాయిక. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న సినిమా విడుదలకు సిద్ధమైంది. తాజాగా చిత్ర బృందం టీజర్‌ను విడుదల చేసింది. ప్రేమ కోసం ఎంత దూరమైనా వెళ్లే యువకుడిగా రోషన్ కనకాల ఈ సినిమాలో కనిపించబోతున్నాడు. అతడిని ప్రేమించే అమ్మాయిగా సాక్షి మడోల్కర్ అలరించనుంది. వీళ్ల లవ్ స్టోరీ అటవీ నేపథ్యంలో సాగడం.. ఇందులో రావణుడిలాంటి పోలీస్ ఆఫీసర్ ఎంట్రీ ఇవ్వడం టీజర్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. తనకు ఎదురయ్యే సమస్యలను హీరో ఎలా పరిష్కరించాడనేది సినిమా కథగా చూపెట్టబోతున్నారు. పవర్‌ఫుల్ విలన్ పాత్రలో బండి సరోజ్ కుమార్ నటిస్తుండగా.. హర్ష చెముడు మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. చిత్రానికి కాల భైరవ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మిస్తున్నారు. డిసెంబర్ 12న సినిమా ఆడియన్స్ ముందుకు రానుంది.

## తోట తరణికి ఫ్రాన్స్ పురస్కారం




ఫ్రాన్స్ ప్రభుత్వ అత్యున్నత పురస్కారం 'చెవాలియర్'కు ప్రముఖ కళా దర్శకుడు తోట తరణి ఎంపికయ్యారు. చెన్నైలోని ఫ్రెంచ్ కాన్సులేట్‌లో ఈపురస్కారాన్ని గురువారం ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా తమిళనాడు సీఎం స్టాలిన్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వర్తమానమైనా, గతమైనా.. చరిత్ర అయినా.. కాల్పనిక ప్రపంచమైనా.. ఆయా కథ ప్రపంచానికి తగ్గట్టు సెట్స్‌రూపొందించడంలో తరణిది ప్రత్యేకశైలి. 1978లో 'సొమ్మొకడిది సోకొకడిది'తో తరణి ఆర్ట్ డైరెక్టర్‌గా పరిచయ మయ్యారు. 'శుభలేఖ', 'సాగర సంగమం', 'పుష్పక విమానం', 'నాయకుడు', 'గీతాంజలి' 'భారతీయుడు', 'జీన్స్', 'బొంబాయి', 'అతడు'..ఇలా హిట్ చిత్రాలు ఆయన ప్రతిభకు నిదర్శనం. ఈ ఏడాది వచ్చిన'కుబేర','హరిహర వీరమల్లు', 'ఘాటీ' తదితర సినిమాలకూ వర్క్ చేశారు. బెస్ట్ ఆర్ట్‌డైరెక్షన్ విభాగంలో రెండు జాతీయ అవార్డులు(నాయకుడు, భారతీయుడు), మూడు నంది పురస్కారాలు సహా ఎన్నో అందుకున్నారు. 2001లో పద్మశ్రీ స్వీకరించారు. నటులు శివాజీ గణేశన్,కమల్ హాసన్, ఐశ్వర్యా రాయ్, గాయకుడు బాలమురళీ కృష్ణ తదితరులు చెవాలియర్ అవార్డును గతంలో అందుకున్నారు.

## కనగరాజ్.. రూటే సెపరేటు

కోలీవుడ్‌లోని స్టార్ డైరెక్టర్స్‌లో.. కొన్ని సినిమాలతోనే క్రేజ్ తెచ్చుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్. అయితే లోకేష్ ఒక్కో సినిమాకి దర్శకుడుగా 50కోట్ల పారితోషకం తీసుకుంటున్నట్టు ఆమధ్య కన్ఫర్మ్‌చేసాడు. మరి తను ఇప్పుడు హీరోగా కూడామారిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే హీరోగానూ తాను భారీ రెమ్యునరేషన్ తీసుకుమతున్నట్టు టాక్ వినిపిస్తోంది. హీరోగా మొదటి సినిమాకే 35కోట్ల మేర సాలరీగా అందుకుంటున్నాడట. దీనితో ఈటాక్ సినీ వర్గాల్లో వైరల్‌గా మారింది. అంతేకాకుండా ఒకడెబ్యూ హీరోగా ఇంతభారీ మొత్తాన్ని అందుకుంటున్న ఏకైక హీరోగా కనగరాజ్ నిలిచినట్టు కూడా టాక్. సో ఇలా దర్శకుడిగా,హీరోగా లోకేష్ ఒక స్టాండర్డ్ సెట్ చేసుకున్నాడన్న టాక్ ఇండస్ట్రీలో గట్టిగా వినిపిస్తోంది.

## 'మా తాత అప్పులపాలవ్వలేదు'

దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తూ.. రానా దగ్గుబాటితో కలిసి స్వయంగా నిర్మించిన చిత్రం 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ తెరకెక్కించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. సముద్రఖని, రానా తదితరులు కీలక పాత్రలు పోషించారు. తమిళ సినిమా తొలి సూపర్ స్టార్ ఎంకె త్యాగరాజ భాగవతార్ జీవితం ఆధారంగా మూవీ తెరకెక్కింది. ఇందులో తమ తాతయ్యను తప్పుగా చూపించారంటూ త్యాగరాజ భాగవతార్ మనవడు, తమిళనాడు ప్రభుత్వ విశ్రాంత జాయింట్ కార్యదర్శి త్యాగరాజన్ (64) ఆరోపించారు. సినిమా విడుదల కాకుండా ఆదేశాలివ్వాలని చెన్నై సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 'కాంత'పై దాఖలైన పిటిషన్‌పై జవాబు చెప్పాలని నటుడు దుల్కర్ సల్మాన్‌కు కోర్టు నోటీసులిచ్చింది. ప్రముఖుల జీవితాన్ని సినిమాగా తెరకెక్కించాలంటే వారి చట్టపరమైన వారసులనుంచి అనుమతి తీసుకోవాలని భాగవతార్ మనవడు కోర్టుకు దృష్టికి తీసుకొచ్చారు. సినిమాలో పాత్రల పేర్లు మార్చినప్పటికీ ప్రజలు గుర్తు చేసుకోగలరని చెప్పారు. భాగవతార్ అనైతికంగా జీవించారని, కంటిచూపు కోల్పోయారని, చివరి రోజుల్లో పేదరికంలో చిక్కుకొని అప్పుల్లో మరణించినట్టు సినిమాలో చిత్రీకరించారని ఆరోపించారు. కానీ, సొంతంగా బంగ్లా, ఖరీదైన కార్లు తన తాతవద్ద ఉన్నాయన్నారు. ఎలాంటి చెడు అలవాట్లు ఆయనకు లేవని, కనీస ఆధారాలు లేకుండా అనుచితంగా చిత్రీకరించిన సినిమా విడుదల కాకుండా నిషేధం విధించాలని కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించిన కోర్టు నవంబరు 18లోగా ఇందుకు జవాబు ఇవ్వాలని సినిమా నిర్మాణ సంస్థలు, నటుడు దుల్కర్ సల్మాన్‌కు నోటీసులు జారీ చేసింది.






## అవకాశాల ఆశ లేదు..



అవకాశాల కోసం ఆరాటపడే తత్వం తనది కాదంటోంది నటి అను ఇమ్మాన్యుయేల్. నటిగా ఇంతకాలం కొనసాగిన తాను.. ఇకపై కెరీర్ ఆరంభంలో మాదిరిగా రొటీన్ కమర్షియల్ పాత్రల వెనుక పరిగెత్తకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. రష్మికతో కలిసి 'ది గర్ల్ ఫ్రెండ్'లో కనిపించిన అను.. మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించింది. "హాలీవుడ్ సినిమాల్లో హీరో, హీరోయిన్, విలన్.. ఇలా విభజనుండదు. ప్రతి పాత్రా కథను ముందుకు నడిపేలానే ఉంటుంది. 'ది గర్ల్ఫ్రెండ్' చిత్రం కోసం దర్శకుడు రాహుల్ రవీంద్రన్ అలాంటి ప్రయత్నమే చేశారు. అన్ని పాత్రలకు న్యాయం చేసేలా సినిమాని రూపొందించారు. ఈ చిత్రాన్ని నేను థియేటర్స్‌లో చూశా. కొన్ని సన్నివేశాలకు అబ్బాయిలు చప్పట్లు కొడుతుంటే హ్యాపీ అనిపించింది" అన్నారు. "నా సినీ ప్రయాణంపట్ల అసంతృప్తిగానే ఉన్నా. కానీ, నటిగా సంతృప్తి ఉంది. పవన్ కల్యాణ్, అల్లు అర్జున్, నాని, నాగచైతన్య, కార్తి, శివ కార్తికేయన్‌లాంటి పెద్ద స్టార్స్‌తో కలిసి నటించాను. అయితే కెరీర్‌లో కొన్ని సినిమాలు చేసి ఉండకూడదని ఇప్పుడనిపిస్తోంది. కొన్ని కమర్షియల్ చిత్రాల్లో నటించడంవల్ల నటిగా ఎలాంటి సంతృప్తి లభించదు. నాలుగు డ్యాన్స్ స్టెప్పులు వేసి.. కొన్ని డైలాగ్స్ చెప్పిస్తారంతే. అందుకే ఇకపై అలాంటి సినిమాలు చేయకూడదనుకున్నా. ప్రస్తుతం నేను కొన్ని కథలు వింటున్నా. ఓ ప్రాజెక్టు ఓకే అయింది. త్వరలో నిర్మాణ సంస్థే ఆ వివరాల్ని వెల్లడిస్తుంది" అన్నారు ఇమ్మాన్యుయేల్.

## నేను క్షేమంగానే ఉన్నా..

తాను క్షేమంగానే ఉన్నానని బాలీవుడ్ ప్రముఖ నటుడు గోవిందా తెలిపారు. ఆస్పత్రినుంచి డిశ్చార్జి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "నేను బాగానే ఉన్నా. వర్కౌట్లు ఎక్కువగా చేయడంవల్ల అలసిపోయా. వర్కౌట్లకన్నా యోగా, ప్రాణాయామంలాంటివి ఆరోగ్యానికి మంచిది" అని సూచించారు. తన జీవితంలో వాటికి ఎంత ప్రాధాన్యం ఉందో వివరించారు. "గత నెలనుంచి గోవిందా చాలా బిజీగా ఉంటున్నారు. అందువల్ల ఇలా జరిగి ఉండొచ్చు. విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు ఆయనకు సూచించారు. క్షేమంగా ఇంటికి చేరుకున్నారు" అని గోవిందా స్నేహితుడు, లాయర్ బిందాల్ తెలిపారు.



మంగళవారం అర్ధరాత్రి స్పృహ కోల్పోయిన 61 ఏళ్ల గోవిందా.. జుహులోని ఓ ఆస్పత్రిలో చేరిన సంగతి తెలిసిందే. కొన్ని గంటల చికిత్స అనంతరం డిశ్చార్జి అయ్యారు. 61 ఏళ్ల గోవిందా మంగళవారం అర్ధరాత్రి స్పృహ కోల్పోవడంతో ఆస్పత్రిలో చేరారు. వైద్యుల పర్యవేక్షణలో ఉన్న గోవిందా వెంటనే స్పృహలోకి వచ్చారని ఆయన మేనేజర్ శశి సిన్హా తెలిపారు. నిన్నటి వరకూ యాక్టివ్‌గా ఉన్న గోవిందా.. ఆస్పత్రిలో చికిత్స పొందిన మరో నటుడు ధర్మేంద్రను సైతం చూసేందుకు వెళ్లడం గమనార్హం. తాజా సమాచారం.. గోవిందా క్షేమంగానే ఇంటికి చేరుకున్నారని.

## 'ది ప్యారడైజ్'.. ఓ స్పెషల్

నాచురల్ స్టార్ నాని కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో గ్రాండ్ లెవెల్లో తెరకక్కెతోన్న సెన్సేషనల్ చిత్రమే "ది ప్యారడైజ్". భారీ అంచనాలు సెట్ చేసుకున్న సినిమాని యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్నాడు. శరవేగంగా సాగుతోన్న షూటింగ్‌ను మేకర్స్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ముందుకు తీసుకెళ్తున్నారట. బడ్జెట్ విషయంలో మేకర్స్ ఎక్కడా వెనక్కి తగ్గకపోవడానికి కారణం –ప్రాజెక్టుపై ఉన్న నమ్మకమేనన్న టాక్ వినిపిస్తోంది. అందులో భాగంగానే –ఓ సింగిల్ సెట్ కోసం ఏకంగా 7 కోట్లకి పైగా ఖర్చుపెడుతున్నారని సినీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. హైదరాబాద్‌లోనే ఒక ప్యాలెస్‌లాంటి సెట్ వేసేందుకు ఈ భారీ ఖర్చుని పెడుతున్నట్టుగా తెలుస్తుంది. దీనితో సినిమాలో విజువల్స్ గ్రాండియర్ ఎలా ఉంటుందో అంచనా వేసుకోవచ్చు. ఇక ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం సమకూరుస్తుంటే.. ఎస్ఎల్‌వి సినిమాస్ ఈ ప్రాజెక్టు నిర్మిస్తోంది. అలాగే వచ్చే ఏడాది మార్చ్ 26న పాన్ వరల్డ్ లెవెల్లో సినిమా విడుదల కాబోతుంది.



## కుదుటపడిన ధర్మేంద్ర

ప్రముఖ నటుడు ధర్మేంద్ర ఆసుపత్రి నుంచి బుధవారం ఉదయం డిశ్చార్జి అయ్యారు. శ్వాస సంబంధిత సమస్యతో ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చేరిన ధర్మేంద్రను ఇంటికి తరలించాలని కుటుంబసభ్యులు నిర్ణయించుకున్నట్టు ఆయనకు చికిత్స అందించిన డాక్టర్ ప్రతీత్ సందానీ తెలిపారు. "ఈ రోజు ఉదయం 7.30కు ధర్మేంద్రను డిశ్చార్జ్ చేశాం. ఆయనకు ఇంటివద్దే చికిత్స అందించాలని కుటుంబం నిర్ణయించుకుంది" అని వైద్యుడు చెప్పారు. ప్రస్తుతం 89 ఏళ్ల వయసున్న ధరేంద్ర.. డిసెంబరు 8న 90వ వసంతంలోకి అడుగు పెట్టనున్నారు. అక్టోబరు 31న ధర్మేంద్ర హాస్పిటల్‌కు వెళ్లారన్న వార్త తెలిసిన అభిమానులు ఆందోళన చెందారు. అయితే రొటీన్ చెకప్ కోసమే వెళ్లారని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కుటుంబ సభ్యులు అప్పుడే విజ్ఞప్తిచేశారు. ఈనెల 10న మరోసారి నటుడు ఆస్పత్రికి వెళ్లడం చర్చనీయాంశమైంది. ఆయన ఆరోగ్యం క్షీణించిందని, వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నా రంటూ జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. ఆ సమయంలోనే –ధర్మేంద్ర మృతిచెందారంటూ కథనాలు రావడం విచారకరం. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని, ఇంటివద్దనుంచే మెడికేర్ తీసుకోనున్నట్టు కుటుంబీకులు చెబుతున్నారు.

